304773



ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాదు శుక్రవారం 16-12-88 సంపుటం: 75 సంచిక: 256 పుటలు: 8 వెల: రు. 1.10 పైసలు



రేప్ కేసులో 46 వేల డాలర్ల జరిమానా

లండన్‌లో ఈ వర్ష కివిలిత్రమైన కేసు జరిగింది. ఈ కేసు సరిగా బుజువుకాకపోయినా, ముద్దాయికి శిక్ష పడిందని, ఆ శిక్ష పెద్ద మొత్తంలో జరిమానా రూపంలో వున్నదని పేర్కొనబడింది. ఇది బ్రిటన్‌లో జరిగిన అపురూపమైన కేసులో ఒకటని న్యాయవేత్తలు, న్యాయవాదులు వ్యాఖ్యానించారు.

లండన్ ఈ కేసేమిటి: రేప్ కేసట. ఇలాంటివి సాధారణంగా జరుగుతున్నప్పటికీ 46 వేల డాలర్ల జరిమానా విధించడం చాలా ఎక్కువనుకున్నాడు. ఈ కేసు మొదట క్రిమినల్ కేసుగా విచారణ జరిగినప్పుడు కొట్టివేయబడింది. అప్పుడు మానభంగానికి గురి అయిన మహిళ సివిల్ కోర్టులో దావా వేసింది. ఈమె ఒక టీచర్. మానసిక వ్యాధి వున్నదంటూ ఒక వైద్యుని దగ్గరకు వెళ్ళింది. ఆ వైద్యుడు ప్రముఖుడే. ఆ వైద్యుడు చికిత్స ప్రారంభించి ఆమెను మానభంగం చేశాడట. ఆమె క్రిమినల్ కేసుపెట్టింది. కాని మానభంగం చేసినట్లు రుజువు కాలేదు. కాని మానభంగం చేసినట్లు తగిన సాక్ష్యాధారాలు లభించలేదు. లండన్‌లో అగ్రశ్రేణి సివిల్ కోర్టులకు వెళ్ళగా మానసిక వ్యాధిగ్రస్తురాలైన ఆడిపడుచుపిల్లవిధంగా మారుచేసో మభ్యపరచో రేప్ చేసి వుంటారని నేను నమ్ముచున్నాను. జరిమానా విధిస్తున్నాను అని జడ్జిగారు తీర్పు చెప్పారు. కెనెత్ కెయిన్ అనే ఆ ప్రముఖ డాక్టరు పడుపు కాస్త బాగుపడాలైనట్లు.

దొంగలు అగర్బత్తులా!

నాగపూర్ పట్టణంలోని ఓ కాలనీలో దొంగతనాలు తరచుగా జరుగుతున్నాయి. గర్బత్తీ తీసే దొంగతనాలు చేస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. దొంగిలించబడిన వస్తువులన్నీ నగలూ నట్రా కాదు. గిన్నెలు, చెంబులు. ఇతర గృహోపకరణాలే.

'మాంగ్‌పరోబ్' తెగకు చెందిన (సంచారజాతి 'యానాది' తెగవారివలె) గర్బత్తీలు ఈ కాలనీలో పనివాడుగా చేరుతూ తమహస్తలాఘవాన్ని ప్రదర్శిస్తున్నారని పోలీసులు అరాతీస్తే తెలిసింది.

ఒకానొక రోజు 5 మంది మాంగ్‌పరోబ్ పనివారిని పోలీసులు అరెస్టు చేశారు. వారు దొంగతనానికి పాల్పడ్డానికి కారణమేమిటని పోలీసులు దబాయించారు. వారు చెప్పిన సమాధానాన్ని విన్న పోలీసులకు మతి పోయింది. వారు చెప్పిన దేమిటంటే, "అయ్యా! మా ఆర్థిక స్థితి అసలే అంతంతమాత్రం. మా భర్తలు పిల్లల్ని శనమని మమ్మల్ని బలవంత పెడుతున్నారు. కాస్త కయ్యో బట్టు కూడా మేం పెట్టుకోలేం. కనుక ఏ దొంగతనమన్నా చేస్తే జైల్లో పెడతారు. తిండి దొరుకుతుంది. ప్రభుత్వాస్పత్రులలో పురిటి బట్టలు లేకుండానే ప్రసవించేయొచ్చు" అన్నారు.



ఈ ప్రయత్నం చరిత్రాత్మకం

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:

భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత తొలిసారిగా తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎన్నికల సంస్కరణలు "చరిత్రాత్మకమైనవి, విప్లవాత్మకమైనవి"ని ప్రధాని శ్రీ రాజీవ్ అభివర్ణించాడు.

లోక్‌సభలో గురువారంనాడు ఎన్నికల సంస్కరణల బిల్లుపై చర్చలో పాల్గొని మాట్లాడుతూ ప్రతిపక్షాల ప్రతి వాదనలను ఖండించారు. ప్రతిపాదించిన సంస్కరణలు ఎన్నికలలో అవకతవకల మూలకారణాన్ని స్పృశించటంలేదని ప్రతిపక్షాలు విమర్శించటం అర్థరహితమని ఆయన అన్నాడు.

ఓటింగ్ వయస్సును 21 నుండి 18 ఏళ్ళకు తగ్గించటం వల్ల అయిదు కోట్ల మంది కొత్త ఓటర్లు ఎన్నికల వ్యవస్థలో ప్రవేశిస్తారని ఆయన అన్నాడు. ఇదే కాకుండా సెక్యులరిజం పరిరక్షణ, మత సంస్థల దుర్వినియోగాలను అరికట్టటం కూడా యీ బిల్లుల లక్ష్యమని ఆయన చెప్పాడు. బలహీనవర్గాల వారిని ఓటు చేయనీయకుండా భూస్వామ్య శక్తులు నిరోధించటాన్నికూడా యీ సంస్కరణలు నివారిస్తాయని శ్రీ రాజీవ్ అన్నాడు.

అయితే మత సంస్థల దుర్వినియోగాన్ని అరికట్టే చర్యలు 'మరీసరళంగా' వున్నాయని అధికార, ప్రతిపక్ష సభ్యులు చేసిన వ్యాఖ్యలను ఆయన అంగీకరిస్తూ, వీటిని 'అదికారిక సవరణల' ద్వారా పటిష్టం చేస్తామని ప్రకటించాడు.

ఎన్నికలలో అభ్యర్థులకు ధన సహాయం చేయటంవల్ల ఎన్నికలలో పోటీపడ్డానికి తరువాత రాజకీయ పార్టీలకు సంస్థల విరాళాల క్రమబద్ధీకరణ, పిమ్మట మత ప్రచారాలదుర్వినియోగ నిరోధాలకు బిల్లులు తెచ్చామని, యీ పరంపరలో యిదినాలుగవ ప్రయత్నమని శ్రీ రాజీవ్ అన్నాడు.

పోలింగ్ కేంద్రాల స్వాధీనాన్ని నిషేధించటం ద్వారా బలహీన వర్గాలవారి ఓటుహక్కుకు రక్షణఏర్పడుతుందని ఆయన చెప్పాడు. దేశంలోని పోలింగ్ కేంద్రాలు ఆక్రమించటం ద్వారా బలహీన వర్గాలవారి ఓటుహక్కుకు రక్షణఏర్పడుతుందని ఆయన చెప్పాడు. దేశంలోని పోలింగ్ కేంద్రాల స్వాధీనాన్ని నిషేధించటం ద్వారా బలహీన వర్గాలవారి ఓటుహక్కుకు రక్షణఏర్పడుతుందని ఆయన చెప్పాడు.

ప్రజాస్వామ్యానికి బలవర్ధకం

మతం మండి ప్రభుత్వం రాజకీయాలు చేయకపోతే దేశం నాశనమవుతుందని ఆయన హెచ్చరించాడు. రాజ్యాంగంపట్ల రాజకీయ పార్టీలు విశ్వాసాన్ని ప్రకటించాలని కోరటం ద్వారా సెక్యులరిజం భావం మరింత పటిష్టం చేయాలని యీ బిల్లులు ఉద్దేశిస్తున్నాయని ఆయన అన్నాడు.

ఎన్నికల వ్యవస్థ సంస్కరణలో భాగంగా ముందు పార్టీ మార్పిడి నిరోధక చట్టాన్ని తరువాత రాజకీయ పార్టీలకు సంస్థల విరాళాల క్రమబద్ధీకరణ, పిమ్మట మత ప్రచారాలదుర్వినియోగ నిరోధాలకు బిల్లులు తెచ్చామని, యీ పరంపరలో యిదినాలుగవ ప్రయత్నమని శ్రీ రాజీవ్ అన్నాడు.

సెక్యులరిజం అంటే మతవ్యతిరేకత మతనాశనంకాదని, దహముఖీనసమాజ నువ్యవస్థకుఅదిమూలకందమని శ్రీరాజీవ్ చెప్పాడు. మతం మండి ప్రభుత్వం రాజకీయాలు చేయకపోతే దేశం నాశనమవుతుందని ఆయన హెచ్చరించాడు. రాజ్యాంగంపట్ల రాజకీయ పార్టీలు విశ్వాసాన్ని ప్రకటించాలని కోరటం ద్వారా సెక్యులరిజం భావం మరింత పటిష్టం చేయాలని యీ బిల్లులు ఉద్దేశిస్తున్నాయని ఆయన అన్నాడు.

ఎన్నికల వ్యవస్థ సంస్కరణలో భాగంగా ముందు పార్టీ మార్పిడి నిరోధక చట్టాన్ని తరువాత రాజకీయ పార్టీలకు సంస్థల విరాళాల క్రమబద్ధీకరణ, పిమ్మట మత ప్రచారాలదుర్వినియోగ నిరోధాలకు బిల్లులు తెచ్చామని, యీ పరంపరలో యిదినాలుగవ ప్రయత్నమని శ్రీ రాజీవ్ అన్నాడు.

ఆమోదం

ఎన్నికల సంస్కరణల బిల్లులను లోక్‌సభ ఆమోదించింది.

ప్రమాణంచేస్తూనే ఆస్తులు ప్రకటించాలి

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:

లోక్‌సభ, యితర ప్రజా ప్రాతినిధ్య సంస్థలకు ఎన్నికైన సభ్యులు ప్రమాణ స్వీకార సమయంలోనే ఆస్తులను ప్రకటించాల్సిన తప్పనిసరి చేయాలని సిపిఐ సభ్యుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా సూచించాడు.

రాజ్యాంగ (62వసవరణ) బిల్లు, ప్రజా ప్రాతినిధ్య (సవరణ)బిల్లులపై గురువారంనాడు చర్చను తిరిగి ప్రారంభిస్తూ ఆయన యీ సూచన చేశాడు. ఈ నిబంధన వల్ల ప్రజా జీవనం చాలా వరకూ స్వచ్ఛంగా వుంటుందని, ఎన్నికైన ప్రతినిధులకు ఆర్థిక విషయాలలో యితరుల కన్నా సౌకర్యాలు ఎక్కువనే భావంతొలగిపోతుందనిఆయన చెప్పాడు.

ప్రమాణ స్వీకార సమయంలో సభ్యుడు తన ఆస్తుల ప్రకటనను స్వీకర్‌కు అంద చేయాలని ఆ ప్రకటనను సభ ఆస్తిగా పరిగణించాలని శ్రీ గుప్తా అన్నాడు. తప్పుడు ప్రకటనలకు తగిన శిక్ష విధించాలని ఆయన సూచించాడు. ఆస్తులను బహిరంగంగా ప్రకటించటం వల్ల ప్రయోజనం లేదని శ్రీగుప్తా అభిప్రాయ పడ్డాడు.

ప్రస్తుత బిల్లు వల్ల ఆయన అసంతృప్తిని వెల్లడిస్తూ చాలా ప్రతిపాదనలు కాగితాలపైచూడటానికిబాగానే వుంటాయి కానీ అమలు చేయటానికి సాధ్యం కావని ఆయన విమర్శించాడు.

రాజకీయ పక్షాలు రిజిస్టర్ చేయించుకోవాలని, రాజ్యాంగంలోని సామ్యవాదం, ప్రజాస్వామ్యం, సెక్యులరిజం వల్ల విశ్వాసం ప్రకటించాలనే ప్రతిపాదన అర్థం లేనిదని శ్రీగుపా అన్నాడు. దీని వల్ల మతతత్వ పార్టీలు సెక్యులరిజం లోను పెట్టుబడి దారి వ్యవస్థలోను కల పార్టీలు సామ్యవాదం లోనూ విశ్వాసం ప్రకటిస్తాయని ఆయన అన్నాడు.

అసలు అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసే ప్రసక్తి లేనపుడు రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ వల్ల ప్రయోజనం ఏమిటని ఆయన ప్రశ్నించాడు. ఒక పార్టీ ఎన్నికలలో చేసే వ్యయంపై పరిమితి విధించే అంశం ఏదియీ బిల్లులో లేకపోవటం అనుచితమ ఆయన విమర్శించాడు. అలుతే ఓటింగ్ వయస్సు తగించటం వల్ల ఆయన హర్షం వ్యక్తం చేశాడు.

బెలూచిస్థాన్ శాసనసభ రద్దు

ఇస్లామాబాద్, డిసెంబర్ 15

పాకిస్తాన్‌లోని బెలూచిస్థాన్ రాష్ట్ర శాసనసభను గురువారంనాడురద్దుచేశారు.

ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిచేసిన సిఫార్సు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు గవర్నర్ కేబినెట్లో గురువారం నాడు తెలియజేశారు. 13రోజుల పాటు పనిచేసిన ఈ శాసనసభను ముఖ్యమంత్రి శ్రీ జఫరుల్లాఖాన్ రద్దు చేయవల్సిందిగా కోరినమీదట ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపాడు.

నవంబర్ 19న పాకిస్తాన్‌లో నాలుగురాష్ట్రాల శాసనసభలను ప్రజలు ఎన్నుకున్నారు. అయితే బెలూచిస్థాన్‌లో ఏపార్టీకి మెజారిటీ రాకపోవటంతో ఇస్లామిక్ డెమోక్రటిక్ అలయెన్సు (ఐడిఎ) పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీలకలిసి ఇర్కడ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. కొత్త శాసనసభను ఎప్పుడు ఎన్నుకొనేది తర్వాత ప్రకటిస్తారు.

మెజారిటీ జి.ఎస్.ఎల్.ఎఫ్‌దే

దార్జిలింగ్, డిసెంబర్ 15

గూర్ఖా పర్వతమండలికి జరిగినఎన్నికల్లో గూర్ఖా నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ పూర్తిఆధిక్యత సంపాదించింది.

జి.ఎన్.ఎల్.ఎఫ్‌జిల్లాఉపాధ్యక్షుడు శ్రీ రుద్రకుమార్ ప్రధాన్ ఇతర నాయకులు శ్రీ శివకుమార్ లామా శ్రీ ఎన్.బి. కవాన్ శ్రీ బెంజమిన్, భూటియా, శ్రీ దావాసేర్పా తదితరులు తమస్థానాల నుండి ఎన్నికయ్యారు.

శ్రీ రుద్రకుమార్ ప్రధాన్‌సింగ్ మిరిక్-కుర్సియాంగ్ నియోజకవర్గం నుండి సమీప స్వతంత్ర అభ్యర్థి, జి.ఎన్.ఎల్.ఎఫ్, అసమ్మతివాది అయిన శ్రీ రమేష్‌ముఖియాపై పదివేల ఓట్లకో విజయం సంపాదించాడు.

రింబిక్‌లోరమస్థానంలోశ్రీశివకుమార్ తన సమీప సి.పి.ఐ.-ఎమ్. ప్రత్యర్థి శ్రీ బుద్ధిలాల్ సుబ్బాపై 9 వేల ఓట్ల మెజారిటి సాధించాడు.

సోనాడా-తంగ్ నియోజకవర్గంలో శ్రీ ఎన్.బి. కవాన్ తన ప్రత్యర్థి, సి.పి.ఐ (ఎల్) కుచెందిన శ్రీదిర్బా బెట్రిపై 11 వేల ఓట్ల అధిక్యత సంపాదించాడు.

జి.ఎన్.ఎల్.ఎఫ్ అసమ్మతివాదులు నాయకుడు, జి.వి.సి. అధ్యక్షుడు శ్రీచాట్రేసుబ్బా, జి.ఎన్.ఎల్.ఎఫ్. అభ్యర్థి శ్రీ విజయ్ కుమార్ రాయ్ చేతిలో 2 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు.

'పార్థసారథి'పై రిట్ అప్పీల్ కు'నో'

(లీగల్ కరస్పాండెంట్)

హైదరాబాదు, డిసెంబర్ 15:

పార్థసారథి సిమెంట్స్ నిర్వహిస్తున్న గనుల తవ్వకాల విషయంలో రాష్ట్రప్రభుత్వం జోక్యం కల్పించుకోరాదన్న సింగిల్‌జడ్జి ఉత్తర్వులను సవాలుచేస్తూ ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ అప్పీలును ఇద్దరు సభ్యులుగల హైకోర్టు డివిజన్‌బెంచ్ గురువారం నాడు త్రోసిపుచ్చింది.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ యాగేశ్వరదయాళ్, జస్టిస్ శ్రీ ఎం. జగన్నాథరావులతో కూడిన డివిజన్ బెంచ్ రిట్‌అప్పీలును త్రోసిపుచ్చడానికి గల కారణాన్ని గూర్చి తెలుపుతూ బుధవారంనాడు సింగిల్‌జడ్జి సంబంధిత కేసును ఈనెల 21కి వాయిదా వేశారని, ఈలోపు రిట్ అప్పీలు చేయవల్సిన అవసరంలేదని చెప్పాడు.

బెర్రిజానికి పి.ఎల్.ఒ. స్వస్తి

జెనీవా, డిశంబర్ 15:

ఉగ్రవాదానికి తాను స్వస్తి చెప్పానని తాను లోగడ చేసిన విమర్శలకు ఇజ్రాయిల్‌కి శాంతి భద్రతలో నిన్నటి నించే హక్కు ఉందని వి. ఎల్. ఓ చేర్మన్ అరాఫత్ ఇక్కడ పత్రికల వారితో అన్నాడు.

అమెరికా తన వీటో అధికారాన్ని విస్మరిస్తే మధ్యప్రాచ్యంలో శాంతి పర్చటానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నాడు.

ఇంతవరకూ 2 రోజులయినా మధ్యప్రాచ్యంపై అంతర్జాతీయ శాంతి పరిషత్ సమావేశం అన్యే అవకాశం కనిపించటం లేదు.

సర్వరాజ్యసమితి ఇజ్రాయిల్ దూత పి.ఎల్.ఒ. శాంతి సంధానకులకు పనికిరాదని అన్ని రాబోయే అమెరికా అధ్యక్షుడు శ్రీబుష్‌మాత్రంపి.ఎల్.ఒ కాస్త అమెరికా ఆశయాలకు దగ్గరగా ఉందని వ్యాఖ్యానించారు.

అమెరికా దూత వార్డిర్స్ తన తన ప్రసంగంలో అరాఫత్‌ను పేర్కొనలేదు. అయినా ఇజ్రాయిల్, పాలస్తీనా శాంతియుత సహజీవనం సాగించాలని అన్నాడు.

ఆక్రమిత భూభాగాలనుండి తొంగవలసిన అవసరాన్ని ఇజ్రాయిల్ గుర్తించాలని అదే విధంగా ఇజ్రాయిల్ అస్తిత్వాన్ని పి. ఎల్, ఒ. గుర్తించవలసి వస్తుందని వాల్టర్స్ అన్నాడు.

అరాఫత్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి తీర్మానాన్ని అంగీకరిస్తున్నామని, మధ్యప్రాచ్యంలోని దేశాల పరిహద్దులు సురక్షితంగా ఉండాలనే ప్రపంచ సంస్థ ఆసక్తిని బలపడుతున్నట్లు అరాఫత్ అన్నాడు.

ఇదిఇలా ఉండగా అలీన దేశాలు లెబనాన్‌పై దాడిచేసిన ఇజ్రాయిలు ఖండించాలని తీర్మానం ప్రవేశ పెడితే అమెరికా వీటో చేసింది. కౌన్సిల్‌లోని 15 సభ్యత్వ రాజ్యాలలో తీర్మానానికి 14 అనుకూలంగా ఒక తీర్మానం వ్యతిరేకంగా వచ్చి అమెరికా వీటోవల్ల వీగిపోయింది.

ఈ తీర్మానాన్ని అల్జీరియా, అర్జెంటినా, నేపాల్, నెదర్లాండ్, సెనెగల్, యుగోస్లావియా, జాంబియా ప్రవేశపెట్టాయి.

ఇజ్రాయిల్‌దూత ప్రసంగించినప్పుడు పి.ఎల్.ఒ సభ్యులు వాకౌట్ చేశారు.

సినిమా యూనిట్‌పై వన్నియార్ల దాడి

మద్రాసు, డిసెంబర్ 15:

తమిళనాడులో వన్నియార్ల ఉద్యమం చలనచిత్ర బృందాలను కూడా వదిలిపెట్టడంలేదు.

చెంగల్పట్టు జిల్లాలోని అగ్రహారేరు గ్రామం వద్ద చలనచిత్ర నిర్మాత, దర్శకుడు శ్రీ ముక్తా శ్రీనివాసన్ బృందాన్ని అందోళనకారులు తరిమారు. ఈ సంఘటనలో స్టుండిహాస్టర్ ఆదార్శం అనే సహాయకుడు ఒకరు గాయపడ్డాడు.

ఈ యూనిట్‌కు చెందిన రెండు కార్లు, ఒకవాన్ అద్దాలను వీరు బద్దలు కొట్టారు. అయితే అదిసినిమైన రెండుకెమెరాలను యూనిట్ రక్షించుకోగలిగింది.

అన్న బియ్యాన్ని తమిళ తమ్ముళ్లకు తరలించారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 15:

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అమలు జరుపుతున్న కిలో రెండు రూపాయల సబ్సిడీ బియ్యం పథకాన్ని అప్రతిష్టపాలు చేయడానికి,రాజకీయంగా లబ్ధి పొందడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వవలసిన బియ్యంకోటాను తమిళనాడుకు తరలించిందని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ ఉపమంత్రిశ్రీ ముత్తా గోపాలకృష్ణ ఆరోపించాడు.

గురువారంనాడు ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ భారత ఆహారసంస్థ రాష్ట్రానికి నవంబర్ నెలకు 80వేల టన్నులు, డిసెంబర్ నెలకు 70వేలటన్నులు బియ్యం కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చి బియ్యాన్ని విడుదల చేయకుండా తమిళనాడుకు తరలించిందని ఆయన అన్నాడు.

భారత ఆహారసంస్థ బియ్యం కేటాయింపుల ఉత్తర్వుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు బియ్యం విడుదలకు ఉత్తర్వులు జారీ చేసిందని అయితే ఇప్పటివరకు భారత ఆహార సంస్థ బియ్యం కేటాయింపదనంతన నవంబర్, డిశంబర్ బియ్యం కోటాలను విడుదలలో ప్రతిష్టంభన ఏర్పడిందని మంత్రి వివరించాడు.

డిసెంబర్ నెల బియ్యం కోటాపరిగాను పౌరసరఫరాల శాఖ బియ్యాన్ని సేకరించి పూర్తిగా కోటాను విడుదలకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నాడు.

ఈ సంవత్సరం ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలలకు అనుపత్రకార్డులకు ఇవ్వవలసిన రెండురూపాయల కిలో బియ్యం 50 శాతం మాత్రమే ఇవ్వగలిగామని ఆయన తెలిపాడు.

రాష్ట్రంలో ఒక కోటి కుటుంబాలకు నెలకు రెండు లక్షల 50వేల టన్నుల బియ్యం సరఫరా చేయవలసిఉండగా రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల టన్నులను మాత్రమే సరఫరా చేస్తున్నదని కరీంనగర్ కాంగ్రెస్ (ఐ) ఎమ్మెల్యేలు చేసిన విమర్శలను మంత్రి ఖండించాడు.

ఒకకోటి కుటుంబాల వారికి నెలకు ఒక లక్ష 98వేల టన్నుల సబ్సిడీ బియ్యాన్ని సరఫరా చేయవలసి ఉన్నదని దీనిలో ఒకసభ్యుడు గల అనుపత్రకార్డులు 4లక్షలు, ఇద్దరు సభ్యులు గల అనుపత్ర కార్డులు 10లక్షలు, ముగ్గురు సభ్యులుగల అనుపత్రకార్డులు 15లక్షలు నల్గురు సభ్యులు గల అనుపత్రకార్డులు 21లక్షలు,5గురు సభ్యులుగల అనుపత్ర కార్డులు 48లక్షలు ఉన్నాయని ఆయన తెలిపాడు.

రాష్ట్రంలో భారత ఆహార సంస్థకు సుమారు 40 నుంచి 50 లక్షల టన్నులు బియ్యం నిల్వ చేసుకునే గిడ్డంగులు ఉండగా కేవలం 25 వేల టన్నుల బియ్యం మాత్రమే నిల్వలు ఉన్నాయని ఆయన అన్నాడు.

కేంద్ర ప్రభుత్వం భారత ఆహార సంస్థ ద్వారా సేకరించిన 15 లక్షల టన్నుల బియ్యంలో 10లక్షల టన్నుల బియ్యం ప్రతి సంవత్సరం నవంబరు నుంచి అక్టోబర్ వరకు అంచెలంచెలుగా విడుదల చేస్తుందని రత సంవత్సరంలో రాష్ట్రంలో 75 లక్షల టన్నుల బియ్యాన్ని భారత ఆహార సంస్థ సేకరించిందని రాష్ట్రఅవసరాలకుగాను నెల నెలా ఎఫ్.సి.ఐ. గోదాముల ద్వారా కేటాయించడం, ఆ బియ్యాన్ని కె. జి. రెండు రూపాయల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్నదని మంత్రి తెలిపాడు.

భారత ఆహార సంస్థ 1986-87 నవంబర్‌లో లక్ష 20వేల టన్నులు, డిసెంబర్‌లో లక్ష40 వేల టన్నుల బియ్యాన్ని, 1987-88లోనవంబర్‌లో లక్ష 40వేల టన్నులు, డిసెంబర్‌లో లక్ష 30వేల టన్నుల బియ్యాన్ని రాష్ట్రానికి విడుదల చేసిందని ఆయన వివరించాడు.

రాష్ట్రఅవతరణకు ఆత్మ బలిదానం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాముల వర్ధంతి సందర్భంగా మంత్రి శ్రీగోపాలకృష్ణ ఆయనకు నివాళులు అర్పించాడు.

గతంలో రాజకీయాలలో నైతిక విలువలు, త్యాగబుద్ధి ఉండేవని, ప్రస్తుత రాజకీయాలలో అవిలోపించాయని ఆయన అన్నాడు.

దేశాన్ని దోచుకులనే లక్ష్యకేరళ్లులు, దొంగవ్యాపారులు రాజకీయ పార్టీల సహకారంతో రాజకీయాలలో ప్రవేశిస్తున్నారని నేడు వారిని చట్టపరంగా బహిష్కరించే పరిస్థితి ఏర్పడటం శోచనీయమని ఆయన అన్నాడు.

సబ్సిడీ బియ్యం వైఫల్యం నేరం మాదికాదు- కేంద్రానిది!

'ఫైవ్‌థర్స్' శ్రీకాంత్

ఇందోర్, డిసెంబర్ 15:

భారత్-న్యూజిలాండ్ జట్ల మధ్య ఇక్కడ జరిగిన 3వ వార్షికనాల్ వాలెంట్ ఒకరోజు అంతర్జాతీయ క్రికెట్ పోటీలో భారత్ జట్టు 53 పరుగుల తేడాతో విజయం సాధించింది. శ్రీకాంత్ చేసిన అద్భుతమైన బాటింగ్, అజయ్‌శర్మ, వి. బి. చంద్రశేఖర్‌ల అద్భుత బ్యాటింగ్ ప్రతిభ భారతకు ఈ నాయక విజయాన్ని అందించాయి. భారత్ ఇప్పటి వరకు ఆడిన 3వన్డేల్లోను విజయం సాధించి 3-0 స్కోరుతో న్యూజిలాండ్ జట్టును చిత్తు చేసింది.

భారత్ జట్టు 45 ఓవర్లలో 6 వికెట్లకు 222 పరుగులు చేయగా, న్యూజిలాండ్ 9 వికెట్లకు 169పరుగులు చేసింది.

ఆ తరువాత అట ప్రారంభించిన న్యూజిలాండ్ జట్టులో గ్రేట్ బ్యాట్ అత్యద్భుతంగా ఆడి 64 పరుగులు చేశాడు. శ్రీకాంత్ చేసిన అంతిమ గ్రేట్ బ్యాట్ హుక్ చేయబోయి కపిల్‌కి క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. శ్రీకాంత్ బాటింగ్ ప్రతిభకు న్యూజిలాండ్ బ్యాట్స్‌మన్ దాసోహమన్నారు. శ్రీకాంత్ విశాఖపట్నంలో విజృంభించి 5సెంచరీలువిలాసిస్తున్నాడో అలానే ఇందోర్‌లో శ్రీకాంత్ 5 వికెట్లు మళ్ళీ తీసుకున్నాడు.

ఇక జరిగే 2 వన్డే పోటీల్లోను భారత్ ఓడిన సీరిస్ భారతదే అవుతుంది.

నేడక్కడ జరుగుతున్న మూడవ ఒకరోజు అంతర్జాతీయ క్రికెట్ పోటీలో భారత జట్టు 45 పరిమిత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది. ప్రత్యర్థి జట్టులో చేరిన చంద్రశేఖర్, అజయ్‌శర్మలు భారత్ బౌలర్లను ధీటుగా ఎదుర్కొన్నారు.

సీరీస్ మనదే

అంతకు ముందు న్యూజిలాండ్ జట్టు కెప్టెన్ జాన్‌వైట్ టాస్ గెలిచి భారత్ జట్టును బ్యాటింగ్ చేయవల్సిందిగా కోరాడు. బ్యాటింగ్ ప్రారంభించిన భారత జట్టు ఓపెనర్ కృష్ణమాచారి శ్రీకాంత్ ముందు నుంచి మంచి బాటింగ్ అవకాశాలిచ్చాడు. చంద్రశేఖర్ మొదట నుండి అద్భుతమైన బాట్లు కొడుతూ 53 పరుగులు చేశాడు. న్యూజిలాండ్‌జట్టులోస్పిన్నర్, బ్యాట్స్‌మన్ గ్రేట్ తలా 2 వికెట్లు తీసుకున్నారు.

మెగిలిన భారత మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ లెవరూ నిలదొక్కుకోలేకపోగా వ్రత్తిగా జట్టులో చేరిన చంద్రశేఖర్ అజయ్‌శర్మలు భారీస్కోరుకు అందించారు. శ్రీకాంత్ 23పరుగులకి, చంద్రశేఖర్ 53పరుగులకి, సిద్ధూ, కెప్టెన్‌వెంగ్‌సర్కార్‌లు 14పరుగులకి, అజరుద్దీన్ 17పరుగులకి కపిల్ 11పరుగులకి వెనుదిరిగారు.

త్వరపడండి!

మీకు కావలసిన వస్త్రాల కోసం



క్లియరెన్స్ అమ్మకం!

కళ్ళు చెదిరే రంగుల్లో, మనస్సుని దోచే డిజైన్లలో, మీ కోసమే వెలిసింది ఆప్కో సుందర చేనేత నందనం. అందులో నిరిశాయి ఎన్నో ఆప్కో చేనేత సుమధురాలు. అందాల చీరెలు, పాలియస్టర్ చొక్కాలు, ఎన్నో రకాలలో ఎన్నెన్నో రంగుల్లో.
దుస్సుట్లు - ఆకర్షణీయమైన డిజైన్లలో, అందంగా నేయబడ్డాయి. గజగజలాడించే చలిని దూరంగా తరిమికొట్టేందుకు, ఉన్ని కంబళ్ళు, ఇంకా ఇతర ఉన్ని వస్త్రాలు, మీకోసం, మీ ఆనందం కోసం క్లియరెన్స్ అమ్మకంలో అభిస్తున్నాయి.

మరువకండి! ప్రతి 500 రూ॥ల కొనుగోలుపై ఒక దుప్పటి ఉచితం.

20%-60% తగ్గింపుతో

AKSHARA(H)/APCO

ఈ సదుపాయం మా ప్రత్యేక క్లియరెన్స్ కౌంటర్ల వద్ద లభించును, అవి: జంట నగరాలలో — ఆంధ్ర. రాష్ట్ర కో-ఆపరేటివ్ యూనియన్ (నిజాం కాలేజీ ప్రక్కన), మూసారాం హోటల్ (సుల్తాన్ బజార్ క్రాస్ రోడ్సు); ఇంకా తెలంగాణా ప్రాంతంలో - క్లాక్‌టవర్, వర్స్ కాంపౌండ్, నల్గొండ; రాధాకృష్ణ టాకీస్ ఎదుటగా, మహబూబ్ నగర్; సిటీబస్టాండ్ దగ్గర, కర్నూల్; D.M.O. ఆఫీసు ఆవరణలో, స్టేషన్ రోడ్, వరంగల్; ఇంకా మండలాలు బర్లింగ్స్, స్టేషన్ రోడ్, నిజామాబాదు.

దొంగలు దొరికారు: సొత్తు స్వాధీనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 15 :

అప్పుడప్పుడు పన పోలీసులు చాలా చురుకుగా పనిచేస్తూ దొంగల్ని అట్టే పట్టేసుకొని చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తుంటారు. అలాంటి ఆశ్చర్యాన్నే చిక్కడపల్లి పోలీసులు అందరికి కలిగించారు. దొంగతనం జరిగిన అయిదు రోజులకే దొంగల్ని అరెస్టుచేసి, అసలు సంగతేమిటంటే అశోక్‌నగర్‌లోని శ్రీమతి సునీతా దేవి ఇంటిలో గత 8వ తేదీన అయిదుగురు దొంగలు ప్రవేశించి కత్తులలో యాసిడ్‌తో బెదిరించి సుమారు 6 లక్షల విలువచేసే బంగారు నగలను దోచుకొని పారిపోయారు.

అయితే రంగ ప్రవేశం చేసిన చిక్కడపల్లి పోలీసు ఇన్స్‌పెక్టర్ శ్రీ రవీంద్రనాథ్ తన సిబ్బందితో కలసి గత రాత్రి అయిదుగురు దొంగల్ని అరెస్టు చేశారు.

మెదక్‌కు చెందిన విజేత్ సరాగానికి చెందిన శ్రీను, వినోద్, మల్లేష్, ఇమాన్యుయేల్ ఒక ముఠాగా ఏర్పడి దొంగతనం చేశారని వారినుంచి రు. 5 లక్షల 8వేల విలువచేసే సొత్తును స్వాధీనం చేసుకున్నామని, వీరికి పెద్దల నేరాలలో సంబంధమున్నదని శ్రీ రవీంద్రనాథ్ తెలిపారు.

బియ్యంకోటా పెరిగింది

డోన్, డిశంబర్ 15 :

దాదాపు అరు ఏడు నెలలనుంచి బియ్యం కోటా తగ్గుతూ వచ్చిందని, అయితే డిశంబరు నెల నుంచి 80 శాతంకు బియ్యం కోటా పెరిగిందని డోన్ మండల రెవెన్యూ అధికారి శ్రీ ఈశ్వరయ్య తెలిపారు. అలాగే పామాయిల్ మాత్రము వున్న కోటా కంటే ఎక్కువ వచ్చిందని ఇదివరలో కిలో పామాయిల్ అచ్చేకార్డులకు ఈ నెలనుంచి రెండు కిలోలు ఇవ్వడమని డీలర్లకు ఎక్కువ కోటా ఇచ్చామని ఆయన తెలిపారు.

మోర్కెట్‌లో మంచి నూనె ధర తగ్గినందున పామాయిల్ తీసుకోవడానికి ప్రజలు వేసుకొచ్చుకున్నారని డీలరు కె. రామలింగయ్య తెలిపారు. డోన్ పట్టణంలో బోగస్ కార్డుల ఏరివేత కార్యక్రమం చేపట్టి బియ్యం వేయకుండా క్యాన్సల్ చేయించామని శ్రీ ఈశ్వరయ్య తెలిపారు. త్వరలో కార్డులు లేని నిజమేదలకు బియ్యం కార్డులు ఇస్తామని శ్రీ ఈశ్వరయ్య తెలిపారు.

రుణాలకై రైతుల డిమాండ్

డోన్, డిశంబర్ 15 :

డోన్ సబ్ డివిజన్‌లోని పాణ్యపి, క్రిష్ణగిరి, వెలుదుర్తి, భేతంచర్ల, డోన్ మండలాలలో గత సంవత్సరం కన్న ఈ సంవత్సరములో రైతులు చాలా నష్టపోయారని అయితే అరిఫ్ పంటలో నష్టపోయిన రైతులకు కనీసము రబీ పంటలోనైనా నిలద్రొక్కుకోవడాని ప్రభుత్వ అధికారులు సహకరించి, సబ్సిడి రూపేణా విత్తనాలు మందులు, ఎరువులు రైతులకు అందజేయాలని సక్కలాలపై రైతు శ్రీ పైడ్ భాస్కరరెడ్డి వ్యవసాయ అధికారులను కోరాడు. కొన్ని గ్రామాలలో సామూహిక నేర్పరు బావులు తవ్వుకోవటానికి పంజూరు అయిన డబ్బాలు సగం ఇచ్చి, మిగతాది ఇవ్వడంలేదని ఆయన అన్నాడు. మంజూరైన డబ్బాలు రైతులకు ఇచ్చాంకు అధికారులు సకాలంలో అందజేసినట్లయితే రబీ పంటలు అయినా తమ బావుల క్రింద పంట వేయ వచ్చునని గ్రామ రైతులు కోరారు.

భేతంచర్ల మండల అభివృద్ధి

డోన్, డిశంబర్ 15 :

భేతంచర్ల మండలంలో 88-89 సంవత్సరములో జీవనధార పథకం క్రింద యస్. సి. వారికి 47 సామూహిక నేర్పరు బావులు మంజూరైనట్లు భేతంచర్ల మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ యధునాథరెడ్డి తెలిపారు. సామూహిక అడవుల పెంపకము చేపడుతున్నట్లుఅయన తెలిపారు. ప్రతీ ఏడాది పథకమలనుంచి వచ్చే ఆదాయము ఆ మండల అభివృద్ధికి ఖర్చు చేయాలని పాణ్యం యం.యల్.ఏ. శ్రీ రాంభూపాల్‌రెడ్డి తెలిపారు.

మరో బస్సు దగ్ధం

హైదరాబాద్, డిశంబర్ 15 :

వరంగల్ జిల్లా పస్రాల గ్రామం వద్ద సోమవారం రాత్రి 6 గంటల సాయంత్రములయిన తీవ్రవాదులు ఒక రాష్ట్ర రోడ్డురవాణాసంస్థ(1)ఆర్.టి.సి బస్సును తగులబెట్టారని పోలీసులు చెప్పారు.

టి. వి. మెకానిజం

పూర్తి ప్లాస్టిక్‌లోరేడియో & టి.వి. డిస్టిలేషన్‌లో అర్హత వున్నవారు ఈ స్వయంఉపాధి ఉద్యోగావకాశముంకొరకు కాంతి టి. వి. ఇన్‌స్టిట్యూట్, రామచంద్ర నిర్మల్ బిల్డింగ్, విజయవాడ-2

మిశ్రా సారథ్యంలో ప్రాంతీయపార్టీ?

పాట్నా, డిశంబర్ 15 :

బిహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ జగన్నాథమిశ్రా ప్రారంభించిన "జనవికాస్ మంచ్" కేవలం బిహార్‌లో సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటయిన స్వచ్ఛంద సంస్థా లేక మంచ్ పేరుతో ప్రారంభించి ప్రాంతీయ పార్టీగా రూపుదిద్దుకునే రాజకీయ పార్టీనా అన్న నిశ్చయం రాజకీయ పరిశీలకులకే అంతుబట్టటం లేదు.

కాంగ్రెస్(ఐ) అధిష్టాన వర్గం నిపార్సులో, శ్రీమతి ఇందిరా గాంధి కడుణాకటాక్ష వీక్షణాలతో 1980 ప్రాంతంలో బిహార్ గద్దెనెక్కిన శ్రీ మిశ్రా 1983 ఆగస్టులో ముఖ్యమంత్రి పదవి నుండి తొలగించబడగానే కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టడం ప్రారంభించారు. బిహార్ రాష్ట్రం వెనుకబడి వుండటానికి కేంద్రప్రభుత్వమే కారణమని విమర్శలు గుప్పించారు. తనతరువాతముఖ్యమంత్రులుగా వచ్చిన శ్రీ చంద్రశేఖర్ సింగ్ శ్రీ బిందేశ్వరీదూబేల విధానాలను నిరసిస్తూ బిహార్ ప్రజలలో కాంగ్రెస్ పట్ల విముఖ భావం కల్గించాలని ప్రయత్నించారు.

అయితే శ్రీమిశ్రా గతనాలుగేళ్ళుగా జరుగుతున్న అనేక బహిరంగ సభలు, సదస్సులలో కాంగ్రెస్(ఐ) విధానాలను అపార్టీ సాధించిన విజయాలను అర్థిక ప్రగతిని ప్రజలకు చెబుతుండటం రాజకీయ పరిశీలకులను, కాంగ్రెస్ అధిష్టాన వర్గాన్ని అయోమయంలో పడవేసింది. బిహార్ ప్రజలను దారిద్ర్యం నుండి బయటికి తేవాలనే సంకల్పంతో, బిహార్‌లో వెనుకబడిన తనాన్ని రూపుమాపడానికి 'మంచ్'ని ప్రారంభించానని శ్రీ మిశ్రా పైన చెప్పిన సదస్సులలో ప్రజలకు చెప్పి, జాతీయ రాజకీయాలలో కాంగ్రెస్(ఐ) అధిష్టాన వర్గం కంట్లో పడాలని శ్రీ మిశ్రా తాపత్రయ పడ్డాడు. శ్రీ రాజీవ్‌గాంధి తన పట్ల ఎలాంటి సానుభూతి చూపడం లేదని, తనను తిరిగి గద్దె నెక్కించే ప్రయత్నాలేవీ జరగడం లేదని గ్రహించిన శ్రీమిశ్రా 'జనవికాస్‌మంచ్'ని రాజకీయ ఉద్యమంగా మార్చారు. ఒకొక్క సమయంలో 'జనతాదళ్'లో చేరుదు కలపాలని నిర్ణయించు కున్నాడు. తదనుగుణంగా శ్రీవి.పి.సింగ్ బిహార్‌లో పర్యటించినపుడు అయనకి కావల్సిన మంది, మార్బలం పర్యటన ఏర్పాట్లను శ్రీమిశ్రానే చేశాడు.

ఈ ఏడాది ఫిబ్రవరి 15న, అంటే లోక్‌దళ్ నాయకుడు శ్రీ కర్పూరీఠాకూర్ మరణించడానికి రెండు రోజులముందు శ్రీ మిశ్రా అయన్ని కలిసి చర్చలు జరిపాడు. శ్రీ మిశ్రాతో పాటు శ్రీ సత్యేంద్ర నారాయణ్‌సింగ్ అనే ఎం. ఏ కూడా కాంగ్రెస్ (ఐ)కి వ్యతిరేకంగా పోరాడాలని నిశ్చయానికి వచ్చేశారు. దీనికొంతకు బిహార్ రాష్ట్ర ప్రజల వెనుకబడిన తనాన్ని ఒక అసరాగా తీసుకొని వారి సమస్యల కోసం పోరాటం జరపాలని నిశ్చయించుకున్నాడు.

బిహార్ రాష్ట్రం వెనుకబడి వుండటానికి కాంగ్రెస్ పాలనే కారణమని శ్రీ మిశ్రా జనవికాస్‌మంచ్ సభలలో చెప్పనారంభించాడు. శ్రీ కర్పూరీ ఠాకూర్ మరణానంతరం ఎప్రతిపక్షం బిహార్‌లో సమస్యలను పట్టించుకోక పోవడం శ్రీ మిశ్రాకు ఒక మంచి అవకాశమయింది.

అయితే 1980 ప్రాంతంలో 'బిహార్ ప్రెస్‌బిల్' పెట్టడం ద్వారా దేశ వ్యాప్తంగా విమర్శలకు గురయిన ముఖ్యమంత్రి శ్రీ మిశ్రానే అని ఇప్పటి వరకు బిహార్ వెనుకబడి వుండటానికి కారణం శ్రీ మిశ్రా పాలనే,అని శ్రీ మిశ్రా పాలనలో అవినీతి అక్రమాలుపెచ్చరిల్లాయని ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ భగవత్‌ఝా ఆజాద్ ప్రతి బహిరంగసభలో శ్రీ మిశ్రాపై ధ్వజమెత్తడం ప్రారంభించాడు.

రాబోయే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ (ఐ) బిహార్ రాష్ట్రాన్ని చేజిక్కించుకోలేదన్న గట్టి విశ్వాసంతో శ్రీమిశ్రా 'మంచ్'ని ఒక ప్రాంతీయ పార్టీగా రూపొందించాలనే పట్టుదలతో ఉన్నాడు. ఇందుకు గాను కొంతమంది ప్రతిపక్ష నాయకులన్న మంచ్ సభలకు ఆహ్వానిస్తూ బిహార్ రాష్ట్రంవల్ల కేంద్రం చిన్న చూపును ఎత్తి చూపుతూ గ్రామ స్థాయి నుండి కార్యకర్తల నిర్మాణాన్ని ప్రారంభించాడు.

శ్రీ జగన్నాథ్ మిశ్రా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కి గట్టి పోటీ ఇవ్వడం ఖాయమని అటు ప్రజలు, ఇటు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

పి.ఎల్.ఓతో చర్చలకు అమెరికా 'ఓకే'

వాషింగ్టన్, డిశంబర్ 15 :

అన్నివైపుల ఉగ్రవాద విధానాలను వదిలివేయడం జరుగుతుందని పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్ (పి ఎల్ ఒ) నాయకుడు శ్రీ యాసర్ అరాఫత్ తిరిగి ప్రకటించిన అనంతరం అమెరికా అధ్యక్షుడు శ్రీరోనాల్డ్‌రీగన్ పిఎల్‌ఒతో చర్చలు జరపడానికి విదేశీ మంత్రిత్వ శాఖను అనుమతించాడు. ఈ మేరకు ఒకప్రకటన వెలువడింది.

బుధవారం ఈ ప్రకటన వెలువడిన తదుపరి అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ జార్జ్‌షుల్జు విలేఖరులతో మాట్లాడుతూ తమ లక్ష్యం సంప్రదింపులు జరపడం కాదని, కొంతవి సాధించడమేనని స్పష్టం చేశారు.

సమావేశం ఎప్పుడు జరుగుతుందనే విషయం తనకు తెలియదని శ్రీషుల్జు చెప్పారు. స్వతంత్ర పాలస్తీనా రాజ్యాన్ని అమెరికా గుర్తించదని ఆయన పునరుద్ఘాటించాడు.

ఇజ్రాయిల్, పి.ఎల్.ఒలు ప్రత్యక్ష చర్చలు జరపగలవని ఆశిస్తున్నామని ఆయన అన్నాడు. అమెరికా సంధానకర్త జరపాల నిర్ణయించడం పి.ఎల్.ఒకోసహా అనేకులను ఆశ్చర్యచకితులను చేసింది. ఇంతకుముందు రెండు వారాల క్రితమే శ్రీ షుల్జ్ పాలస్తీనా తీవ్రవాదాన్ని అనుసరిస్తోందని ప్రకటించడం ఈ సందర్భంగా గమనార్హం. అమెరికా నిర్ణయం ఇజ్రాయిల్ ప్రభుత్వానికి హర్షాన్ని అందించింది. అయితే ఇజ్రాయిల్ భద్రత పట్ల అమెరికా శ్రద్ధ వహిస్తుందని శ్రీషుల్జ్ చెప్పారు.

అమెరికా ప్రకటన పట్ల స్పందిస్తూ ఇజ్రాయిల్ దీని వల్ల శాంతి ప్రయత్నాలు మెరుగు పడవని పేర్కొంది.

ఈ విధంగా జరిగే ప్రయత్నాలు శాంతికోసం సంప్రదింపులు జరగడానికి దోహదం చేస్తాయని సమస్యా పరిష్కారానికి అడ్డుకట్టే మార్గమని శ్రీషుల్జ్ అన్నారు.

పి. ఎల్. ఒ. తన విధానాలను మార్చుకున్నట్లు స్పష్టంగా ప్రకటించిన కనుకనే అమెరికా ఈ విధమైన నిర్ణయం తీసుకొందని శ్రీషుల్జ్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఐక్యరాజ్యసమితిప్రసంగంలో పిఎల్ఒ అధ్యక్షుడు శ్రీ యాసర్ అరాఫత్ ఇజ్రాయిల్ యునికి గుర్తించి పట్లు స్పష్టంగా ప్రకటించిన తదుపరి అధ్యక్షుడు శ్రీ రీగన్ స్వయంగా చొరవ తీసుకొని ఈ అదేశాలిచ్చారని నమ్మకమయిన వర్గాల ద్వారా తెలుస్తోంది.

అమెరికా అదర్శాలకు అనుగుణంగా పి. ఎల్. ఒ తన విధానాలను మార్చుకున్నందునే తామతః విధమైన నిర్ణయం తీసుకొన్నట్లు అధ్యక్షుడు విడుదలచేసిన ప్రకటనలో పేర్కొన్నాడు.

ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ హోస్నీ ముబారక్ సంహోదరకు ఇజ్రాయిల్‌ను గుర్తిస్తున్నట్లు ఐక్యరాజ్య సమితిలో శ్రీ అరాఫత్ ప్రకటించారని తెలుస్తోంది. తర్వాత పి. ఎల్. ఒ వర్గాలు అమెరికా పి.ఎల్.ఒల మధ్య సంప్రదాలు ఏర్పరచడానికి ప్రయత్నిస్తున్న స్వీడిష్ విదేశాంగ మంత్రిని సంప్రదించడం జరిగిందని కూడా కొందరు పేర్కొన్నారు.

దీనితో అరాఫత్‌కు అంతర్జాతీయ దౌత్యసంబంధాలు ఏర్పరచుకొనే అవకాశం ఏర్పడిందని పి.ఎల్.ఒ వర్గాలు ప్రకటించాయి.

స్వతంత్ర పాలస్తీనాకు ఐ.ఇ.సి. 'నో'

జెనీవా, డిసెంబర్ 15:

పశ్చిమాసియా ప్రాంతాన్ని శాంతి మండలంగా ప్రకటించేందుకు ఐక్యరాజ్యసమితి ఏర్పాటు చేయతలపెట్టిన అంతర్జాతీయ సమావేశాన్ని ఐరోపా ఆర్థిక సమాజం (ఇఇసి) స్వాగతిస్తూ, పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించడానికి నిరాకరించింది. అయితే గతనెలలో 'పాలస్తీనాను' స్వతంత్ర దేశంగా 'సమితి' గుర్తిస్తూ చేసిన తీర్మానం పట్ల ఇఇసి హర్షం ప్రకటించింది.

పాలస్తీనా విషయమై 'సమితి' సర్వసభ్యసమావేశంలో గ్రీకు విదేశాంగ మంత్రి కార్లూస్‌పాపులస్ ప్రసంగిస్తూ పశ్చిమాసియా ప్రాంతాన్ని సామాజికంగా, అర్థికంగా అభివృద్ధి చేయడానికి ఇఇసి తనసహకారాన్ని అందజేస్తుందని హామీ ఇచ్చారు.

అరఫత్- ఇజ్రాయిల్ దేశాల వివాదాన్ని పరిష్కరించుకోవడానికి ఇరుదేశాలు నేరుగా చర్చలుజరుపుకోవడమే సరియైన మార్గమనే ఇఇసి అభిప్రాయాన్ని అయన ప్రసంగంలో వెలువరించారు. 'సమితి' సర్వసభ్య సమావేశంలో ప్రసంగించడానికి ఇఇసిలో గల వివిధ దేశాల నాయకులు ప్రసిద్ధ వక్తలను ఎన్నుకున్న విషయం ఈ సందర్భంగా గమనార్హం. పాలస్తీనాను ఇఇసిలోని ఏ దేశం వ్యక్తిగతంగా సమర్థించరాదని గతంలో నిర్ణయించుకున్నాయి. అయితే సమితి సర్వ సభ్య సమావేశం గతనెలలో తీర్మానించిన 242, 338 తీర్మానాల పట్ల తమ హర్షం ప్రకటిస్తూ దీంతో పాలస్తీనా ప్రజలు స్వయం సమృద్ధిని విరివింప గలరన్న విశ్వాసాన్ని ఇఇసి వ్యక్తపరచింది.

బుధవారం నాడు పి. ఎల్. ఒ. నాయకుడు శ్రీ యాసర్ అరాఫత్ తమ ప్రసంగంలో అంతర్జాతీయంగా నెలకొని వున్న శీతలయుద్ధాన్ని సమూలంగా అంతమొందించాలన్న అభిప్రాయం పట్ల కూడా ఇఇసి హర్షం ప్రకటించింది.

ప్రతి రైతులకు వడ్డీ తగ్గింపు: కేంద్రం పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 15 :

రాష్ట్రంలో ప్రతిరైతులు బాంకుల నుంచి తీసుకున్న పంటాంకు డిపరెన్షియల్‌రేట్‌ఆఫ్ ఇంట్రస్ట్ క్రింద 3నుంచి 4శాతం వడ్డీని మాత్రమే వసూలు చేయాలని తాము చేసిన విజ్ఞప్తిని పరిశీలించవలసిందిగా పంటఋణమంత్రిని ప్రధాని కోరారని పి.సి.సి(ఐ) అధ్యక్షుడు శ్రీ ఎస్. జనార్థనరెడ్డి తెలిపారు

ఒంగోలు, గుంటూరు జిల్లాల పత్తి రైతుల కడగళ్ళను గురించి ప్రధానికి తాము వివరించి ఈ విధంగా కోరామని ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన అనంతరం ఆయన గురువారంనాడు విలేఖరులకు చెప్పారు. ప్రస్తుతం 18 శాతం చొప్పున వడ్డీ విధిస్తున్నందువల్ల వారు 40 కోట్ల రూపాయల ఋణం తీసుకొంటే 25 కోట్ల రూపాయల వడ్డీ అయిందని ఆయన అన్నారు.

ఈ విషయంలో తాము తదుపరి చర్యలు కూడా తీసుకుంటామని ఆయన చెప్పారు.

ప్రకాశం జిల్లా చీరాలలో తొమ్మిది మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవడం గురించి కూడా ప్రధానికి తెలిపామని, దానిపై సమగ్ర నివేదికను సమర్పించాలని ప్రధాని తమను కోరారని ఆయన అన్నారు.

పరిస్థితిని అంచనా వేసేందుకు మాజీ మంత్రి శ్రీ కె. రోశయ్య చీరాలకు వెళ్లారని, ఆయన నివేదిక సమర్పించగానే ప్రధానికి పంపగలమని శ్రీ జనార్థనరెడ్డి తెలిపాడు. ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాల వారికి పి.సి.సి తరపున చేయి రూపాయల చొప్పున సహాయాన్ని కూడా శ్రీ రోశయ్య అందజేస్తారని అయన చెప్పాడు.

ముద్దునూరు థర్మల్ కేంద్రానికి జపాన్‌లోని ఓవర్‌సీస్‌ఎకనామిక్ డెవలప్‌మెంట్ సంస్థ నుంచి ఋణాన్ని ఇప్పించాలని కేంద్రఇందన శాఖమంత్రి అర్థికమంత్రిని. తాము కోరామని ఈ విషయంలోతగినసహాయంచేసేందుకు దాడ ఇద్దడు మంత్రులుఅంగీకరించారని చెప్పారు.

రాయలసీమ శాసనసభ్యులు తమ ప్రాంతానికి చెందిన వివిధ సమస్యలపై నివేదించేందుకు సమయమివ్వాలని ప్రధానిని కోరగా జనవరి నెలఖరులో కలుస్తామని చెప్పారని పి.సి.సి అధ్యక్షుడు తెలిపాడు.

ఆర్.టి.సి చార్జీలు పెరుగుదల విషయంలో పి.సి.సి తదుపరి ఆందోళన ఏమిటని ప్రశ్నించగా ఆ విషయంలో తాము ఒక కమిటీని నియమించామని చెప్పాడు.

పి.సి.సి. కార్యవర్గం

పి.సి.సికార్యవర్గన్ని ఈ నెలాఖరున ప్రకటించనున్నని పి. సి. సి. (ఐ) అధ్యక్షుడు శ్రీఎస్, జనార్థనారెడ్డి గురువారంనాడు చెప్పాడు.

విలేఖరుల అడిగిన ప్రశ్నలకు సమాధానంగా కార్యవర్గం ఏర్పాటులో చిక్కులు వచ్చిలేవని అయన అన్నాడు. కార్యవర్గం ఏర్పాటుకు సంబంధించి ఎ.ఐ.సి.సి.అధ్యక్షుడు, కార్యదర్శి శ్రీమతి షీలాదీక్షిత్‌లతో సహా అన్ని స్థాయిలవారితో తాము ప్రాథమిక చర్చలు జరిపామని అయన తెలిపాడు.

అయితే రమిళనాడుకు వెళ్ళవలసి ఉన్నందువల్ల కార్యవర్గం పదవుల గురించి కార్యదర్శి ఎక్కువ సమయం ఇవ్వలేక పోయారని అయన చెప్పాడు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ తాము ఎ.ఐ.సి.సికి ఎటువంటి జాబితా ఇవ్వలేదని, అదే విధంగా ఎ.ఐ.సి.సి కూడా ఎటువంటి జాబితాను తయారు చేయడంజరగలేదనిఅయన వివరించాడు.

నాగమణిజీవితానికి 'చంద్ర'గ్రహణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 15 :

ఎక్కువకట్నంకోసం భర్త పెట్టిన చిత్రహింసలు భరించలేని మరో ఇల్లాలు నాగమణి (18) వొంటి మీద కిరసనాయలు కుమ్మరించుకుని ఆత్మహత్య యత్నం చేసుకున్న ఉదంతం తెలియ వచ్చింది.

ఈ దుర్ఘటన గత రాత్రి మెదక్ జిల్లాలోని రింగంపల్లి కాలనీలో జరిగింది. మంటల గాయాలవల్ల తీవ్రంగా గాయపడిన నాగమణిని బంధువులు సికింద్రాబాదులోని గాంధీ ఆస్పత్రిలో చేర్చించారు. నాగమణి పరిస్థితి ప్రమాదస్థితిలో వుందని డాక్టర్లు తెలిపారు. నాగమణి తల్లి యాదమ్మ కథనం ఇలా వుంది:

నాగమణికి లింగంపల్లి నివాసి చంద్రయ్యతో పెళ్ళయి రెండేళ్ళు అయింది. అనుకున్న ప్రకారం పెళ్లిలోనే కట్నకానుకలు అన్నీ చెల్లించాడు. అయితే మూడు నెలల క్రితం చంద్రయ్య ఉద్యోగం పోయింది. చెడు స్నేహాలు, గల అతడు డబ్బు కోసం రోజూ భర్యను వేధించసాగాడు పుట్టింటికి పోయి డబ్బు తీసుకురమ్మని ఆమెని చిత్ర హింసలు పెట్టేవాడు. భర్త పెట్టే బాధలను నాగమణి తన తల్లికి చెప్పింది. ఆర్థికంగా ఇబ్బందులలోవున్న ఆమె పుట్టింటి వాడు అల్లునికి తగిన సహాయం చెయ్యలేక పోయాడు.

అయితే మంగళవారం రాత్రిఅల్లుడు బాగా తాగి వచ్చి కూతుర్ని కొట్టడంతో విన్న రాత్రి వొంటి మీద కిరసనాయిలు చల్లుకుని ఆత్మహత్య యత్నం చేసుకుంది.

నాగమణి భర్త చంద్రయ్య పరారీలో వున్నాడని తెలిసింది.

బస్టాండులో హేండ్‌బాగ్ చోరీ

గూడూరు పోలీసు స్టేషను పరిధిలోని చింతలపూడి బస్టాండ్ వద్ద బస్సు ఎక్కి వున్న శ్రీమతి కంసాబాయి చేతిలోని హేండ్ బ్యాగ్ ఎవరో గుంజుకుని పారిపోయారు. హేండ్ బ్యాగ్‌లో 5 తులాల బంగారు గొలుసు ఒక చేతి గడియారం వున్నాయని పోలీసులుకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

గోపాలపురం పోలీసు ఇన్స్‌పెక్టర్ శ్రీ జయరామిరెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నాడు.

భర్తమీద అలిగి

భర్తమీద అలిగిన తులసీభాయి(19) అనే గృహిణి ఈ ఉదయం ఒంటి మీద కిరసనాయిలు చల్లుకుని ఆత్మహత్య యత్నం చేసుకుంది. సికింద్రాబాదులోని 'జీరా' ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది. గాయాలతో వున్న తులసీభాయి ప్రస్తుతం గాంధీ ఆస్పత్రిలో చికిత్సపొందుతోంది. అయితే ఆమె ఆత్మహత్య యత్నం ఎందుకు చేసుకున్నది ఇంకా తెలియరాలేదు.

అమీర్‌పేట ప్రాంతంలో బుధవారం రాత్రి బస్టాండ్ ప్రహరీలో తీవ్రంగా గాయపడిన 15 ఏళ్ళ బుజ్జి గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె పరిస్థితి ప్రమాదకరంగా వుందని డాక్టర్లు తెలిపారు.

వన్నియార్లతో డి.ఎం.కె. గట్టెక్కేనా?

మద్రాస్, డిసెంబర్ 15 :

తమిళనాడులో ఎన్నికలు జనవరి 21న జరుగనున్నాయని ఎన్నికల సంఘం ప్రకటించినప్పటి నుండి రాష్ట్రంలోవన్నియార్లఉద్యోగ సంప్రదాయం రేపుతోంది. అది ఉధృతరూపందాల్చడం అసలు ఎన్నికలు సంపూర్ణంగా ప్రశాంత వాతావరణంలో జరుగుతాయా అన్న అనుమానం అటు రాష్ట్ర ప్రజలనే గాక యావత్ భారత ప్రజలకు కల్గిస్తోందనే చెప్పాలి.

తమిళనాడు రాష్ట్రంలో అతి వెనుకబడిన జాబితాలో ఒకటైన "వన్నియార్లు" జాతి తమ కనీస కోర్కెల సాధనకై గత 3 రోజుల నుండి ఉద్యమం ప్రారంభించింది. గవర్నర్ శ్రీ వి. సి. అలెగ్జాండర్ "వన్నియార్లు"ను వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చుటకు సర్వే ప్రారంభించాలనీ, అందుకు జి. ఎ. యస్. అప్పడు శ్రీ వి. వి. వెంకట క్రిష్ణన్ కమిటీని నియమించామని ప్రకటించాడు. పైకమిటి తన నివేదికను రెండు మాసాల్లో ఇవ్వాలని కూడా ప్రభుత్వం ఆదేశించింది. వన్నియార్లు అధికంగా ఉన్న ఉత్తర ఆర్కాట్, దక్షిణ ఆర్కాట్, తంజావూర్, పర్మపురి, సేలం, చెంగల్‌పట్టు జిల్లాల్లో వన్నియార్ల సంఖ్య అధికం. తమిళనాడు రాష్ట్రంలోనే గాక పొరుగు కేరళ మరియు కర్ణాటక రాష్ట్రాల్లో గణనీయంగా ఉన్నారు.

కర్ణాటక రాష్ట్రంలో 'వన్నియార్లను వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చాలని తమకు అర్థిక సహాయం చేస్తున్నారని 'వన్నియార్ల' సంఘం వ్యవస్థాపకులు డా॥ రామదాస్ ఇటీవల మద్రాస్‌లో ప్రకటించారు.

ఉద్యమం తీవ్రతరం చెయ్యడం తప్పదుపక్షం చేరే దోవలేదని ఆయన ప్రకటించాడు, ఇప్పటికే రాష్ట్రంలో వన్నియార్ల సంఘం యువకార్యకర్తలు రైలు పట్టాలు పీకెయ్యడం, బస్సులను తగుల బెట్టడం, ప్రభుత్వ కార్యాలయాలను ధ్వంసం చెయ్యడం లాంటి దౌష్ట్యకర సంఘటనలు రాష్ట్రంలో జరుగుతూ మధ్యమధ్యగాజరుగుతున్నాయి.

రాజీవ్‌గాంధి తన కంప్యూటర్ జ్యోతిష్యం ప్రకారం కేంద్ర ఇంటిలిజెన్స్ రిపోర్టు ప్రకారం తమిళనాడులో కాంగ్రెస్(ఐ) విజయం తథ్యమని నమ్మకంలో ఉన్నాడు. అందువలననే ఎన్నికల్లో ఏ ఇతర పార్టీలో ఎన్నికల పొత్తులు చేసుకోక ఒంటరిగా పోటీకి దిగాలని నిర్ణయించాడు. ప్రధాని తమిళనాడులో దాదాపు గత రెండు నెలల్లో నాలుగు పర్యాయాలు పైగా పర్యటించి అనేక బహిరంగ సభల్లో ప్రసంగించి ఎన్నో కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశాడు.

అయితే ఇటీవల ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్(ఐ)పార్టీలోసభ్యునిగా ఉంటున్న ప్రముఖ నటుడు 'నడిగర్ తిలకం' శివాజి గణేశన్ పార్టీకి రాజీనామా చేసి సొంత పార్టీ ఏర్పాటు చేసుకొని ప్రస్తుతంఅన్నాడిఎం.కెలోని ఒక వర్గం నాయకురాలైన శ్రీమతి జానకి రామచంద్రన్‌తో పొత్తు పెట్టుకోవడం జరిగింది. శ్రీ శివాజీగణేశన్‌కు

(మిగతా 8 వ పేజీలో)

మహిళల సీట్లేవి రాజీవా?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 15:

ఎన్నికలలో పోటీ చేయడానికి మహిళలకు 30శాతం సీట్లను కేటాయిస్తామని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ప్రకటించారని అయితే ఎన్నికల సంస్కరణలలో అమాట ప్రస్తావించకుండామౌనం వహించడంసమంజసంగా లేదనిఅనిపిస్తోందని మంత్రి శ్రీ గాలిముద్దు కృష్ణమనాయుడు అన్నాడు.

గురువారంనాడు అయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ దేశంలో జనాభాలోసుమారుగా51 శాతం గల మహిళలకుకనీసం 15 శాతం సీట్లను కేటాయిస్తూ ఎన్నికల సంస్కరణ, తీసుకురావాలని అయన కోరాడు.

భారతదేశంలో మొట్టమొదటి సారిగా తెలుగుదేశం ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలలో మహిళలకు 10 శాతం సీట్లను కేటాయించిందని అదేవిధంగా పార్లమెంటులో కూడా ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి 15 శాతం సీట్లను మహిళలకు కేటాయించాలని అయన సూచించాడు.

ఉప్పొంగుతున్న ఉద్యమ నిబంధనలు అనుమతించక పోయినప్పటికి ఇటీవల పార్లమెంట్ ఎన్నికలలో మహిళలకు, రిజర్వేషన్ సౌకర్యం కల్పించారని అయన అన్నారు.

ఎన్నికలలో వోటింగ్‌కు 150 నియోజక వర్గాలలో మాత్రమే ఎలక్ట్రానిక్ వోటింగ్ యంత్రాలను ప్రవేశ పెడుతున్నామని కేంద్రం ప్రకటించిందని అన్ని నియోజక వర్గాలలోను ఎలక్ట్రానిక్ వోటింగ్‌ను ప్రవేశ పెట్టాలని అయన కేంద్రానికి విజ్ఞప్తి చేశాడు.

దేశవ్యాప్తంగా ఎలక్ట్రానిక్‌వోటింగ్ యంత్రాలను ప్రవేశ పెట్టడం ద్వారా 250 కోట్ల రూపాయలు మాత్రమే వ్యయం అవుతుందని ఇది అంత పెద్దమొత్తం కాదని అయన అన్నాడు.

వోటర్లకు ఎన్నికల గుర్తింపు కార్డులను కూడా దేశ వ్యాప్తంగా ప్రవేశ పెట్టాలని అయన అన్నాడు.

తెలుగుదేశం ప్రభుత్వం మహిళలకు అస్తిలో సమాన హక్కు కల్పించిందని అదే విధంగా దేశ వ్యాప్తంగా దానిని అమలు చేయడానికి రాజీవ్‌గాంధి చర్యలు తీసుకోవాలని అయన కోరాడు.

ప్రతి పక్షాల డిమాండ్ మేరకు ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి 18 సంవత్సరాల వయసు కలవారికి వోటింగ్ హక్కు కల్పిస్తామని ఇందుకు ఎన్నికల సంస్కరణలు తీసుకు వస్తామని ప్రకటించడం పట్ల శ్రీ ముద్దుకృష్ణమనాయుడు హర్షం ప్రకటించా

కరీంనగర్‌లో ఘంటసాల జయంత్యుత్సవాలు



కరీంనగర్‌లో ఊర్వశి కళాసమితి ఆధ్వర్యంలో స్వర్గీయ ఘంటసాల 66వ జయంతి పండర్యంగా రాష్ట్రస్థాయి పోటీల జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ప్రముఖ సినీ నేపథ్యగాయకులు శ్రీ జి. ఆనంద్.

కరీంనగర్, డిశంబర్ 15 : శ్రీ త్యాగరాజు లలిత కళాపరిషత్. జిల్లా సాంస్కృతిక మండలి, సహకారంతో ఊర్వశి కళా సమితి, కరీంనగర్, హన్మకొండ జాయింట్ సంయుక్తంగా, ఈ నెల 4,5 తేదీలలో స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వరరావు 66వ జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించింది.

ఈ ఉత్సవాలను మొదటిరోజున ప్రముఖ సినీ నేపథ్యగాయకుడు శ్రీ జి. ఆనంద్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం రాష్ట్రస్థాయిలో నాలుగు పాటలపోటీలు జరిగాయి. ఈ పాటల పోటీలో వివిధ ప్రాంతాల నుండి దాదాపు నలభైమంది గాయనీ గాయకులనుండి ప్రథమ బహుమతి అయిన "ఘంటసాల స్మారక స్వర్ణ పతకాన్ని పురుషుల విభాగంలో పి. హెచ్. రాధాకృష్ణా, మహిళల విభాగంలో కుమారి వి. లక్ష్మీకళల గెలుపొందారు. వీరితోపాటు టి. జగదీశ్వర్, కె. మధు, ఎం. వరదరాజులు, జి. శంకరశర్మ, కె. శ్రీనివాస్, కె. మహేందర్‌రాజు, వి. లక్ష్మీనరసయ్య, కుమారి జి. రాధిక, కుమారి కె. ప్రేంజులాదేవి, శ్రీమతి ఎం. రాణి ఉత్తమ గాయనీ గాయకుల అవార్డులను గెలుచుకున్నారు.

ఉత్సవాల రెండవరోజున అట్టహాసంగా సాంస్కృతిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఘంటసాల సంగీత సభ జరిగింది. ఈ సభకు అధ్యక్షత వహించిన సినీ, టి.వి. నటులు శ్రీమతి శకుంతల, శ్రీ టి.వి. ప్రసాద్, శ్రీ ఎస్. హైదర్, సత్యనారాయణరావు శ్రీ ధాగిని శశిభూషణ్‌ల నటనకూడా బాగా దాకుంది.

ఈ నాటిక ప్రదర్శన అనంతరం జరిగిన సమావేశంలో పాటల పోటీల విజేతలకు నాటిక ప్రదర్శనలో పాల్గొన్న నటీనటులకు జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ శ్రీ సుద్దాల దేవయ్య, శ్రీమతి సుద్దాల దేవయ్య బహుమతులను అందజేశారు. 1987వ సంవత్సరమంతా టి.వి. తెర్తమనిటుడిగా ఎంపికలయిన శ్రీ ధాగిని శశిభూషణ్‌ను శ్రీ సుద్దాల దేవయ్య శాలువాకప్పి సన్మానించగా, ప్రముఖ వంశచిత్ర నేపథ్యగాయకుడు శ్రీ జి. ఆనంద్‌ను ఊర్వశి కళాసమితి అధ్యక్షుడు శ్రీ టి.వి.సంధ్ర శాలువాకప్పి సత్కరించారు. ఈ ఉత్సవాలకు శ్రీ మంచి సత్యనారాయణ వ్యాఖ్యాతగా వ్యవహరించగా నెహ్రూ యువక కేంద్రం సమన్వయకర్త శ్రీ వేముగంటి రామారావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. (కం)

కరీంనగర్‌లో ఊర్వశి కళాసమితి నిర్వహించిన రాష్ట్రస్థాయి పాటలపోటీలలో బహుమతిపొందిన విజేతలతో సినీ నేపథ్యగాయకుడు శ్రీ జి. ఆనంద్

ఆదోని మున్సిపల్ కౌన్సిలు సమావేశంలో రభస

ఆదోని, డిశంబర్ 15 : ఈనెల 9వ తేదిన మున్సిపల్ చైర్మెన్ శ్రీ టి. దేవదాసు అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కౌన్సిలు సమావేశంలో గందరగోళం చెలరేగి సమావేశం అర్ధాంతరంగా ముగిసింది. అజెండాలోని 44 అంశాలు చదవకుండగనే పాస్ అయినట్లు చైర్మెను సభ ముగిసినట్లు ప్రకటించారు. అజెండా చదువాలని, సభ్యుల అనుమతి ఉన్న మినిట్ బుక్కులో సమోదు చేయాలని అనంతరం మెజారిటీ ప్రకారం 'పాస్' చేసుకోవచ్చునని కాంగ్రెస్ కౌన్సిలర్లు శ్రీరాంచంద్ర, శ్రీ సుకూరు, శ్రీముగుంద మొహిద్దీన్ అన్నారు.

టి.జె.పి కౌన్సిలరు శ్రీ ఈ. గోవిందరాజులు చైర్మెను ప్రవర్తనకు నిరసించి అజెండాలోని అంశాలు చదివి చర్చించాలని, గతంలో కూడా ఏవీ చదువకుండే 'పాస్' చేయడం జరిగిందని, దానికి నిరసనగా మున్సిపల్ చైర్మెన్‌ను బయటికి బ్లోనివ్వక ద్వారంవద్ద అడ్డంగా పడుకొని 'పెరాన్' చేయడం జరిగింది. 9వ తేది 4-30 గంటలకు ప్రారంభమైన మెగావ్ 24 గంటలు కొనసాగిస్తామని టి. జె. పి కౌన్సిలర్‌తో పాటు పునరావృతంకాదని మున్సిపల్ చైర్మెన్ శ్రీ టి. దేవదాస్ చెప్పడం జరిగిందని కౌన్సిలరు శ్రీ గోవిందరాజులు అన్నారు.

చైర్మెన్ శ్రీ టి. దేవదాసు మాట్లాడుతూ, పరిస్థితులవలన అలాంటివి జరిగిందని, ఇకముందు అలా జరుగదని, అజెండా చదివి చర్చిస్తానని. అలా జరగడం దురదృష్టకరమని అన్నారు.

టి.జె.పి కౌన్సిలర్ శ్రీ గోవిందరాజులకు యిచ్చిన హామీపట్ల సంతృప్తి చెంది, చైర్మెన్ తమ పోరాటాలను గ్రహించడంలో కాంగ్రెస్ కౌన్సిలర్ల పెరావో కూడ ముగిస్తున్నట్లు కాంగ్రెస్ కౌన్సిలర్లు శ్రీచి. రాంచంద్ర, శ్రీముగుంద మొహిద్దీన్, శ్రీ గట్టు అబ్దుల్ సుకూర్ పత్రికలవారితో చెప్పారు. (కం)

విద్యార్థిని ఆత్మహత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబర్ 15 : పదిహేనేళ్ళ ఒక విద్యార్థిని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకొంది. చాలా భయంకరమైన రీతిలో వున్న ఆమె శవాన్ని మౌలాలీ రైల్వే స్టేషన్ పట్టాలపై పోలీసులు కనుగొన్నారు.

సికింద్రాబాద్ లోని కీస్ హైస్కూల్ యూనిఫారమ్ తొడిగిన ఈ విద్యార్థిని శవం రెండుగా వీరిపోయి పడివుంది. అయితే ఆ అమ్మాయి ఎడమ చేతిపై "లలిత శేరావ్ రమణ, తిరుమంగిరి, సికింద్రాబాద్" అని బాల్‌పెన్‌తో రాసి వుంది. ఈ కారణంగా ఆ అమ్మాయి పేరు లలిత అయివుండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

ఆ అమ్మాయి చేతికి రిస్టువాచ్ వుందని, ఆమెది హత్యా, ఆత్మహత్య అనేది అర్థంకావడంలేదని, కేసుదర్యాప్తు చేస్తున్న సికింద్రాబాద్ రైల్వే పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సర్పింహారావు తెలిపారు.

బి.ఎం.ఎస్. కార్యకర్తల సమావేశం

హైదరాబాద్, డిశంబర్ 15 : నగర బి.ఎం.ఎస్. కార్యకర్తల సమావేశం కరీంనగర్‌లో జరపాలని జి.వి.సుబ్బయ్యగారి అధ్యక్షతలో ముగిసిపోవాలని కోరింది. తమిళనాడు, కేరళ, కర్నాటకలలో యీ పద్ధతి అనుసరిస్తున్నారని తెలిసింది. రేపటి అఫీసర్ల జాతీయ సెంటనే నిరసనని సూచించింది. రేపటి కోర్టుల బ్రేక్యాసల్స్ సంఖ్య పెరుగుతుందని అర్థం చేసింది. నెలదేశవ్యాప్తమై అరాచకపరిస్థితి వ్యక్తి తన్ను నిరసిం పు ను ఖండించింది.

కార్యకర్తల విద్యా కార్యక్రమాలు రూపొందించ నిశ్చయించాడు. ఇందుకు ఒక కమిటీ ఏర్పాటు చేశారు. కన్వీనర్లు శ్రీయుతులు ఎం.వి.బోసు, కె. అశోక్, సత్యనారాయణరావు, మరి కొందరు సభ్యులు.

పబ్బంగడిపే చర్యలు చాలవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, డిశంబర్ 15 : నిరక్షరక్షరాలు పెదయాయన్న దరఖు, నిరుద్యోగం, అవినీతి, అలాంటి దేశాన్ని పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్యలనిఅలాగే అర్థం అడుపు లేకుండా పెరిగిపోతున్న జనాభా సమస్య ఈ అన్ని సమస్యలకు ప్రధాన కారణం అని ప్రముఖ వైద్యశాస్త్రవేత్త శ్రీ వి. కె. నెహ్రూ పేర్కొన్నారు.

మున్సిపల్ మాజీ చైర్మన్, ప్రముఖ రాజకీయవేత్త, వైద్యులు కీ. శే. డా॥ టి. వి. ఎస్. చలపతిరావు సప్తమ స్మారకోపన్యాసంగా దేశ సమస్యలపై శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ, జనాభా పెరుగుదల రేటు తగ్గిస్తే పెరుగుదల రేటుకు పొంతన లేకుండా పోతున్నదని. జనాభా అధికం అయిపోయి పరిస్థితి మరింత అధ్వాన్నమయి, కొద్దిమంది అధికారుల. సంపు నేపథ్యలు మినహా కాంగ్రెసుతో సహా ఏ రాజకీయ పక్షమూ ఈ సమస్యపై నిష్పక్షపాతమయిన చర్య తీసుకోవడం లేదని తీర్మానం చేసింది లేదని ఓటు ఫలం అందుకు కారణమని అన్నారు.

అధికారకాలంలోనిర్ణయపరిణతిపైపోవటంతో దీర్ఘకాల ప్రయోజనాలపై దృష్టి పారిపడలేక ఎలాగోవిధంగా పబ్బం గడుపుకొనేందుకు తాత్కాలిక ఉపశమన విధానాలను చేపడుతూ వుండటంవలన సమస్యలు మరింత జటిలంఅయిపోతున్నాయని, దీర్ఘకాలిక ప్రయోజనాలు దెబ్బతిని పోతున్నాయని అయన అన్నారు.

సోవియట్ యూనియన్, చైనాదేశాలు దీర్ఘకాలికదృష్టితో ముందుకువచ్చాయని, కోటిన్ మంది ఆరలినారుకు గురయినా ఆహారధాన్యాల ఎగుమతి అవలేదని, అటువంటి దీర్ఘకాలిక ఆర్థిక విధానాలే అదేశాలు ముందుకు రావడానికి తోడ్పడ్డాయని శ్రీ నెహ్రూ అన్నారు.

అమెరికా తరహాలోగాకపోయినా, అధ్యక్ష తరహా రాజకీయవ్యవస్థ చలన ప్రమాదం అధికమని, పదవీభయం ఉండడం గమనార్హం. దీర్ఘకాలిక విధానాలపై దృష్టిని కేంద్రీకరించి దేశాన్ని ముందుకు తీసుకువెళ్లకపోతే పరిస్థితి మరింత అధ్వాన్నమవుతుందని అన్నారు.

కొందరు వ్యక్తులు అధికార వ్యవస్థపై పెత్తనం చేయడానికి పీడిపడుతున్న ఆర్థిక విధానంవలన దేశం ముందుకు పోదని, ఆ వ్యక్తులు మాత్రమే బాగుపడగలరని శ్రీ నెహ్రూ అన్నారు.

హేతుబద్ధమైన ఆర్థిక విధానాలు చేపట్టగల రాజకీయ వ్యవస్థ ఏర్పడాలని ఆయన స్పష్టం చేశారు.

కొందరు పెద్దలను వాయకొనవలసిన రీతిలో వాడుకొనలేకపోతున్నామని అంటూ, డా. టి. వి. ఎస్. చలపతిరావుకు శ్రీ వి. కె. నెహ్రూ నివాళులు అర్పించారు.

శిక్షిత్ ఐ. ఎ. ఎస్. అధికారి శ్రీ పి. నరసింహం అధ్యక్షత వహిస్తూ, అధికార వ్యవస్థ మెరుగుపడకపోతే ప్రమాదం వాటిల్లి తుందని హెచ్చరించారు.

శ్రీ ఆండవల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పరిచయం చేశారు. శ్రీ జి కామరాజు శ్రీనరసింహంనుపరిచయంచేశారు. కన్వీనర్ శ్రీ పి. సుందరరావును ఈ సందర్భంగా సన్మానించారు.

సమావేశానికి ముందుశ్రీ వి.కే.నెహ్రూ కాశీశ్వరరావు మార్కెట్ సెంటర్‌లోని డా. టి.వి ఎస్ విగ్రహానికి పూలమాలను వేసివచ్చారు.

డా చలపతిరావు కుమారుడు డా టి వి ఎ సుబ్రహ్మణ్యశర్మ వందన సమర్పణ చేశారు.

హంపూపురంలో అథ్లెటిక్ మీట్

హిందూపురం, డిశంబర్ 15 : హిందూపురం కాలేజీలో గోవిందయ్యశెట్టి కళాశాల గ్రౌండ్సులో ఈ నెల 17,18 తేదీలలో అథ్లెటిక్ మీట్ జరుగుతుందని ఈ అథ్లెటిక్ మీట్‌కు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొంటారని ఎస్.డి.జి.ఎస్. కళాశాల ఫిజికల్ డైరెక్టర్, అథ్లెటిక్ కోచ్ నెక్కంటి మేజర్ రాజలింగం తెలియజేశారు.

బాలికల కళాశాలకు నిధులు మంజూరు

హిందూపురం, డిశంబర్ 15 : స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అదనపు తరగతులకు భవన నిర్మాణంకోసం అయిదు లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. ప్రస్తుతం నిష్ఠపద్ధతిలో నడుస్తున్న ఈ కళాశాల విద్యార్థినుల ఇక్కట్లు తీర్చడంకోసం రు. 24 లక్షల వ్యయంతో రెండంతస్తుల భవనాన్ని నిర్మించాలని అధికారులు ప్రతిపాదించారు. ఇందులో మొదటి విడతగా గతంలో 3లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఇప్పుడు మరో రు.5లక్షల గ్రాంటును ఇవ్వడంతో మొత్తం రు.8లక్షలవ్యయంతో మొదట దశగా గ్రౌండు ఫ్లోర్ భవన నిర్మాణం చేపట్టడానికి అధికారులు సన్నాహాలు ప్రారంభించారు.

రష్యాకు సాసు-భూతి

హైదరాబాదు, డిశంబర్ 15 : దేశరక్షణరహస్యాలను అమ్ముకొనే దేశద్రోహులను కానీ లేక కొద్దిపాటి స్వార్థం కొరకు దేశ ప్రతిష్ఠను మట్టిపాలు చేసే దేశద్రోహులను కాని సమాజంనుండి వెలివేయాలి. సాంఘికంగా బహిష్కరించాలి. లేదా ప్రభుత్వం నడిబజారులో ఉరి తీయాలని హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య సమరయోధుల కార్యవర్గ సమావేశం తీర్మానించింది.

రష్యాలో సంభవించిన దారుణ భూకంపం పట్ల తీవ్ర ఆవేదన వెలిబుచ్చుతూ, ఈ భయంకర విపత్తులో ప్రాణాలు అస్తులు కోల్పోయినవారి పట్ల ఈ సభ ప్రగాఢ సానుభూతిని తెలిపింది.

సమావేశానికి శ్రీసి. తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి శ్రీకాటం లక్ష్మీనారాయణ సంఘ కార్యకలాపాల నివేదిక చదివారు. కార్యవర్గం సమావేశమునకు వివిధ జిల్లాలనుండి 50 మంది సభ్యులు హాజరైరి.

సమావేశంలో వివిధ తీర్మానాలపై శ్రీనీరమనేనివెంకటనారాయణ, పద్మభూషణ్ డా.సి.తిరుమలరావు, అక్కిరాజు, వాసుదేవరావు, గెడ్డనన్నాసిరావు, శ్రీమతి అమృన్నరాజు, ఎస్.నాగమ్మ, రావిపాటి, మహానంద, గుర్రంవెంకటరెడ్డి, శ్రీరామమూర్తి మాట్లాడారు.

కార్యదర్శి శ్రీ గొట్టిముక్కుల రామచంద్రరాజు వందన సమర్పణ చేశారు.

డిప్లొమా ఇంజనీర్లసంఘం

పి. పి. డిప్లొమా ఇంజనీర్లసంఘం 19వ వార్షిక సమావేశం కర్నూలులో ఈ నెల 9న జరుగుతుందని కార్యదర్శి శ్రీ కె.ఎల్.ఎస్. రెడ్డి తెలిపారు. మంత్రులు శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి, శ్రీ టి. నాగేశ్వరరావు, చీఫ్ ఇంజనీర్లు పాల్గొంటారు.

అమెరికా అమ్మాయిలే అబార్షన్‌లకు పాల్పడుతున్నారు!

జక్యరాజ్యసమితి, డిశంబర్ 15 : ప్రపంచం మొత్తంమీద అమెరికాలోని 15 నుండి 19 సంవత్సరాల మధ్య వున్న అమ్మాయిలు ఎక్కువగా గర్భవతులు కావడం, అబార్షన్‌లు చేయించుకోవడం జరుగుతోందని ఐక్యరాజ్యసమితి జనాభా విభాగం జరిపిన సర్వే ద్వారా వెల్లడయింది.

బరోపా దేశాలలో వారి సంఖ్య ఇటీవలి కాలంలో రెట్టింపయిందని నివేదిక తెలియజేసింది. అమెరికాలోని 9.8 శాతం మంది యువతులు ప్రతి ఏడాది గర్భం దాలుస్తున్నారని, హంగరీలో వీరి శాతం 8.5 శాతంగా వుందని, జపాన్‌లో అది తక్కువ శాతం అంటే ఒక శాతం మాత్రమే ఈ వయస్సున్న వారు గర్భవతులౌతున్నారని నివేదిక తెలిపింది.

అమెరికాలో గర్భవతులయ్యే 9.8 శాతం టీనేజి అమ్మాయిలలో 4.4 శాతం మంది అబార్షన్‌లను పాల్పడుతున్నారని నివేదిక ద్వారా వెల్లడయింది.

బాలికలు కట్నకానుకలు లేని పెండ్లి

సూర్యాపేట, డిశంబర్ 15 : కట్న కానుకలు వద్దని తీసుకొనే ఈ రోజులలో తల్లితండ్రుల కోర్కెలకు వ్యతిరేకంగా స్నేహితుల సహాయంతో ప్రేమికులిద్దరు పెండ్లి చేసుకున్నారు.

సూర్యాపేటకు సమీపంలో గిలయల్లమ్మ గూడెం గ్రామానికి చెందిన ఓ.ఎ. పదో॥ శ్రీ వెంకటరెడ్డి చెడుకు పెండ్లి గ్రామానికి చెందిన బి. ఎ. చదివిన కుమారి సి విత్రిని కట్న కానుకలు లేకుండా పెద్దల మాటలను వ్యతిరేకించి పానగల్లులోని దేవాలయంలో ఈ నెల 9వ తేదిన స్నేహితుల సమక్షంలో వివాహం జరుపుకున్నారు. (కం)

వన్నియార్లూ! ఆందోళన వద్దు

మద్రాసు, డిశంబర్ 15 : రిజర్వేషన్ డిమాండ్‌పై ప్రభుత్వంవల్ల జరుగుతున్న ఆలస్యం పట్ల కాంగ్రెస్ ఇండియన్ మస్లింలీగ్‌లో ఆందోళన చేయవద్దని కాంగ్రెస్ పార్టీ సంఘటనలు జరుపుతోందని చెప్పారు. తమిళనాడు అధ్యక్షుడు శ్రీ జి. కె. మూపనార్ వన్నియార్‌లకు విజ్ఞప్తి చేశారు. వన్నియార్ సంఘ వచ్చేదనదాన్ని ఖండిస్తూ, యు పత కు నెలలో జరిగే కొనసాగ సభ ఎన్నికలను అత్యంత ప్రాధాన్యతనిస్తామనితెలిపారు. బహిష్కరించాలన్న నిర్ణయంపై ఆయన వివరంగా స్పందించారు.

వెనుక జరిగిన కులాల వారి సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం సాధ్యమైనంగా ప్రయత్నిస్తోందని ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

కాంగ్రెస్ వన్నియార్లకు 'జన్మతః శత్రువు' అని సంఘ అధ్యక్షుడు శ్రీ ఎస్. రామ్‌దాస్ అభివర్ణించడాన్ని ప్రశ్నించగా, అవి ఉద్వేగంలో అన్న మాటలని ఆయన అభిప్రాయ పడ్డారు.

ఎన్నికల సమయానికి ప్రశాంత పరిస్థితి ఏర్పడగలదనే ఆశాభావంవ్యక్తం చేశారు.

జయలలిత చేసిన విమర్శలను అర్థం లేనివిగా కొట్టివేశారు. ఎన్నికల తేదీ ప్రకటించడంవల్ల ఎన్నికలు వాయిదా పడగలదనే వాదనకు అడ్డుకట్ట పడిం దని అన్నారు.

కాంగ్రెస్ ఇండియన్ ముస్లింలీగ్‌తో ఆందోళన చేయవద్దని కాంగ్రెస్ పార్టీ సంఘటనలు జరుపుతోందని చెప్పారు. తమిళనాడు అధ్యక్షుడు శ్రీ జి. కె. మూపనార్ వన్నియార్‌లకు విజ్ఞప్తి చేయడం పట్ల నిరసన వ్యక్తం చేసిం దని అన్నారు. వన్నియార్ సంఘ వచ్చేదనదాన్ని ఖండిస్తూ, యు పత కు నెలలో జరిగే కొనసాగ సభ ఎన్నికలను అత్యంత ప్రాధాన్యతనిస్తామనితెలిపారు.

కుంగ్‌ఫు పోటీలు

మెదక్, డిశంబర్ 15 : నిజామాబాద్ జిల్లా కామారెడ్డి పట్టణంలో జరిగిన షావోలిన్ కుంగ్-ఫు పోటీలలో మెదక్ పట్టణానికి చెందిన జి.రాములు, కె.శ్రీనివాస్, యం.శ్రీనివాస్‌లకు ఎల్లోబెల్ట్ డిగ్రీ లభించిందని వీరితో పాటు భాగ్యలక్ష్మి లావణ్యలనే విద్యార్థినులకు బ్లాక్‌బెల్ట్ వచ్చిందని విద్యార్థులు తెలిపారు. పోచయ్య, దుర్గయ్య, లక్ష్మీనారాయణ, నాగరాజు, రమేశ్, నవీన్‌కుమార్, గిరి, యం. శ్రీనివాస్‌లు ఎల్లోబెల్టులు పొందారు. బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మరియు కుంగ్‌ఫు డైరెక్టర్ శ్రీ ఎస్. అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో బెల్టులను ప్రదానం చేశారు. (న.వా)

ఎన్.టి.ఆర్.పి దక్షిణ మండలం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ ఆర్. వి. షాహ రామచంద్రాపురం బెల్ నిర్వహించిన స్పేర్స్, సర్వీసెస్ వర్క్స్ షాప్‌లో ప్రసంగిస్తున్న దృశ్యం. సదాశ్యక్షులు బెల్ ఫెనాన్స్ జి.ఎం. శ్రీ ఎ. వి. కృష్ణమూర్తి చిత్రంలో ఉన్నారు

సీతారాం బహిష్కరణ చెల్లదు

జడ్చర్ల, డిశంబర్ 15 : బాదేపల్లి సర్పంచ్ శ్రీ సీతారాంను తెలుగుదేశం పార్టీనుంచి బహిష్కరించాలని తీర్మానం చేసే అధికార మండల కమిటీకి లేదని జడ్. పి. పి. చైర్మన్ శ్రీ జె. వెంకటయ్యఅన్నారు. పార్టీ పట్టణ కార్యకర్తల సమావేశంలో అదివారం అయన ప్రసంగించారు.

పార్టీ నుంచి ఏవరినైనా బహిష్కరించే అధికారం పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రామారావుకు తప్ప ఎవరికి లేదని ఆయన అన్నారు. శ్రీ సీతారాం మంచి కార్యకర్త అనే విషయం ముఖ్యమంత్రికి తెలుసునని ఆయన అన్నారు. శ్రీ సీతారాంను బహిష్కరిస్తూ, ఇటీవల మండల కమిటీ చేసిన తీర్మానాన్ని ఆయన ఖండించారు. అలాంటి తీర్మానం చేసినట్లు తనకు తెలియదని ఆయన అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు గురించి తీర్మానాలు చేశారని వాటికి కట్టుబడి ఉంటానని మూర్తమే ప్రకటించానని శ్రీ వెంకటయ్య అన్నారు.

పార్టీలో తలెత్తుతున్న అంతర్గత విభేదాలు పత్రికల వరకు వెళ్ళకుండా మనస్పర్థలు దర్శించుకొని పరిష్కరించుకోవాలని ప్రస్తుత సమావేశంలో చేసిన తీర్మానానికి తాను పూర్తిగా కట్టుబడి ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. గ్రామ పంచాయితీకి చెందిన అయిదు క్వార్టర్స్‌లో ఒక దానిలో కాపున సభ్యుడు మరొక దానిలో జడ్చర్ల మండల అధ్యక్షుడు శ్రీ సుధీర్ రెడ్డి మిగతా మూడింటిలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఉండున్నారని బాదేపల్లి సర్పంచ్ పట్టణ కమిటి అధ్యక్షుడు శ్రీ సీతారాం తమ ప్రసంగంలో తెలిపారు. అద్దె చెల్లించమని నోటీసు పంపినా చెల్లించక పోవడంలో ఆ మూడు క్వార్టర్స్ తమ తాలాలు వేశామని అయితే శ్రీ సుధీర్ రెడ్డి తాళాలను తొలగించడమే కాక ఇతరవ్యక్తులతో వచ్చి నివ్వంటి ముందు తనను, తన సహవాడ్డు సభ్యులను దుర్భాషలాడి అవమానించారని ఆయన ప్రకటించారు. ఈ విధంగా అనుచితంగా ప్రవర్తించినందుకు శ్రీ సుధీర్‌రెడ్డిపై ముఖ్యమంత్రికి, శ్రీయుతులు చంద్రబాబు నాయుడు, వెంకటయ్య, ఆర్థికమంత్రికి ఫిర్యాదు చేశానని ఆయన తెలిపారు. ఈవిషయం పత్రికలలో వచ్చినందుకు తనను పార్టీ నుంచి బహిష్కరించాలని తీర్మానం చేశారని శ్రీసీతారాం అన్నారు. ముఖ్యమంత్రికి పంపిన ఫిర్యాదును చదివి వినిపించారు. పార్టీకి నిజాయితీగా సేవ చేస్తున్న తనను ఈ విధంగా బహిష్కరించారని ఆయన వాపోయారు. పట్టణ కమిటి సమావేశంలో తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీనారాయణస్వామి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. తన నిస్వార్థసేవలో ప్రజాభిమానాన్ని మూటగొన్న శ్రీసీతారాం లాంటి మంచి కార్యకర్తను పార్టీ పొగొట్టుకోవద్దని పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్న వారిగురించి అధిష్ఠాన వర్గానికి తెలుపుతామని శ్రీనారాయణస్వామిఅన్నారు. శ్రీ సీతారాంనుబహిష్కరిస్తే ఆమరణనిరాహారదీక్ష చేస్తామనిముఖ్యమంత్రికిస్వయంగా వివరిస్తామని సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు ముక్తకంఠంతో చెప్పారు. జడ్చర్ల మండల అధ్యక్షులు శ్రీ సుధీర్ రెడ్డి శ్రీసీతారాంకు క్షమాపణ చెప్పాలని సమావేశం తీర్మానించింది. తెలుగుదేశం పార్టీ మండల కమిటి కార్యాలయంలో ఒక ప్రభుత్వ ఉద్యోగి ఉండి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నందున పార్టీ ప్రతిష్టకు మచ్చ కలుగుతున్నదని సమావేశంతీర్మానించింది.

సర్పంచుల ఖండన

బాదేపల్లి మేజర్ గ్రామ పంచాయితి సర్పంచ్ శ్రీ సీతారాంను పార్టీనుంచి బహిష్కరించాలని ఇటీవల మండల టి.డి.పి కమిటి తీర్మానించడాన్ని పార్టీకి చెందిన పలుపురు సర్పంచులు ఒక ప్రకటనలో ఖండించారు. పార్టీ జిల్లా, రాష్ట్ర నాయకులకు ఈ మేరకు ఒక విజ్ఞాపన పత్రాన్ని పంపారు.

బాదేపల్లి సర్పంచ్ (శ్రీ) సీతారాం పై ఉన్న పాత కక్షలే బహిష్కరణ కారణమని వారు పేర్కొన్నారు. పార్టీ తావర్పవించినప్పటి నుంచి అయన నిజాయితీగా పని చేస్తున్నారని ఒక మంచి కార్యకర్తను ఈ విధంగా బహిష్కరించడం దివ్యం కాదని వారు పేర్కొన్నారు. గత నెల 28న జడ్చర్ల మండల అధ్యక్షుడు శ్రీ సుధీర్‌రెడ్డి శ్రీ సీతారాంను అవసరంగాదుర్భాషలాడారని ఇది బాలా అనుచితమని వారు విమర్శించారు. ఇటీవల జరిగిన సమావేశంలో ఆయనష్టబహిష్కరిస్తూ చేసిన తీర్మానం గురించి తమకు సరిగా తెలుపకుండా తమ సంతకాలు తీసుకున్నారని అందుకు తాము తీవ్ర నిరసన తెలుపుతున్నామని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై రహస్య విచారణ జరిపి దోషులపై తగు చర్యలుతీసుకోవాలని వారు కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుకు శ్రీ చంద్రబాబునాయుడు, జడ్.పి. పి. అధ్యక్షుడు శ్రీ జె. వెంకటయ్య తెలుగుదేశం జిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డికి పంపిన విజ్ఞాపన పత్రంలో మాదారం, గొల్లపల్లి, ఆలూరు, బుర్జుపల్లి నాగ్పాల, కోస్గింద అల్వాన్‌పల్లి సర్పంచులు సంతకాలు చేశారు.

సరస్వతీమాతకృపతో
పట్టా
జూదం
మట్కాజూదం ఒక శాపం ! మట్కా జూదం అనే అలవాటు చాల ప్రమాదం ! ఈ "మట్కా" ప్రజల జుంటిపీడనాన్ని కూడా గుల్ల చేస్తుంది. మీకు కూడా యీ పట్టా వ్యాపారం అనే దురలవాటు వుంటే దాని పీడ నుంచి తప్పించుకోవాలి అంటే వెదేమాతకు ప్రార్థించండి. దీనినుంచి విముక్తి పొందే కరెక్టైన మార్గాన్ని అందుకోండి.
ప్రొ. ప్రకాష్ 'అజ్ఞనవీ'
బిర్మల్ భవన్, పట్టిమండి
కవాసి మండి, (రాజస్థాన్) 326502

నూతన యవ్వనం పొందండి! సంతానవంతులుకండి
చర్మవ్యాధులు నుండి విముక్తులుకండి!

హస్త ప్రయోగము వలన కలిగిన నరముల బలహీనత, అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, దాంపత్య సుఖం లేకపోవుట, సంతానము లేకపోవుట, ఉబ్బసం, మలేరియాసన్ పొడలు, మరద, తెలుపు (బొల్లి), నలుపు, ఎరుపు మచ్చలు, రక్తపుంపు, సుఖసంబంధమైనవ్యాధులు, ఫిస్టులా, మూలశంకలు, స్త్రీలకుసంబంధించిన వ్యాధులు, జ్వరీపదం, పక్షవాతము, మొటిపాడలు, నపుంసకత్వ వ్యాధులకు, చర్మవ్యాధులకు అయిత్రైద్య చికిత్స, మాత్రల ద్వారా కూడా చికిత్సలకు. ప్రతినెల క్యాంపులు :-
ప్రతినెల 1, 16 తేదిలలో రాజమండ్రి హోటల్ ఆశోకాలో కొలగుమల్లి వద్ద
ప్రతినెల 2, 17 తేదిలలో కాకినాడ పనసపేట లాడ్జి, కల్లుపటాకీసు వద్ద
ప్రతినెల 3, 18 తేదిలలో భీమవరం పుష్కుల లాడ్జిలో
ప్రతినెల 9వ తేదిలో ఒంగోలు హోటల్ పూర్ణిమా, బస్టాండు వద్ద
ప్రతినెల 25వ తేదిలో ఖమ్మం హోటల్ కిన్నెర పక్కన బస్టాండ్ దగ్గర
ప్రతిక్యాంపులో మా ఉదయం గం. 10-00 నుండి రాత్రి గం. 10-00 వరకు
పై క్యాంపుతేదిలు మినహా మిగిలిన రోజుల్లో డాక్టరుగారు గుడివాడ క్లినిక్‌లో వుంటారు.
డా॥ డి. మార్కండేయులు
ఆయుర్వేదమహర్షి, సెక్సుఎక్స్‌పర్ట్ స్పెషలిస్ట్
పోస్టుబాక్సు గుడివాడ 521301 ★ ఫోన్: 2522 లేదా 2540

OIL & NATURAL GAS COMMISSION
కృష్ణా గోదావరి ప్రాజెక్టు - రాజమండ్రి
కాంట్రాక్టు పద్ధతిపై వైద్యులు (MEDICS) కావాలి
ఓ ఎన్ జి సి వారి డ్రిల్ సైట

నవమాధ్యాయము (ఆదిపర్వము)
పౌలోమపర్వము
[గత సంచిక తరువాయి]

శ్లో॥ యథాత ఇన్మ్రదృతి॥ యథాత్మా హం ధృతవ్రతః
ప్రమద్వర తథాహ్యేషా॥ వమృత్తిష్ఠతు భామినీ 5

భా: పుట్టినది మొదలుకొని ఇంతవరకు మనసును ఇంద్రియములను నిగ్రహించుకొనియున్న యెడల, బ్రహ్మచర్యాది వ్రతములను దృఢముగా నెరవేర్చుచున్నయెడల అవున్నెమువలన నా ప్రియురాలైన ప్రమద్వర జీవించి లేచుగాక

శ్లో॥ కృష్టేనిష్టే హృషీకేశే॥ లోకేశే సుర నిర్విషి
యదిసే విశ్చలాశక్తి॥ ర్మమ జీవతుసా ప్రియా 6

భా: పాపాత్ములైన యసురులను నాశనము చేయువాడును ఇంద్రియములకు ప్రభువు లోకాధీశ్వరుడు సర్వవ్యాపకుడినగు శ్రీ కృష్ణభగవానుని యందు నాకు నిశ్చలభక్తియున్నయెడల నా ప్రియురాలైన ప్రమద్వర జీవించుగాక

శ్లో॥ ఏవం లాలప్య తప్తస్య॥ భార్యార్థే దుఃఖితస్యద
దేవదూత స్తదాద్యేత్య॥ వాక్య మాహ దుఃఖం వనే 7

భా: ఈరీతిగా వనములో నొంటరిగా నుండి ప్రియభార్య నిమిత్తమై దుఃఖితుడై దుడుకు విలపించుచుండగా ఒక దేవదూత యడుదెంచి రురుని చూచి యిట్లు పలికెను.

దేవదూత ఉవాచ (దేవదూత పలికెను)

శ్లో॥ అబిరశ్చే హయద్వాచా॥ రురో దుఃఖేన తన్మృషా
యతోపుత్రస్య ధర్మాత్మాన్॥ నాయురస్తి గతాయుషః 8

భా: ధర్మాత్ముడవగునో రురూ! నీవు దుఃఖముతో కలతచెంది పలుకు పలుకులన్నియు వ్యర్థము, ఆయువు చెల్లిపోయినవారికి మళ్ల నాయువు లభ్యము కాజాలదు,

శ్లో॥ గతాయురేషా కృపణా॥ గన్ధర్వాప్సరసోన్యుతా
తస్మాద్రోచే మనస్తాత॥ హ్యాత్మజాస్త్వం కథంచన 9

భా: పాప మీ ప్రమద్వర గన్ధర్వప్సరసలను అప్సరసకును జన్మించిన దిక్కు అమెకు భూమిపై నూకడు చెల్లినవి (అయువు తీరినది) కావున నాయన! రురూ! ప్రమద్వర గురించి యెంతమాత్రమును విలపించకుము.



శ్లో॥ ఉపాయశ్చాత్ర విహితః॥ పూర్వందేవైర్మ హాత్మభిః
తం యదీచ్ఛసి కర్తుంత్వం॥ ప్రాప్స్య సేహ ప్రమద్వరాం 10

భా: మహాత్ములగు దేవతలు పూర్వము ఈవిషయము నిర్ధారణచేసి తెల్పిన యొక యుపాయమున్నది. ఆ యుపాయమును ఆచరించుట కిష్టగింతువేని నీకు ప్రియురాలైన ప్రమద్వర లభ్యము కాగలదు.

రురు రువాచ (రురుడు పలికెను)

శ్లో॥ క ఉపాయః కృతో దేవైః॥ బ్రూహి తత్త్వేన శేషర
కరిష్యేహం తథాక్రుత్వా॥ ప్రాయుష్మర్షితి హం భవాన్ 11

భా: గగన చరుడవైన దేవదూత! దేవతలు నిర్ణయించి తెల్పిన యుపాయ మేదియో నాకు సరిగా తెలియజేయుము. ఆయుపాయమును విని నేనుతప్పక యదే రీతిగా చేయుదును. నాకు దుఃఖవిముక్తి కలిగించు కాపాడుము,

దేవదూత ఉవాచ (దేవదూత పలికెను)

శ్లో॥ ఆయుషోర్థం ప్రయచ్ఛత్వం॥ కన్యాయై భృగునన్దన
ఏవ ముక్తాస్యతి రురో॥ తవభార్యా ప్రమద్వర 12

భా॥ భృగునందన! రురు! నీ యాయుర్దాయములో సగము వరువైన ప్రమద్వరకు నీవు ధారపోసినయెడల మరల జీవించి లేచును.

రురు రువాచ (రురువు పలికెను)

శ్లో॥ ఆయుషోర్థం ప్రయచ్ఛామి॥ కన్యాయై శేచరోత్తమ
శృంగార రూపాభరణా॥ సమృత్తిష్ఠతు మేప్రియా 13

భా: దేవశ్రేష్ఠ! ఆపెండ్లికుమార్తెకు నా యాయుర్దాయములో సగమొసంగుదును నాప్రియురాలు తనసింగారముతో సుందరరూపముతో ఆభరణములతో లేచికూర్చుండుగాక

పౌలిరువాచ (ఉగ్రశ్రవుడు పలికెను)

శ్లో॥ తతో గన్ధర్వా రాజశ్చ॥ దేవదూతశ్చ సత్తమా
ధర్మరాజ ముపేత్యేదం॥ వచనం ప్రత్యభాషతాం 14

భా: అప్పుడు గంధర్వరాజగు విశ్వావసువు దేవదూత అను ఇరువురు సత్పురుషులును (యమ) ధర్మరాజు కడకేగి యిట్లు పలికిరి.

శ్లో॥ ధర్మరాజా యుషోర్థేన॥ రురోర్భార్యా ప్రమద్వరా
సమృత్తిష్ఠతు కల్యాణీ॥ సృష్టైవం యదిమన్యసే 15

భా: ధర్మరాజ! రురుని భార్యయైన ప్రమద్వర చనిపోయినది. నీవు తలచినయెడల రురుని ఆర్దాయువుతో ఆమె జీవించును,

ధర్మరాజ ఉవాచ (ధర్మరాజు పలికెను)

శ్లో॥ ప్రమద్వరాం రురోర్భార్యాం॥ దేవదూత యదీచ్ఛసి
ఉత్తిష్ఠత్వా యుషోర్థేన॥ రురోరేవ సమన్వితా 16

భా॥ ఓ దేవదూత! రురువు భార్యయైన ప్రమద్వర జీవించవలెనని నీ కభిలాష యున్నయెడల ప్రమద్వర రురువు ఆయుర్దాయములో సగము పొంది పునర్జీవితురాలగుగాక

పౌలిరువాచ (ఉగ్రశ్రవుడు పలికెను)

శ్లో॥ ఏవముక్తే తతః కన్యా॥ సోత్తిష్ఠ త్ప్రమద్వరా
రురోస్తస్యా యుషోర్థేన॥ సుప్తేవ వరవర్ణినీ 17

భా: ఇట్లు ధర్మరాజు పలికిన వెంటనే ప్రమద్వర రురువుయొక్క ఆర్దాయువును పొంది నిద్రలేచిన దానివలె లేచికూర్చున్నది.

[సశేషం]



దీనాంధ పంగుబధిరా నోపహాస్యా కదాచన (భారతమ్)

దీనులను, గుడ్డివారిని, కుంటివారిని, చెవిటివారిని, అపహాస్యం చేయకూడదు.

మీకుతెలుసా? — వాసు





పరిమిత సంస్కరణలు

ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థకు పట్టుగొమ్మలు. ఎన్నికల ద్వారా ప్రజాభీష్టం ఎంత స్పష్టంగా వ్యక్తమౌతుందో అంతటి విశుద్ధమైన, జనహితమైన ప్రభుత్వం నెలకొనడానికి ఆస్కారం కలుగుతుంది. అందుకే ప్రజలు స్వేచ్ఛగా, నిర్భీతిగా తమ అభిప్రాయాన్ని, ఎంపికను తెలియజేసే అవకాశాన్ని కలుగ జేయాలి. ఎన్నికల వ్యవస్థ ఇందుకు దోహదపడేదిగా ఉండాలి.

మనకు ఎన్నికలు కొత్తకావు. ఎనిమిది సార్లు లోక్‌సభకు విజయవంతంగా ఎన్నికలు జరుపుకున్నాము. మన ప్రతినిధులను ఎన్నుకోవడంలో మనకు అపారమైన అనుభవం ఉంది. అయితే ఎన్నుకొనే పద్ధతిలో ఉన్న కొన్ని మౌలిక లోపాల వల్ల, ఎన్నికలలో జరిగే కొన్ని అక్రమాల వల్ల ప్రజాభీష్టం నిఖార్సుగా వెల్లడి కాకపోయే ప్రమాదం ఇంకా తొలగి పోలేదు. ఈ ప్రమాదాన్ని తొలగించడానికి సమగ్రమైన సమూలమైన ఎన్నికల సంస్కరణలను తీసుకు రావలసిన అగత్యం ఉందని మనం గుర్తించి చాల కాలమయింది. ఎన్నికల సంస్కరణలు ఎలా వుండాలి అనే అంశంపై జాతీయ స్థాయిలో విస్తృతమైన చర్చ జరిగిందనే చెప్పాలి. పత్రికలలోను, వేదికల మీద ఈ అంశంపై రాజకీయ శాస్త్రజ్ఞులు, మేధావులు తమ అభిప్రాయాలను తరచు వ్యక్తం చేశారు. అయితే ఈ సంస్కరణాభిలాష ఇంతవరకు ఆచరణలో నిరూపణ కాలేదు. ఇంత కాలానికి ఇప్పుడు ఈ దిశగా రెండు బిల్లులను పార్లమెంటులో ప్రవేశ పెట్టిన ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ప్రభుత్వాన్ని అభినందించ వలసి ఉంది.

మంగళవారం నాడు లోక్‌సభ పరిశీలనకు ప్రవేశపెట్టిన ఈ రెండు బిల్లులలో ఒకటి రాజ్యాంగానికి సవరణ తీసుకు రావడానికి ఉద్దేశించినది. వోటు హక్కు పొందడానికి కనీస వయస్సును 21 సంవత్సరాల నుంచి 18సంవత్సరాలకు తగ్గిస్తూ రాజ్యాంగం 326వ అధికరణను ఈ బిల్లు సవరిస్తుంది. ఇంత కాలం 21 సంవత్సరాల వయస్సు వచ్చినవారే వోటరుగా పరిగణన పొందుతున్నారు. ఈ బిల్లు శాసనం అయితే 18 ఏళ్ల నవయువకులంతా వోటు హక్కు పొందుతారు. దాదాపు 5 కోట్ల మంది యువకులకు ఈ బిల్లు ద్వారా వోటు హక్కు లభిస్తుంది. ఇది మౌలికమైన మార్పు. దేశ భవిష్యత్తును నిర్ణయించే హక్కును యువకులకు కల్పించడం జాతి పరిణతిను రుజువు చేస్తుంది. వోటు హక్కు వయస్సును 18 సంవత్సరాలకు తగ్గించాలని దాదాపు అన్ని ప్రతిపక్షాలు కోరుతూ వచ్చాయి. అనేక దేశాలలో అమలులో ఉన్న అంశం ఇది. మన రాష్ట్రంలోను మరికొన్ని రాష్ట్రాలలోను స్థానిక సంస్థల ఎన్నికలలో 18 ఏళ్లకే వోటు హక్కును కల్పించడం జరిగింది. అందరూ కోరుకున్న ఈ మార్పు అమలులోకి రావడం హర్షించ దగినది.

మంగళవారం నాడు ప్రభుత్వం లోక్‌సభ ముందుంచిన మరో బిల్లు ఎన్నికలలో జరిగే అక్రమాలను అరికట్టడానికి ఉద్దేశించినది. ఆధునికమైన ఎలక్ట్రానిక్ వోటింగు యంత్రాలను ప్రవేశ పెట్టడానికి కూడా ఈ బిల్లు అవకాశం కల్పిస్తుంది.

ఎన్నికలలో అక్రమాలు పదుగురూ ఎరిగినవే. పల్లెటూళ్లలో బలహీన వర్గాల వోటర్లు తమ వోటు హక్కును స్వేచ్ఛగా వినియోగించడానికి అవకాశం లేకుండా మోతుబరులు వారిని పోలింగ్‌బూత్‌ల వద్దకు రానివ్వకుండా చేయడం, ఎదిరి పక్షానికి ఎక్కువ వోట్లుపడే అవకాశమున్న పోలింగ్ బూత్‌లను అక్రమంగా స్వాధీనం చేసుకొనడం, బ్యాలట్ పెట్టెలను మాయం చేయడం వంటి అక్రమాలు ప్రతిసారీ ఎన్నికలలో అక్కడక్కడ జరుగుతూనే ఉన్నాయి. ఈ మధ్య కాలంలో ఇటువంటి నేరాల జోరు హెచ్చుముఖం పట్టిందనే చెప్పాలి. మొత్తం మీద ప్రజాభిప్రాయ ప్రకటనకు ప్రతిబంధకంగా ఉండే స్థాయికి ఇవి ఇంకా చేరలేదు. ఈ నేరాల ఉధృతి పెరగకుండా అరికట్టవలసిన తరుణం ఇదే. ఈ దృష్ట్యా ఈ రెండవ బిల్లు కొంతవరకు ఉపయోగ పడుతుంది. ఎన్నికల సభలను భగ్నం చేసేవారికి జరిమానాను కొత్త బిల్లులో 250 రూపాయిల నుంచి 1000 రూపాయిలకు పెంచారు. పోలింగ్ కేంద్రాలను అక్రమంగా స్వాధీనం చేసుకొనే వారికి ఆరు మాసాల నుంచి రెండేళ్ల వరకు జైలుశిక్ష విధించడానికి ఈ బిల్లు అవకాశం కలిగిస్తుంది. అలాగే నేరస్థులను, విదేశీ మారక ద్రవ్య చట్టం నిబంధనలను ఉల్లంఘించిన వారిని ఎన్నికలలో పోటీ చేయడానికి అనర్హులుగా ప్రకటించే నిబంధన ఒకటి కొత్త బిల్లులో ఉంది. ఈ బిల్లు ఈ మేరకు ప్రజాప్రాతినిధ్య చట్టానికి సవరణలు చేస్తుంది. ఉన్నంతలో రెండు బిల్లులూ ప్రగతిశీలకమైనవే. ఎన్నికల వ్యవస్థను పరిపుష్టం చేసి ప్రజాస్వామ్య నీతిని కాపాడేవే. అయితే మన ఎన్నికల రంగాన్ని అమితంగా ప్రభావితం చేస్తున్న ధన ప్రాబల్యాన్ని అరికట్టేందుకు తగిన చర్య లేవీ ఈ సంస్కరణలలో లేకపోవడం బాధాకరమైన సంగతి. ఎన్నికలలో ఎవరు గెలుస్తారు, ఎవరు వోడుతారు అనే దానిని ఎక్కువ సందర్భాలలో డబ్బే నిర్ణయిస్తున్నది. డబ్బును మంచినీళ్ళ మాదిరిగా ఖర్చు చేయగలిగిన వాడే విజేత కాగలుగు తున్నాడు. ఈ దురవస్థ పోతేగాని మన ఎన్నికల వ్యవస్థకు పరిపూర్ణమైన పవిత్రత సంక్రమించదు. అభ్యర్థులు ఎన్నికలలో పెట్టే ఖర్చు మీద పరిమితి విధించి అందులో చాల భాగం ప్రభుత్వమే భరించే విధానాన్ని కొత్త సంస్కరణలలో చేరుస్తారని ఆశించాము. అటువంటిదేమీ జరగ లేదు. ఇంచుమించు అన్ని రాజకీయ పార్టీల వారూ తమ ఎన్నికల ఖర్చుల కోసం వ్యాపార పారిశ్రామిక వర్గాల నుంచి విరాళాలు సేకరించడానికే అలవాటు పడిపోయి ఉన్నారు కాబట్టి ఈ మౌలికమైన సంస్కరణ వారికి అవసరమని పించలేదని భావించ వచ్చు. ఈ విషయంలో అందరూ తోడు దొంగలే మరి!

విద్యారంగంలో మారిన విలువలు, జారిన ప్రమాణాలు

రాను రాను విద్యాప్రమాణాలు దిగజారుతున్నాయని దేశంలో అందరు గుర్తించడమే కాకుండా ఆందోళన పడడంకూడ జరుగుతున్నది. కాని ఈ దిగజారడానికి కారణాలు విశ్లేషించడంలోను, ఆ లోపాలను తొలగించి ప్రమాణాల పునరుద్ధరణకోసం కార్యక్రమం రూపొందించుకొనడంలోను అభిప్రాయ భేదాలు గోచరిస్తున్నవి. అందుచేతనే ఒక్కొక్క ప్రభుత్వము ఒక్కొక్క తీరుగా చికిత్సను నిర్ణయిస్తూపాఠ్యప్రణాళికలో మార్పులు చేర్పులు పొందుపరుస్తూ పరీక్ష విధానాలను, ఉత్తీర్ణతా నిబంధనలను తరచుగా మారుస్తూ ఒక అనిశ్చిత పరిస్థితిని సృష్టించడం జరుగుతున్నది. డిటెన్షను పద్ధతి గురించిన్నాళ్ళి ప్రాయాలు, మూల్యాంకనంలో లోపాలు మొదలైనవి, స్పష్టంగా కన బడుతున్నాయి. లోపంగా పరిశీలిస్తే ప్రమాణాలు దారదానికి విలువలు మారడమే కారణమని గ్రహింపగలము.

తరగతిలో విద్యార్థుల సంఖ్యను దృఢంగా పరిమితం చేసి నిర్ణీత సంఖ్య నెప్పుడైనా తప్పని పరిస్థితులలో మించినప్పుడు విద్యాశాఖాధికారుల అనుమతిని పొందవలసి ఉండేది, పూర్వము ఆ అనుమతికూడ సలుగుచైదుగుడు వరకే ఉండేది. పరిమిత సంఖ్యలో విద్యార్థులున్నప్పుడు ఉపాధ్యాయుడు చక్కగా బోధింపగలడు. క్రమశిక్షణ కూడ నెలకొల్పగలడు. వ్యక్తిగతశ్రద్ధ నందింపగలడు. విద్యార్థుల ప్రావీణ్య, సుశిక్షే వేర్పడ్డ జాగ్రత్తగా దిద్దగలడు. బోధన యొక్క వాసి సంతృప్తికరంగా ఉంటుంది. అనాడు వాసికి విలువ ఇచ్చేవారు క్రమక్రమంగా ఏక తరగతిలో విద్యార్థుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతున్నది. రాశిలో పెడుగుదలవలన వాసి దిగజారడం అనివార్యం అవుతున్నది. పూర్వము 50మందికి మించిన సందర్భాలలో 2శెక్షనులు 100మందికి మించితే 3శెక్షనులు చేస్తూ ఉపాధ్యాయులను నియమించేవారు. ప్రస్తుతం ఆ మూడు శెక్షనులనో రెండుశెక్షనులనో ఒక్కశెక్షనుగా పరిగణించి ఒక ఉపాధ్యాయుని నియమిస్తున్నారు దబ్బు పొదుపు జరుగుతున్నది. ఎక్కువ మంది పాఠశాలలో చేరుతున్నారు. రాశికే నేడు ప్రాధాన్యం లభిస్తున్నదిగాని వాసికి విలువ ఇవ్వడంలేదు.

పూర్వం తరగతి గదులకు ఆరోగ్య దృష్ట్యా కొన్ని ప్రమాణాలుండేవి. అట్టి వసతిసౌకర్యంతో పాటు ప్రయోగశాల, వ్యాయామ విమిత్తం నిర్ణీత స్థలం, గ్రంథాలయం, ఇతరక్రీడోపకరణాలు మొదలైన విధి నియమానుసారంగా ఉన్నవోలేదో పరిశీలించేవారు. ఈ అంశములకు విలువఇచ్చే సంప్రదాయం అంతరించింది. ప్రస్తుతం అనేక పాఠశాలల వసతులు చాల దయనీయస్థితిలో ఉన్నవి.

ఉపాధ్యాయుల నియామకంలోకూడా విలువలుమారినవి. ప్రతిభకు ఎక్కువ విలువ ఇవ్వడానికి బదులుగా ఇతరమైన అంశాలకు విలువ ఇస్తున్నారు. ఇందు వలన విద్యార్థులకు ఎంతో నష్టం కలుగుతున్నది. ఉపాధ్యాయులు బదిలీల విషయంలో పాఠశాలల ప్రయోజనానికి, ఉపాధ్యాయుల సౌకర్యానికి విలువ యిచ్చేవారు అనాడు. ఇప్పుడీ రెండు విషయాలు పట్టించుకొనే వారేలేరు.

విద్యకు సంబంధించని అంశాలకు ప్రాముఖ్యంఇవ్వడంజరుగుతున్నదిఉదాహరణముగా కాలేజీలలోను హైస్కూళ్లలోను జరుగుతున్న మూక ఉద్యమాలు బదిలీలను పరిగణించవచ్చును. అసౌకర్యమునకు గురియైన ఉపాధ్యాయుల దోధన మనస్ఫూర్తిగా జరిగే అవకాశం ఉండడుగదా ! అధికారానికి, రాజకీయాలకు విలువ యిచ్చి బోధనలో వానికి విలువ యివ్వకపోవడం ప్రమాణాల పతనానికి దోహదమవుతున్నది.

ఇక ఉపాధ్యాయుల, విద్యార్థుల దృష్టిలో విలువల మార్పును పరిశీలించవచ్చును. విద్యార్థులను తీర్చిదిద్ది సుశీలురను చేసిన వారి విద్యాస్థానాని అభివృద్ధి పరచడానికే నాటి ఉపాధ్యాయులు విలువనిచ్చేవారు. "శిష్యులనుండి ఏమీతీసుకొనకూడదు" అని ఆలోచించేవారు అనాటి ఒజ్జలు. కాని యీనాడు వ్యాపారదృష్టికి విలువ నిస్తున్నారు, అయితే అంటరమ్నా ఈ వ్యాపారదృష్టిగలవారని చెప్పకూడదు. విద్యార్థులు పాఠ్యాంశ పరిజ్ఞానానికి బదులు పరీక్షలలో ఉత్తీర్ణతకే విలువ ఇస్తున్నారు. ఆ ఉత్తీర్ణత ఏ విధంగానైనాసరే లభిస్తేచాలని భావిస్తున్నారు. గమ్యం కంటె మార్గంఎక్కువ ప్రాముఖ్యం వహించడానికి మారుగా మార్గమేదైనాసరేగమ్యం సాధించడానికే విలువఇస్తున్నారుక్రమశిక్షణవిషయంలో కూడ విద్యార్థుల విలువలలో మార్పు వచ్చినది. లక్ష్యమైన విద్యాసముపార్జనం కంటె రాజకీయ ఉద్యమాలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. విద్యాసంవత్సరంలో ఎక్కువభాగం బందులు సమ్మెలు,రాస్తారోకో ఉద్యమాలు మొదలైన కార్యక్రమాలకే వెచ్చించి చదువు సంధ్యలలో విలువలేదుకలేదు. తమ శ్రేయస్సునకోరే ఉపాధ్యాయులయెడలను, తన పెంచి పోషించే తల్లిదండ్రుల యెడలను భక్తివిశ్వాసములకు విలువ ఇవ్వకుండా రాజకీయాలకే విలువ ఇస్తున్నారు. త్రైత్తిరీయ ఉపనిషత్తులో చెప్పిన "మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ.. సత్యంవద, ధర్మంచర" అనే సూక్తులకు నేడు విలువ కనబడదు. విలువల పునరుద్ధీపనం ఎంతో అవసరం అని గుర్తించుట మంచిది.

శ్రీపాదలక్ష్మీనారాయణమూర్తి

మళ్లీ ప్రత్యేక తెలంగాణా ఆందోళన

అయ్యా, ఈ మధ్య కొందరు చెందాలను చెంపేసుకుని మళ్ళీ ప్రత్యేక తెలంగాణా ఆందోళన దాకా ఉరుకుతున్నారని పేపర్లలో చదివి ఆశ్చర్యపోయాం.

గతంలో కొందరు రెడ్లు పరస్పరం కలహించుకొని రాష్ట్రాన్ని ఆందోళన పేరఅంధకారంలోకి తోసారేగు అసలే విద్యా విషయంగా వెనుకబడిన తెలంగాణా ప్రాంతాన్ని కనీసంఒక యాభై సంవత్సరాలు వెనక్కి నెట్టేశారు

మరి మళ్ళీ ఏం సాధిద్దామని లేక ఏ రెడ్డి గారైనా నిరుద్యోగిగా ఉన్నారా? కాకతీయం కాలంలో తమకు అధికారం కట్టబెట్టలేదనే కోపంతో ప్రతాపరుద్రుని ఏకాకిని చేసి కాకతీయ సామ్రాజ్య పతనానికి కారకులయ్యారు రెడ్లు. ఇప్పుడు వీరి అధికార దాహం దురభిమానం. ఏ విపరీతానికి దారి తీస్తాయో చూడాలి

ఏస్ పాపయ్యశాస్త్రి, హాస్పిటల్‌రోడ్ పెద్దాపురం తూ॥గో॥జిల్లా.

క్రిసాన్ కార్డులు

అయ్యా, ఆంధ్రప్రదేశ్ రైతాంగం నకు కానుకగా ప్రవేశపెట్టిన "క్రిసాన్ కార్డులు" ఉపయోగంకావు. 1 ఎకరము నకు 500 రూ॥లు చొప్పున రైతులకు వెంటనే బ్యాంక్ ద్వారా తీసుకొనేసౌకర్యాలు కల్పించితే ఎంతో బాగుంటుంది

ఈ సూచనను వెంటనే ఆచరణలోకి తీసుకొని రావాలి.

పెన్నెళ్ళ శ్రీనివాసవర్మ, పెన్నెళ్ళ సత్యనీలారామరాజు, "ఆర్. యం. సి. కాలనీ" కాకినాడ - 533003 (తూ॥గో॥).

ఆదిశంకరుడు వేద భాష్యం వ్రాసినాడా ?

అయ్యా ! ఆంధ్ర పత్రిక (డిసెంబరు 9, 1988) సంచికలో శ్రీనీలం రాజు లక్ష్మీప్రసాద్‌గారు "వేద వాఙ్మయ" అనే వ్యాసంలో (అది) శంకరుడు వేదభాష్యం వ్రాసినాడని గౌరాంగుడు (శ్రీకృష్ణ చైతన్యుడు) అన్నట్లు ఒక వాక్యం ఇచ్చిరి.

ఆదిశంకరుడు, ప్రస్థానత్రయానికి అంటే బ్రహ్మసూత్ర, ఉపనిషత్తులు, భగవద్గీతకు, భాష్యాలు వ్రాసినాడు కాని వేదానికి భాష్యం వ్రాసినట్లు నాచిన్న నుట్టుకు తెలియదు త్రిమతాచార్యులలో మధ్యుడు మాత్రం తుర్వేదంలోనికాన్ని సూత్రాలకు భాష్యం వ్రాసినాడు అది శంకరుని వేదభాష్య వివరాలను శ్రీ లక్ష్మీప్రసాదుగారు అయినా, తెలిసిన ఇతరులయినా వివరిస్తారా ?

సర్దేశాయి తిరుమలరావు 14,150 కమలానగరు అనంతపురం-515001



33 "అయితే ఇంతకీ ఏవంటాడు యమునని చదివించవంటాడు. అంతేనా?"

"చదువులు మాటలలో వున్నాయా మాధవా?"

"ఆదంతా నాకు తెలియదు, మన యమున చదువు మానకూడదు. అయినా ఇప్పుడు చదువుకునే వాళ్ళంతా లక్షాధికార్లు, కోటీశ్వరులేనమ్మా! సామాన్యుడు చదవడం లేదా?

అసలు యమున డాక్టరయితే మరో డాక్టర్ సైకో కట్నం లేకుండా తన్ను శుద్ధుణని మరీ చేసుకుంటాడు."

"అయితే ఇప్పుడు యమునని డాక్టర్ని చెయ్యమంటావ్, అంతేగా?" నవ్వింది దుర్గ.

"అదిగో! అలా నవ్వకండి. అన్నీ వున్న బ్రతికే అంత బికారిగా మాట్లాడితే నా అన్నదాన్ను లేక. కుల గోత్రాలేమిటో తెలియక, ఎవరో దయతో పెట్టే గుప్పెడు మెతుకులతో బతుకునీడ్చుకొస్తున్న నేనేమనుకోవాలి!" గద్గద స్వరంతో అన్నాడు మాధవ్.

అతని మనస్సులోని బాధని అర్థం చేసుకున్న దుర్గ హృదయం ద్రవించి పోయింది.

"మాధవా! అలా ఎప్పుడూ అనుకోవద్దురా! అర్థికంగా నీకు సహాయం చెయ్యలేని నిస్సహాయురాలం అయినా ప్రేమాభిమానాలను పంచివ్వగలంరా!

నువ్వూ నా బిడ్డలతోపాటు పెరిగావ్! మాలో నీ వాళ్ళని చూసుకున్నావ్! నీకానికి నువ్వూ మా బిడ్డవేనా! రేపు పెళ్ళి పేరంటం మేము కాదూ చేసేదీ తడి కళ్ళతో నవ్వుతూ అంది.

బొంగిపోయాడు మాధవ్.

"అది చాలమ్మా నాకు! నిజంగా అనాడు హాస్టాడు నాకి ఆశ్రయం ఇవ్వకపోతే ఎప్పుడో ఈ మట్టిలో కలిసిపోయే వాణ్ని" మనస్ఫూర్తిగా అన్నాడు.

"ఇంతకీ నా చదువు సంగతేం చేశారు?" గొముగా అంది యమున. దుర్గ ఏదో అనబోయేముందుగా రామ్మూర్తి వచ్చాడు.

అతని మొహం వెలిగిపోతోంది.

కండువా కుర్చీమీద వేసి, తడి జైర్లో కూలబడ్డాడు.

"ఏవిటండీ! ప్రెసిడెంటుగాడు ఎందుకు రమ్మన్నాడు? కొంపతీసి కల్లు కాంటాక్టు పట్లేదు కదా?" ఆతృతగా అడిగింది దుర్గ.

"ఉహూ! అంతేకాదు. ఎన్నాళ్ళున్నా తనకేం అభ్యంతరం లేదన్నాడు. ప్రస్తుతం తనుంటున్న ఇంటినే మీద చేస్తాట్ట" అన్నాడు రామ్మూర్తి.

దుర్గ మొహంలో రిలీఫ్ కనిపించింది.

ఏళ్ళ తరబడే నామ మాత్రపు అద్దె ఇస్తూ స్వంత ఇంటిలా వాడుకుంటున్న ఆ ఇంటిని ఎప్పుడు వదిలిపోవాలో అందరికీ బెంగగానే వుంది, అయితే వెళ్ళక్కర్లేదన్నమాట వినగానే కొండెక్కినంత ఆనందం కలిగింది అందరికీ.

"అది చెప్పడానికేనా పిల్చాడు?" కుతూహలంగా అడిగింది దుర్గ.

"ఉహూ!"

"మరి?"

"యమునకో సంబంధం చెప్పడానికి."

"ఏవిటీ?" తృళ్ళిపడింది దుర్గ.

"అవును దుర్గా! ప్రెసిడెంటు వ్వేహీయని కొడుకు ఒకతనున్నాట్ట. ఏల్లయైనా సీలో పనిచేస్తున్నాడు. ఆ మధ్య మన యమున ప్రెసిడెంటుగారింటి కెళ్ళినప్పుడు అతగాడు అక్కడున్నాట్ట, మనమ్మాయి అతనికి దాగా నచ్చిందిట, పరిణతే ఈ సిలుపు" క్లుప్తంగా చెప్పాడు రామ్మూర్తి

దుర్గ మొహం వెలిగిపోయింది.

"చూశారమ్మా! నేను చెప్పలేదూ, మన యమునని ఎవరైనా సరే కోరి మరీ చేసుకుంటాడని" అన్నాడు మాధవ్.

"అయితే అతన్ని రమ్మన్నారా నాన్నా?" ఆదుర్దాగా అడిగాడు సుందరం.

"అ! రేపు దశమి శుక్రవారం పంచిదట! ఆయనే తీసుకొస్తానన్నాడు."

"మనం ఓసారి వెళ్ళి చెప్పకపోతే ఏం బావుంటుందండీ!" అంది దుర్గ అప్పుడే వెళ్ళి అన్నంత హడావిడి పడిపోతూ.

"అదేం అక్కర్లేదన్నాడు ప్రెసిడెంటుగాడు."

"అయితే ఇంక యమున వెళ్ళి కూడురయి పోయిందన్న మాట!" అల్లరిగా అన్నాడు మాధవ్.

చురుగ్గా చూసింది యమున.

ఆమెకి చదువు మీదున్న ఇంట్రస్ట్ పెళ్ళి మీద లేదు. కాని అప్పుడు తన చదువు గురించి ఎత్తడానికి మాత్రం ధైర్యం చాల్లేదు.

మరి కాస్సేపు కూర్చుని వెళ్ళిపోయాడు మాధవ్.

* * *

శుక్రవారం వచ్చింది.

యమునని చూడ్డానికి పెళ్ళివారూ వచ్చారు.

మామూలు మ్యూదలన్నీ ముగిశాయి.

దుర్గ యమునని తీసుకొచ్చి పరిచయం చేసింది.

"నీ పేరేవిటమ్మా?" తెలిసినా అడిగింది వచ్చిన తల్లి. యమున చెప్పింది.

"పాటలొచ్చా?"

"ఉహుం!"

"ఏవిటీ సినిమాలు చూడవా?" కినుక్కున నవ్వుతూ అంది ఆడబడుచు,

యమున మాట్లాడలేదు.

అయినా అదబడుచు ఏదేదో మాట్లాడేస్తోంది,

ఆమెకి దాదాపు ఇరవయ్యేళ్ళుంటాయి.

మనిషి ఓ మాదిరిగా వున్న మాటలు, చేతలూ వెకిలిగా వున్నాయి.

"పెళ్ళికొడుకు బానే వున్నాడు" అనుకుని తృప్తిపడ్డాడు రామ్మూర్తి, దుర్గ.

"పిల్ల మాకు నచ్చింది" అప్పటి కప్పుడే చెప్పేశాడు పడుడి తండ్రి.

రామ్మూర్తి మొహం వెలిగిపోయింది. మళ్ళీ కట్నకానుకలు గుర్తుకురాగానే నీరసం వచ్చింది.

అది గ్రహించిన ప్రెసిడెంటు—

"కట్నం పెద్దగా ఇవ్వక్కర్లేదు మాస్టారూ" అన్నాడు నవ్వుతూ,

"పెద్దగా కాదు, అసలు కట్నం అక్కర్లేదు" అన్నాడు పడుని తండ్రి.

ఆశ్చర్యంగా చూశారంతా.

"మరి కానుకలు..." అనుమానంగా అంది దుర్గ. కానుకల దూకిణా తీసుకుంటూరని ఆవిడ వూహ.

"అది మీ ఇష్టం. లాంఛనాలు జరపకపోయినా అడగం. పెళ్ళికి మెతుకులు పెట్టి పంపినా నోరెత్తం" నవ్వింది అత్తగారు.

ఈసారి మూర్ఛ వచ్చినంత పనయింది, పడుపు తల్లిదండ్రులకి.

"దాలా సంతోషం బావగారూ! మీద వద్దన్నా మాకున్నంతలో మేం పెట్టకుండా వుండం" తృప్తిగా అన్నాడు రామ్మూర్తి.

"మరో విషయం."

"చెప్పండి."

"మా అమ్మాయి సరళని చూశాడుగా... ఒకే అమ్మాయి. పని పాటలు బాగనవుతు. ఆడప

విశ్వదర్శనం

పదవే పరిమార్థం

ఎట్టకేలకు పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడింది. పదకొండు న్నర సంవత్సరాలపాటు సైనిక పాలన సాగిన అనంతరం ఈ పరిణామం రావడం ముదావహమే. కొత్త ప్రధాన్య ఆంతరంగిక విధానాలు ఎలా వున్నప్పటికీ, విదేశాంగ విధానం మాత్రం మారే సూచనలు కనిపించడం లేదు. పాక్ అధ్యక్ష పదవికి ఇద్దరు అభ్యర్థుల మధ్య ప్రధానంగా పోటీ జరిగింది. తాత్కాలిక అధ్యక్షులైన ఇషాక్ ఖాన్‌ను ప్రధాని శ్రీమతి బెనజీర్ భుట్టో నాయకత్వాన గల పీపుల్స్ పార్టీ బలపరచింది. తీవ్రంగా పోటీ చేసిన ప్రముఖ రాజకీయ నాయకులు నవాజ్ షరీఫ్ నజ్రుల్లాఖాన్ ఓడిపోయారు. ఇషాక్‌ఖాన్‌ను అటు ఇస్లామిక్ డెమొక్రటిక్ ఎలయన్స్ (ఐ.డి.ఎ), ఇటు పీపుల్సుపార్టీ బలపరచాయి. పీపుల్సుపార్టీ ఐ.డి.ఎ ఒకదానిపై ఒకటి కత్తులు దూసుకుంటూనే ఇషాక్‌ఖాన్‌ను బలపరచడం విశేషమే నేరా, ఐ.డి.ఎ ఇషాక్‌ఖాన్ తప్ప గత్యంతరం లేదు. నజ్రుల్లాఖాన్, జనరల్ జియా విధానాలను విమర్శించినవారు కాబట్టి ఐ.డి.ఎ కు పనికాలేదు. ఇక పీపుల్సుపార్టీకి పూర్తి మెజారిటీ రాలేదు కాబట్టి అధికారంలోకి రావడం కష్టం. అందువల్ల తాత్కాలిక అధ్యక్షులైన ఇషాక్‌ఖాన్‌తో అధ్యక్షపదవికి సేరం పెట్టి తాను అధికారంలోకి రావచ్చునని పీపుల్సు పార్టీ నాయకురాలు బెనజీర్ భావించింది. ఇషాక్‌ఖాన్ కూడా అధ్యక్షి పదవిని ఆశిస్తున్నవారు. కాబట్టి ఉభయులకు రాజీ కుదిరింది. నజ్రుల్లా ఖాన్, జియా విధానాలను వ్యతిరేకిస్తున్నప్పటికీ పీపుల్సు పార్టీకి అయన పనికి రాలేదు. బెనజీర్ తన పదవికోసం జియా వ్యతిరేక విధానాన్ని వదులుకుని రాజీ పడిపోయారు. "పదవికోసం మీరు రాజీపడ్డారు"- అని ఐ.డి.ఎ నాయకులు విమర్శిస్తే ఈమెగారికి కోపమొచ్చింది. అమెరికా ఒత్తిడికి లొంగిపోయారంటే కూడా కోపమొచ్చింది. పాక్ నేషనల్ అసెంబ్లీ బెనజీర్ ప్రధాని పదవిని ధ్రువీకరిస్తూ తీర్మానించాక అమె అనర్గళంగా ప్రసంగిస్తూ "నేను రాజీపడేదాన్ని కాను". అని పరిస్థితి బుకాయించారు. ఈమెగారి ధోరణి నచ్చని కారణం గానే నేషనల్ అసెంబ్లీలో ప్రధాని పదవిని ధ్రువీకరించే తీర్మానం ప్రవేశపెట్టడానికి ప్రముఖ నాయకులు వలీఖాన్, నవాబ్‌జాదా నజ్రుల్లాఖాన్, మహమూద్ అలీ కసూరీ హాజరు కాలేదు.

ఇలా పదవుల కోసం రాజీపడిపోయిన అధ్యక్షుడు ఇషాక్‌ఖాన్ ప్రధాని బెనజీర్‌లు ఏదో ఒకరోజు తారని పాక్ ప్రజలు ఆశించడం పండగ. అలాగే వీరిద్దరు నాయకత్వంలో భారత్-పాక్ సంబంధాలు బాగుపడతాయని ఆశించడం వేవలం భ్రమ.

పొరుగింటి పుల్లకూర...

మనదేశంలో యువకులు కరాటే-కుంగ్‌ఫూ, జూడోల వంటి మార్షల్ ఆర్ట్స్ పట్ల ఎంతో మోజు పెంచుకున్నారు సినిమాలు చూసి మోజు పెరిగిపోవడంతో అక్కడివారు కొందరు ఆ విద్యలో శిక్షణగరిపి డబ్బు సంపాదించడం ప్రారంభించారు ఈ యుద్ధ విద్యలు గొప్ప వేనగడంలో సందేహం లేదు మైగా ఏ కష్టమైనా నేర్చుకోవలసిందే అయితే మనదేశంలో వున్న యుద్ధ విద్యలు అనేకం వున్నాయి ఇవి కూడా ఆత్మరక్షణకు ఉపకరించేవే అయితే ఇప్పుడీ ప్రస్తావన దేనికనే ప్రశ్న రావచ్చు ఇరుదల విద్యలన్నవి మనవాడు మోజుపడుతుంటే మనవిద్యంటై ఇతర దేశాలవారు మోజుపడుతున్నారని ఇటీవలే విదేశాల్లో పర్యటించిన ఒక ప్రముఖుడు చెప్పడంతో

ఈయనగారిపేరు రవీంద్రన్ పీడు అఖిలభారత మార్షల్ ఆర్ట్స్ సమాజ్యాక అధ్యక్షుడు అమెరికా, కెనడావంటి పాశ్చాత్యదేశాలలో మూడు నెలలపాటు పర్యటించి వచ్చారు. అక్కడివారు మన దక్షిణాది యుద్ధ విద్యలంటే ఇష్టపడుతున్నారని, శిక్షణ కేంద్రాలు పెట్టమని అడుగుతున్నారని రవీంద్రన్ చెప్పారు. పాశ్చాత్య దేశాలవారికి మన దేశంగురించిగాని, మన సంస్కృతి గురించిగాని ఏమీ తెలియదని, మన మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శించినప్పుడు ముగ్ధులయ్యారని ఇవి ఎంతో ఉన్నత ప్రమాణంలో వున్నవనికూడా మెచ్చుకున్నారని ఆయన తెలిపారు. రచ్చే ఏడాదిలో మళ్ళీ విదేశాలకువెళ్ళి మన యుద్ధ విద్యాశిక్షణ కేంద్రాల స్థాపన విషయంపై అక్కడివారితో వివరంగా చర్చలు జరుపుతానని ఆయన తెలిపారు. "పొరుగింటి పుల్లకూర రుచి" అనే పామెత ఊరికే రాలేదుకదా!

పరాధీన స్వాతంత్ర్యం

దక్షిణాఫ్రికాకు వలసగావున్న నమిబియా స్వతంత్ర దేశమైతే దాని పరిస్థితి ఎలా వుంటుందో అంతర్జాతీయ కార్మికసంస్థ ఒక నివేదికలో వివరించింది. ఈ దేశం భూభాగం చాలా పెద్దది. అది 318,261 చదరపు మైళ్ళ విస్తీర్ణం కలిగివుంది. జనసంఖ్య 15 లక్షలు మాత్రమే. వీరుకూడా నిరక్షరకుక్షులు. అందువల్లనే దక్షిణాఫ్రికా శ్వేతజాతీయులు గత 75 సంవత్సరాలుగా నమిబియా ప్రజలను, సహజ వనరులను, భూమి సంపదను యధేచ్ఛగా దోచుకోగలిగారు. దీన్ని దక్షిణాఫ్రికా పాలకులు అయిదవ రాష్ట్రంగా పరిగణించి పాలించారు. దక్షిణాఫ్రికా రంపెనీలు, ప్లాస్టిక్ కార్బొలేషన్లు అర్థికరంగాన్ని వశపరచుకున్నాయి. వైనికదళాలు ప్రజలను ఎప్పటికప్పుడు అణచివేయడానికి వినియోగించబడ్డాయి. శ్వేతజాతి ప్రభుత్వ బడ్జెట్ పరంగా నమిబియాకు మిగిలిందేమిటంటే అప్పులు ఒకవేళ స్వతంత్ర నమిబియా బడ్జెట్ రూపొందించాలంటే, అది మొత్తం లోటుబడ్జెట్ అవుతుంది. 1979 లగాయతు 1985 వరకు నమిబియా పరిపాలకులు వ్యాపారులుగాణాలు పెద్దమొత్తున సేకరించారు. విదేశాలనుంచి భారీగా డబ్బులు తీసుకున్నారు. ఇప్పుడు ప్రిటోరియా ప్రభుత్వం అప్పులని అధికారం స్థానికులకు అప్పగిస్తే ఖజానాలో పైసా లేకపోగా, అప్పులబాధితా మిగులుతుంది, ఏవైనా పెద్ద వాణిజ్యసంస్థలుంటే అవన్నీ దక్షిణాఫ్రికా శ్వేతజాతీయులవే. కొత్తప్రభుత్వం వచ్చినా సంక్షేమ కార్యక్రమాలనుగాని, ఇతర అభివృద్ధి కార్యక్రమాలనుగాని చేపట్టడానికి చేతిలో గుడ్డి గవ్వకూడా వుండదు. ఈ కార్యక్రమాలు చేపట్టలేని పక్షంలో పెరిగిపోయిన నిరుద్యోగాన్ని రగ్గించడం సాధ్యపడదు. విద్యాగందం లేకపోవడంవల్ల నల్లజాతీయులకు ఇప్పట్లో ఉద్యోగాలిచ్చే సమస్యే లేదు. పాలనా యంత్రాంగంలో చెన్న, పెద్ద అధికారులంతా శ్వేతజాతీయులే. అటు అధికార యంత్రాంగంలోను, ఇటు ఆర్థిక రంగంలోను విస్తరించి వున్న శ్వేతజాతీయులనుంచి నమిబియాకు విముక్తి కలిగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం ప్రారంభమైనట్లు చెప్పుకోవాలి. నమిబియాకు రానున్నది "పరాధీనస్వాతంత్ర్యమే" అని అంటే అతిశయోక్తి కాదేమో!

"కాళీచరణ్" పాటల ప్రదర్శన

కార్తీక్ గౌతమి హీరో హీరోయిన్లుగా పల్లవి సినీ కంబైన్స్ అందిస్తున్న "కాళీచరణ్" చిత్రంలోని పాటలు మొన్న 12 వ తేదీ సాయంత్రం మద్రాసులో ఎంఎం థియేటర్‌లో పత్రికా విలేకరులకు ప్రదర్శించారు ఈ చిత్రంలో మొత్తం అయిదు పాటలున్నాయి

"నా మనిలో నువ్వేనోరి ఏదేదో చేస్తుంటే ఓపలేక ఉన్నానే చిన్నారి పొన్నారి"అంటూ విజయకృష్ణం రాసిన పాటను నాగూర్‌బాబు- సురేష్ పాడగా కార్తీక్-గౌతమిలతో చిత్రీకరించారు

"రాగం భావం గీతం వెంచేనే కోపం ద్వేషం దోషం విడవాలి" అంటూ సూర్యశ్రీ రాసిన పాటను నాగూర్‌బాబు పాడగా కార్తీక్, గౌతమి చరణ్‌రాజ్, మాధురిలతో చిత్రీకరించారు

"నీ గుట్టు తెల్సింది అమ్మమ్మ నీతిశ్యాముడిరింది నాలో చేరి బుంపాటం తీర్చగ కోరివచ్చితిని" అంటూ సూర్యశ్రీ రాసిన గీతాన్ని నాగూర్‌బాబు పాడగా కార్తీక్ గౌతమిలతో చిత్రీకరించారు

"యానుకోరా చూసుకోరా నువ్వు మేడో మానుకోరా! వయసున్న తుర్రాళ్ళే ఎవరయినా చేయారి" అనేపాటని కార్తీక్-ఇంకా ఇద్దరు యువనటులపై చిత్రీకరించారు. సూర్యశ్రీ రాసిన శ్లోకంపాటని బాలసుబ్రహ్మణ్యం-కోరస్ పాడారు.

మరోపాటని కూడా కార్తీక్-గౌతమిలతో చిత్రీకరించారు.

చిత్ర నిర్మాత "దుర్గాప్రసాద్" చిత్రం గురించి చెబుతూ "డిసెంబర్ నెలాఖరున చిత్రాన్ని విడుదల చేయాలనుకొంటున్నాము మా చిత్రంలో యాక్షన్ వుంది ఎమోషనల్ సెంటిమెంట్ వుంది మాస్‌కు కావలసిన అన్నిమసాలాలు వున్నాయి సైట్స్ చాలాబాగున్నాయి క్లయిమాక్స్ చాలారియల్‌గా వుంటుంది" అని చెప్పారు

త్వరలో విడుదల అయ్యే ఈ చిత్రములో కార్తీక్ చరణ్‌రాజ్ గౌతమి మాధురి జయగణేష్ ఎస్ ఎస్ చంద్రన్ చిన్నీ జయంత్ ముఖ్య పాత్రలు ధరించారు శ్రీప్రియ ఓ సింపతీ పాత్రలో నటించింది

మాటలు: సూర్యశ్రీ పాటలు: సూర్యశ్రీ, విజయకృష్ణం సంగీతం : చంద్రబోస్ కెమేరా: కె ఎస్ సెల్వా కూర్పు: దాశరథి, నిర్మాత: దుర్గాప్రసాద్, వి విజయకుమార్ (తంబి) కథ-స్క్రీన్‌ప్లే- దర్శకత్వం : రాజా నాయుడు

— కె. ఉపమాహేశ్వరరావు

శ్రీ విజయకృష్ణా మూవీస్ కొత్త చిత్రం

ప్రజానటుడు కృష్ణ నమర్పణలో ప్రముఖనటి దర్శకురాలు శ్రీమతి విజయనిర్మల దర్శకత్వంలో శ్రీ విజయకృష్ణా మూవీస్‌వారు నిర్మిస్తున్న తాజా భారీ చిత్రం షూటింగ్ డిసెంబర్ 12వతేదీ ఉదయం హైద్రాబాద్ పద్మాలయ స్టూడియోస్‌లో అత్యంత వైభవంగా ప్రారంభం అయింది.

సూపర్‌స్టార్ కృష్ణ ... నరేష్‌తో "ఇన్నాళ్ళు చట్టానికి దొరకని దొంగల్ని చట్టవ్యతిరేకమైన మార్గంలో శిక్షిస్తూ వచ్చాను ఇప్పుడు చట్టబద్ధంగానే అదుర్దార్గుల్ని శిక్షించే అవకాశం నీకు వస్తుంది..." అనగానే నరేష్— తమపదుకుడదిం గుడిలో రాయిలా బంధించి నిరుపేదల జీవితాలలో చెలగాటమాడుతనే రాజకీయ పూడాడుల అంతం చూస్తాను నన్ను ఆశీర్వదించండి..." అంటూ కాళ్ళమీద పడటాన్ని... ముహూర్తంషాట్‌గా మహాభారదర్శకురాలు విజయనిర్మల చిత్రీకరించారు "పోలీస్ స్టేషనింగ్‌కు పెట్టన్ననరేష్...ఎస్ పిగా నటిస్తున్న కృష్ణగారి ఆశీర్వాదం పొందడానికివచ్చే సన్నివేశం ఇది మా విజయకృష్ణా బేనర్‌లో కృష్ణగారు నరేష్‌కలిసి నటిస్తున్న తొలిచిత్రం ఇది ఈ చిత్రములో కృష్ణగారి భార్య వ్యాక్టర్... నేను చేస్తున్నాను. కృష్ణగారు ఎస్. పి నేను డాక్టర్ నరేష్ సరసన ఓ యువ నాయిక నటిస్తుంది, సబ్జెక్ట్ చాలా పెర్ఫెక్టుగా వచ్చింది జనవరి 1 నుండి 20 వరకు తొలి షెడ్యూలు జరుగుతుంది, ఫిబ్రవరిలో జరిగే షెడ్యూలతో నిర్మాణం పూర్తి అవుతుంది అన్నారు ... దర్శకురాలు విజయనిర్మల ముహూర్తం షాట్ అనంతరం పాత్రికేయులతో ముచ్చటిస్తూ ఈ ముహూర్తం షాట్‌కు. త్రిమూర్తి ప్రొడక్షన్స్ అధినేత పి. బాబ్జీ క్లాప్ కొట్టగా కథాబందు టి. సుబ్బరామిరెడ్డి కెమెరా స్విచ్ ఆన్‌చేసారు.

కృష్ణ, విజయనిర్మల, నరేష్ జగ్గయ్య, సత్యనారాయణ సుధాకర్, బ్యాం - కోరస్ పాడారు,

మరోపాటని కూడా కార్తీక్-గౌతమిలతో చిత్రీకరించారు.

చిత్ర నిర్మాత "దుర్గాప్రసాద్" చిత్రం గురించి చెబుతూ "డిసెంబర్ నెలాఖరున చిత్రాన్ని విడుదల చేయాలనుకొంటున్నాము మా చిత్రంలో యాక్షన్ వుంది ఎమోషనల్ సెంటిమెంట్ వుంది మాస్‌కు కావలసిన అన్నిమసాలాలు వున్నాయి సైట్స్ చాలాబాగున్నాయి క్లయిమాక్స్ రియలిస్టిక్‌గా వుంటుంది" అని చెప్పారు

త్వరలో విడుదల అయ్యే ఈ చిత్రములో కార్తీక్ చరణ్‌రాజ్ గౌతమి మాధురి జయగణేష్ ఎస్ ఎస్ చంద్రన్ చిన్నీ జయంత్ ముఖ్య పాత్రలు ధరించారు శ్రీప్రియ ఓ సింపతీ పాత్రలో నటించింది

మాటలు: సూర్యశ్రీ పాటలు: సూర్యశ్రీ, విజయకృష్ణం సంగీతం : చంద్రబోస్ కెమేరా: కె ఎస్ సెల్వా కూర్పు: దాశరథి, నిర్మాత: దుర్గాప్రసాద్, వి విజయకుమార్ (తంబి) కథ-స్క్రీన్‌ప్లే- దర్శకత్వం : రాజా నాయుడు

— కె. ఉపమాహేశ్వరరావు

సినిమా వార్తలు

కోట శ్రీనివాసరావు రంగనాథ్‌లతో నటించు ఈ భారీ చిత్రానికి మాటలు : త్రిపురనేని మహారథి సంగీతం : రాజ్-కోటి కెమెరా: కె ఎస్ సెల్వా కూర్పు: దాశరథి, నిర్మాత: దుర్గాప్రసాద్, వి విజయకుమార్ (తంబి) కథ-స్క్రీన్‌ప్లే- దర్శకత్వం : రాజా నాయుడు

— కె. ఉపమాహేశ్వరరావు

గంటల పంచాంగం

శ్రీ విభవనామ సం. మార్గశిర మాసం. శుక్రవారం, శు. అష్టమి.

1988 వ సం. డిశంబరు 16: శుక్రవారం శు. అష్టమి రా. 10-11 పూర్వాభాద్ర: ప. 3-30 వర్జ్యం: రా. 12-35మొ॥ 2-6 వరకు

1988 వ సం॥ డిశంబరు 17. శనివారం. శు. నవమి రా. 8.13 ఉత్తరాభాద్ర ప. 2.13 వర్జ్యం: రా. 1-34 మొదలు 3.5 వరకు

దినఫలం

మేషం: చేసిన వ్యాపారం లాభదాయకంకాక యిబ్బంది పడుతారు. వృత్తియందు వికాసం, అయినా లుంటుంది, ప్రయాణ సమీపానగాని ఏమైనా పోగొట్టుకోవచ్చు.

వృషభం: ఉత్తమ స్నేహం: తద్వారా కార్యానుకూలత, రాజకీయాలందు మేలు, సభామర్యాద, అప్పులుంటే యత్నిస్తే వసూలే, గ్రహాలబలి.

మిధునం: ఇంటా బయటా గౌరవమున్నా, అన్నివిధాలా మేలున్నా ఏదో విధాన కొంత యిబ్బంది కలుగుతుంది. రాజకీయాలందు మేలే.

కర్కాటకం: అనుకొన్న వ్యవహారం నిర్విఘ్నంగా జరుగుతుంది, మిత్రసహాయమున్నది, బంధువులు అనుకోని రీతి యిబ్బందిచేయుట గమనిస్తారు.

సింహం: ముందు వెనుకలు ఆలోచించక చేసిన వ్యవహారాలు దాదాపుగా ముగుస్తాయి. ఇంట బొంగరవనం జరుగవచ్చు జాగ్రత్త, ఆరోగ్యవృద్ధి.

కన్య: అనుకొన్నవిధంగా సర్వ వ్యవహారాలు సానుకూలంపడుతాయి, రచనా విధానాన మేలున్నది. సభామర్యాద మున్నది, పత్రికారంగాన మేలు.

తుల: చదరకార్యానుకూలత, ఆదాయ వృద్ధి, సభామర్యాద, పంచిణీదారులై తే ఆదాయం. ఉత్తరాల మూలంగా పలు విషయాలు గ్రహిస్తారు.

వృశ్చికం: ఆయినదానికి కాని దానికి వెనుకలాడరాదు. మీవ్యవహారాలు మీరే చెడ్డపాటు చేసుకోవాలి. వృత్తియందు అధిక అనుకూలం, ఆరోగ్యవృద్ధి.

ధనుస్సు: సభాగౌరవం, ఆదాయం పందు వృద్ధి. అప్రయత్నదాయం, ఆశించిన వస్తువేకలగుట అవకాశంగల దినం.

మకరం: వృత్తియందు వృద్ధి, సభామర్యాదయున్నది. అప్రయత్నాదాయం, ఉత్తరాలమూలంగా పలువిషయాలు గ్రహిస్తారు.

కుంభం: మీఉద్యోగమందు అభివృద్ధి చేకూరనున్నది. మీమాటను అధిక గౌరవం చేకూరుతుంది, సభామర్యాద, పత్రికా మర్యాదకు అస్కారం.

మీనం: సభాగౌరవం, పత్రికా గౌరవం, అప్పులు వసూలు, రచనా వ్యాసంగాన మేలు. రాజకీయవ్యవహారమందు అనుకూలత చేకూడుట నిశ్చయం.

[—విద్వాన్‌కోట సత్యనారాయణశాస్త్రి

పోరాగంటి పుల్లకూర...

మనదేశంలో యువకులు కరాటే-కుంగ్‌ఫూ, జూడోల వంటి మార్షల్ ఆర్ట్స్ పట్ల ఎంతో మోజు పెంచుకున్నారు సినిమాలు చూసి మోజు పెరిగిపోవడంతో అక్కడివారు కొందరు ఆ విద్యలో శిక్షణగరిపి డబ్బు సంపాదించడం ప్రారంభించారు ఈ యుద్ధ విద్యలు గొప్ప వేనగడంలో సందేహం లేదు మైగా ఏ కష్టమైనా నేర్చుకోవలసిందే అయితే మనదేశంలో వున్న యుద్ధ విద్యలు అనేకం వున్నాయి ఇవి కూడా ఆత్మరక్షణకు ఉపకరించేవే అయితే ఇప్పుడీ ప్రస్తావన దేనికనే ప్రశ్న రావచ్చు ఇరుదల విద్యలన్నవి మనవాడు మోజుపడుతుంటే మనవిద్యంటై ఇతర దేశాలవారు మోజుపడుతున్నారని ఇటీవలే విదేశాల్లో పర్యటించిన ఒక ప్రముఖుడు చెప్పడంతో

ఈయనగారిపేరు రవీంద్రన్ పీడు అఖిలభారత మార్షల్ ఆర్ట్స్ సమాజ్యాక అధ్యక్షుడు అమెరికా, కెనడావంటి పాశ్చాత్యదేశాలలో మూడు నెలలపాటు పర్యటించి వచ్చారు. అక్కడివారు మన దక్షిణాది యుద్ధ విద్యలంటే ఇష్టపడుతున్నారని, శిక్షణ కేంద్రాలు పెట్టమని అడుగుతున్నారని రవీంద్రన్ చెప్పారు. పాశ్చాత్య దేశాలవారికి మన దేశంగురించిగాని, మన సంస్కృతి గురించిగాని ఏమీ తెలియదని, మన మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శించినప్పుడు ముగ్ధులయ్యారని ఇవి ఎంతో ఉన్నత ప్రమాణంలో వున్నవనికూడా మెచ్చుకున్నారని ఆయన తెలిపారు. రచ్చే ఏడాదిలో మళ్ళీ విదేశాలకువెళ్ళి మన యుద్ధ విద్యాశిక్షణ కేంద్రాల స్థాపన విషయంపై అక్కడివారితో వివరంగా చర్చలు జరుపుతానని ఆయన తెలిపారు. "పొరుగింటి పుల్లకూర రుచి" అనే పామెత ఊరికే రాలేదుకదా!

పరాధీన స్వాతంత్ర్యం

దక్షిణాఫ్రికాకు వలసగావున్న నమిబియా స్వతంత్ర దేశమైతే దాని పరిస్థితి ఎలా వుంటుందో అంతర్జాతీయ కార్మికసంస్థ ఒక నివేదికలో వివరించింది. ఈ దేశం భూభాగం చాలా పెద్దది. అది 318,261 చదరపు మైళ్ళ విస్తీర్ణం కలిగివుంది. జనసంఖ్య 15 లక్షలు మాత్రమే. వీరుకూడా నిరక్షరకుక్షులు. అందువల్లనే దక్షిణాఫ్రికా శ్వేతజాతీయులు గత 75 సంవత్సరాలుగా నమిబియా ప్రజలను, సహజ వనరులను, భూమి సంపదను యధేచ్ఛగా దోచుకోగలిగారు. దీన్ని దక్షిణాఫ్రికా పాలకులు అయిదవ రాష్ట్రంగా పరిగణించి పాలించారు. దక్షిణాఫ్రికా రంపెనీలు, ప్లాస్టిక్ కార్బొలేషన్లు అర్థికరంగాన్ని వశపరచుకున్నాయి. వైనికదళాలు ప్రజలను ఎప్పటికప్పుడు అణచివేయడానికి వినియోగించబడ్డాయి. శ్వేతజాతి ప్రభుత్వ బడ్జెట్ పరంగా నమిబియాకు మిగిలిందేమిటంటే అప్పులు ఒకవేళ స్వతంత్ర నమిబియా బడ్జెట్ రూపొందించాలంటే, అది మొత్తం లోటుబడ్జెట్ అవుతుంది. 1979 లగాయతు 1985 వరకు నమిబియా పరిపాలకులు వ్యాపారులుగాణాలు పెద్దమొత్తున సేకరించారు. విదేశాలనుంచి భారీగా డబ్బులు తీసుకున్నారు. ఇప్పుడు ప్రిటోరియా ప్రభుత్వం అప్పులని అధికారం స్థానికులకు అప్పగిస్తే ఖజానాలో పైసా లేకపోగా, అప్పులబాధితా మిగులుతుంది, ఏవైనా పెద్ద వాణిజ్యసంస్థలుంటే అవన్నీ దక్షిణాఫ్రికా శ్వేతజాతీయులవే. కొత్తప్రభుత్వం వచ్చినా సంక్షేమ కార్యక్రమాలనుగాని, ఇతర అభివృద్ధి కార్యక్రమాలనుగాని చేపట్టడానికి చేతిలో గుడ్డి గవ్వకూడా వుండదు. ఈ కార్యక్రమాలు చేపట్టలేని పక్షంలో పెరిగిపోయిన నిరుద్యోగాన్ని రగ్గించడం సాధ్యపడదు. విద్యాగందం లేకపోవడంవల్ల నల్లజాతీయులకు ఇప్పట్లో ఉద్యోగాలిచ్చే సమస్యే లేదు. పాలనా యంత్రాంగంలో చెన్న, పెద్ద అధికారులంతా శ్వేతజాతీయులే. అటు అధికార యంత్రాంగంలోను, ఇటు అర్థిక రంగంలోను విస్తరించి వున్న శ్వేతజాతీయులనుంచి నమిబియాకు విముక్తి కలిగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం ప్రారంభమైనట్లు చెప్పుకోవాలి. నమిబియాకు రానున్నది "పరాధీనస్వాతంత్ర్యమే" అని అంటే అతిశయోక్తి కాదేమో!



ఆంధ్రపత్రిక

ప్రశ్న:- నాకు రెండుసంవత్సరాల క్రితం పెళ్ళి అంది మావాడు నన్ను చిత్రహింసలుపెడుతున్నాడు నేను విడాకులు తీసుకోవాలను కుంటున్నాను మీ సలహా ఏమిటి?

అవురం పద్మావతి
మొయినాబాద్ మండల్ చిట్కూడు

జ:- దర్జాగా హింస పెడితే ఆ హింస వల్ల కాపురం సాధ్యం కాకపోతే ఆ కారణంతో కోర్టులో విడాకుల కేసు దాఖలు చేసుకోవచ్చు బతే భర్త పెట్టే హింసలు కోర్టులో రుజువు చేసుకోవాలి.

ప్ర:- నేను నిటీ బస్సులో సూపర్ వైజర్‌గా పనిచేసాను ఆ బస్సును ప్రభుత్వం జాతీయం చేసాడు కాని నాకింకా తిరిగి ఉద్యోగం ఇవ్వలేదు, నేనేం చెయ్యాలి?

సూరిసెట్టి మురళీకృష్ణ, తెలగపాలెం, పొన్నూరు

జ: ఆర్టీసీ అధికారులు రూల్ ప్రకారం బస్సురూట్ జాతీయం చేసాక అందర్నీ ఉద్యోగంలోకి తీసుకోవాలి అనేనిబంధన ఉంటే మీకుత్వరలో ఆ ఉద్యోగం రాగలదు లేకపోతే మీవరపతి ఉపయోగించుకొని అధికారులను పేరుకొని ఉద్యోగం సంపాదించుకోవాలి

ప్ర: వీలునామా ఏమి వ్రాయకుండా భర్త చనిపోతే అమెపేర్న ఉన్న ఆస్తి కొడుకులకూ కూతుళ్ళకూ చెందుతుందా లేక కూతుళ్ళకు మాత్రమే చెందుతుందా?

చెరుకూరి నారాయణ, కైకలూర్

జ: తల్లిదండ్రుల ఆస్తి భర్తవల్ల సంక్రమించిందా? లేదా అమె స్వంత ఆస్తా అన్న సంగతి వివరించాలి భర్త ఆస్తి తల్లి అనుభవిస్తూంటే ఆ ఆస్తి వీలునామా లేకపోయినా అందరికీ లభిస్తుంది లేక అది పూర్తిగా స్త్రీధనమైతే కూతుళ్ళకు వారా లభిస్తుంది

ప్ర: భార్యతోపాటు ఇద్దరుకొడుకులున్న వ్యక్తి రెండో వివాహం చేసుకున్నాడు మొదటి భార్యకు ఆ రెండవ వివాహం ఇష్టంలేదు బతే ఆ వ్యక్తి రెండో భార్యను ఎలుకోవడంలేదు ఈ పరిస్థితుల్లో రెండో భార్య గతేమిటి?

కృష్ణారెడ్డి యస్ అనంతపూర్

జ: మొదటిభార్య ఉండగా రెండో భార్యను చేసుకోవడం చట్టరీత్యానేరం అయిన నవర్నమెంటు ఉద్యోగి బతే ఉద్యోగానికి కూడా ముప్పు రాగలదు అందరిముందూ పెళ్ళిచేసుకున్నా తాను పెళ్ళి చేసుకోలేదని అతను వాదిస్తే ఏదో బలవంతపరిస్థితుల్లో అతను రెండో వివాహం చేసుకున్నట్లు కనిపిస్తుంది ఇటువంటి విషయాల్లో సెద్దల మందు ఈ సమస్య పరిష్కారం చేసుకోవడం మంచిది కోర్టుకెళ్ళితే పెళ్ళి చేసుకున్న వారికి ఇబ్బందులు కలగవచ్చు

— పోతుకూచి సాంబశివరావు

ఆంధ్రపత్రిక

వ్యాఖ్యానపోటీ

ఆంధ్రపత్రిక 1988 విశిష్ట వ్యక్తి ?

1988 అయిపోతోంది! ఈ సంవత్సరంలో ఎవరో! నిశేషాలు జరిగాయి!
విశేషాలు అంటే వ్యక్తులే అంటారు కొందరు! కొందరు వ్యక్తులు చరిత్రలో గతిని మార్చగలరనికి సాక్ష్యాలు ఉంది!
భారత దేశంలో జేరాడు ఈ భూగోళం మీద ఉండే ఇతర దేశాలలో మా కొందరిపేర్లు విశేషంగా వార్తలలో వినవడుతూ ఉంటాయి!
ఈ కొందరిలో ఎవరో ఒక వ్యక్తి మీ దృష్టిలో తక్కిన వారి కన్నా ఎదో ఒక విధంగా "1988 విశిష్ట వ్యక్తి"గా ఎన్నిక అవడానికి అర్హులు అయి ఉండాలి! అలాగ ఎవరయినా ఉంటే ఆ వ్యక్తి ఎవరు? (మగ అయినా సరే! ఆడ అయినా సరే!)
ఆ వ్యక్తి "1988 విశిష్ట వ్యక్తి" కావడానికి అర్హులు అయితే దానికి కారణాలు ఏమిటి?
600 అక్షరాలకి మించకుండా మీకు ఫలానా వ్యక్తిని ఎందుకు "1988 విశిష్ట వ్యక్తి"గా ఎన్నుకున్నారో తెలుపుతూ ఈ ప్రకటన కింద ఉన్న కూపన్‌ని జతపరచి సంపాదకులు,
ఆంధ్ర పత్రిక, గాంధీనగరం, విజయవాడ - 5200038 1988 డిసెంబరు 31 లోగా పంపించ వలసిందిగా కోరుతున్నాము! మిత్రులు ఆరు వ్యాసాలకి ఈ కింది విధంగా బహుమతులు ఇస్తాము.

★ మొదటి బహుమతి రు. 100/-
★ రెండవ బహుమతి రు. 75/-
★ మూడవ బహుమతి రు. 50/-
★ మూడు ప్రత్యేక బహుమతులు రు. 25/- చొప్పున

రచనలు పూర్తిగా తెలుగు లిపిలో, సరాళ లేదా బాల్ పెన్‌తో రాగలిగినంత ఒక పన్నెండు రాసి ఉండాలి. కూపన్‌లను విధిగా జతచేసి పంపాలి. కూపన్‌లు లేని రచనలను పరిశీలించడం జరగదు. రచనలు పత్రికా పరిస్థితులలో సూ పెట్టి పంపబడవు కాబట్టి, తిరుగు టపా జత చేయవలసిన అవసరం లేదు. వ్యాసం వ్రాత ప్రతి మీద రాసిన వారి పేరు, పూర్తి చిరునామా స్పష్టంగా రాయాలి. కవరు పై భాగంలో "1988 విశిష్ట వ్యక్తి" అని స్పష్టంగా రాయాలి.

"1988 విశిష్ట వ్యక్తి" ఫలితాలను జనవరి 15, 1989 లోగా ప్రచురించేందుకు ప్రయత్నిస్తాము. బహుమతుల నిర్ణయంలో సంపాదకులదే తుది తీర్పు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు వంత మాత్రమూ తావు లేదని గమనించ కోరుతున్నాము. --సం

గడువు తేది: 31-12-1988

కూపన్

"1988 విశిష్ట వ్యక్తి"

విశిష్ట వ్యక్తి పేరు: .....
సంపుతున్నవారి పేరు: .....
పూర్తి చిరునామా: .....
.....
.....

ఆంధ్రపత్రిక దినపత్రిక

విప్లవ భారతం

మార్క్సిస్టులశ్రీరంగనీతులు

నీయకెన్నో దోచిస్తాం అనినీతిని బండిస్తాంమా రక్షణ మెందరో మూరి పగలగొట్టేస్తాం-ఇలాచెప్పుంది ప్రజాస్వామ్యవాదులని గొప్పలు చెప్పుకొనే సి.పి.ఐ(ఎం) వారి తీరు. ఓపోటలో ప్రెస్‌నిబ్బులు నిరసించారు, రాజీవ్‌గాంధీ తంపెట్టిన పదునవక్షం బిల్లును బండించారు. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్ళు వేస్తున్నారని నలుగురితోపాటు గాపుకేకలు పెట్టిన మార్క్సిస్టులు పశ్చిమ బెంగాలులో పత్రికలు రాసినవాడినుకోపడం ఆశ్చర్యం కలిగించే విషయం.

తాపే నీతిమంతులమని మార్క్సిస్టులు అనుకుంటారు. ఎవరైనా దోషాలను ఎంచితే పూనకం వచ్చినట్లు వారిపై విరుచుకుపడతారు. విమర్శలను అరికించుకోవడం ఇంకా చేతకానట్లుంది. గతంలో ఒకసారి ఆనంద బజార్ పత్రిక ప్రాతలను ఆగ్రహించి 51 రోజులు మూతపడేట్లు చేశారు. కోర్టులో ఆనందబజార్ పత్రిక యాజమాన్యమే నెగ్గింది, అయినా మార్క్సిస్టులు గతం నుండి గుణపాఠాలు నేర్చుకున్నట్లు లేదు.

ఇటీవల వారి దృష్టి "ఉత్తర బంగ సంబాద్" దిన పత్రికపై పడింది. కారణం ఒకటే

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటిపారుదల శాఖచే ఆమోదింపబడిన భూసంపాదన ఎఱుసాయిదా మరియు ప్రకటన

ప్రభుత్వ ఉత్తర్వు
ఆర్.టి. నంబరు: 656
తేది: 25-11-88

ప్రభుత్వ మెమో నెంబరు :
1234-TGP-II (1)/88.1
తేది : 25-11-88

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన మహబూబ్‌నగర్ జిల్లా నర్వ మండలం చింతరెడ్డిపల్లి గ్రామములో వున్నభూమి ప్రజాహిత కార్యాలకు అంటే ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో నీటిమునకనిమిత్తం అవసరమైనట్లు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923, భూసేకరణ (సవరణచట్టం) 1923లో 38వ చట్టం ద్వారాను సవరించిన విధంగా ఉండే 1894 భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు(1)వ ఉప విభాగంలోని నిబంధనల మేరకు అవసరం గురించి అందుకు సంబంధించిన వారందరికి ఎడక నిమిత్తం ఇందు మూలముగా నోటీసు ఇవ్వడమయ్యింది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, చట్టంలోని 4వ విభాగపు (2వ) ఉప విభాగంద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు, భూసంపాదన శాఖ, ప్రియదర్శిని, జూరాల ప్రాజెక్టు, గద్వాలకు ఆయన నిర్బంధికి పనివారికిఇందు మూలముగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 17వ విభాగపు(4)వ ఉప విభాగం క్రింద ఈ విషయంలో సత్వరమే చర్య తీసుకోవలసిన అవసరం వున్న దృష్ట్యా, ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 5.ఎ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలంగా ఆదేశిస్తున్నారు.

నెం. డి/403/89

షెడ్యూలు

జిల్లా : మహబూబ్‌నగర్ మండలం : నర్వ గ్రామం : చింతారెడ్డిపల్లి

సర్వే నెం.	భూమి విస్తీర్ణము	పట్టాదారు, స్వంతదారు లేదా అక్రమణదారుపేరు	భూసేకరణ విస్తీర్ణము	విశేషాంశములు
1	2	3	4	5
32	ఖుష్కి పట్టా	వ. శ్రీ రాఘవేంద్ర స్వామి అ. యంకటన్న తండ్రి హన్మయ్య	4.35	
33	,, ,,	వ. శ్రీ రాఘవేంద్రస్వామి అ. కృష్ణయ్య తండ్రి లక్ష్మయ్య	7.18	జిల్లా ప్రజా పరిషత్ రోడ్డు
34	,, ,,	వ. రాఘవర్క్ జోషి అ. కృష్ణయ్య తండ్రి లక్ష్మయ్య కౌలుదారు హన్మంతు తండ్రి సాయన్న	6-18	-డిటో-
35	,, ,,	వ. రాఘవేంద్ర స్వామి అ. 1) హన్మంతు తండ్రి హన్మన్న 2) సవారన్న తండ్రి నాగప్ప 3) యంకన్న తండ్రి నాగప్ప	10-22	
43	,, ,,	వ. శ్రీ రాఘవేంద్ర స్వామి అ. 1) ఆశిరెడ్డి 2) కృష్ణారెడ్డి 3) భగవంతరెడ్డి కౌలుదారు పాపిరెడ్డి తండ్రి హన్మరెడ్డి	14.20	ఆయిల్ ఇంజన్‌తో పైపులైను కృష్ణానదినుండి ఎత్తిపోతల ద్వారా నీటి పారకము
44	,, ,,	వ. శ్రీ రాఘవేంద్రస్వామి అ. 1) కృష్ణారెడ్డి 2)భగవంత్ రెడ్డి 3) ఆశిరెడ్డి కౌలుదారు 1) పాపిరెడ్డి తండ్రి హన్మరెడ్డి	3-03	పైప్ లైను కృష్ణానది నుండి ఎత్తిపోతలద్వారా నీటిపారకము
45	,, ,,	వ. శ్రీ రాఘవేంద్రస్వామి అ. 1) ఆశన్న తండ్రి అయ్యప్ప 2) పాయిరెడ్డి తండ్రి అయ్యప్ప 3) హన్మంతు తండ్రి అయ్యప్ప	9.25	
46	,, ,,	వ. శ్రీ రాఘవేంద్రస్వామి అ. 1) నాగప్ప 2) లక్ష్మయ్య తండ్రి నాగిరెడ్డి	2-20	
47	,, ,,	వ. శ్రీ రాఘవేంద్రస్వామి అ. 1) యంకన్న 2) సవారన్న 3) హన్మంతు	2.20	
48	,, ,,	వ. శ్రీ రాఘవేంద్రస్వామి అ. లక్ష్మారెడ్డి త. హన్మంతు	11.14	
49	,, ,,	వ. రాఘవేంద్రస్వామి అ. 1) సవారప్ప తండ్రి లక్ష్మయ్య 2) యంకన్న 3) హన్మయ్య 4) ఆశన్న	13-29	పైపులైను కృష్ణానది నుండి ఎత్తిపోతలద్వారా నీటి పారకము
52	,, ,,	వ. శ్రీ రాఘవేంద్రస్వామి అ. హన్మంతు తండ్రి బుడ్డన్న	4-29	
54	,, ,,	వ. శ్రీ రాఘవేంద్రస్వామి అ. పెద్ద యంకటన్న, మూగి అనంతమ్మ	10.14	
55	,, ,,	శ్రీ రాఘవేంద్రస్వామి అ. చిన్న లక్ష్మన్న 2) కిష్టన్న తండ్రి తిప్పయ్య 3) సవారన్న తండ్రి నడ్డెన్న 4) గోకరయ్య తండ్రి నడ్డెన్న	5.32	
56	,, ,,	వ. శ్రీ రాఘవేంద్రస్వామి 1. బుడ్డన్నతండ్రి యంకటన్న 2. పెద్ద హన్మంతు తండ్రి యంకటన్న.	2.39	
57	,, ,,	వ. శ్రీ రాఘవేంద్రస్వామి అ. 1) యల్లప్ప, 2) లక్ష్మయ్య	7.04	
58	,, ,,	వ. శ్రీ రాఘవేంద్రస్వామి అ. బాలప్ప తండ్రి చంద్రయ్య	5-08	
59	,, ,,	వ. శ్రీ రాఘవేంద్రస్వామి అ. లచ్చప్ప, ఎల్లయ్య	12.04	జిల్లా ప్రజా పరిషత్ రోడ్డు
61	,, ,,	వ. శ్రీ రాఘవేంద్రస్వామి అ. చిన్నలచ్చప్పతండ్రినర్సన్న	3.23	జిల్లా ప్రజా పరిషత్ రోడ్డు
62	,, ,,	అమ్మక్క, భర్త ఎల్లప్ప	3-23	జిల్లా ప్రజా
63	,, ,,	వ. శ్రీ రాఘవేంద్రస్వామి అ. 1. పెద్ద తిప్పన్న తండ్రి రామయ్య 2. చిన్న తిప్పన్న తండ్రి రామయ్య 3. తిమ్మప్ప తండ్రి రామయ్య	12-27	పరిషత్ రోడ్డు ఒక ధాని ఒక్కవైపు రాతి గోడయుక్తంగా జిల్లా ప్రజా పరిషత్ రోడ్డు
66	,, ,,	వ. శ్రీ రాఘవేంద్రస్వామి అ. రంగన్న తండ్రి తిమ్మన్న	2-29	ఒక ధాని
		మొత్తం	157-06	

ప్రత్యేక ఉపకలెక్టర్ భూసేకరణ, పి.జె.పి. గద్వాల్ — ప్రత్యేకకలెక్టరు శ్రీశైలం మరియు నాగార్జునసాగర్ ప్రాజెక్టు, కర్నూలు — ప్రభుత్వకార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము హైదరాబాదు

తెలుగు నమూనాలో: Ro. No. 17-147/MNR/AdI/C1/88

గ్యారిసన్ ఇంజనీర్ (సౌత్)
మడ్‌ఫోర్ట్, సికిందరాబాద్-3

సికిందరాబాదు వద్ద ఇ.జి. (ఎస్) నందు ఏ.జి.ఇ బి/ఆర్ (ఎస్) భారి క్రింపడున్న వివాహరం వసతి భవనాలు మన్నం వేయుట / రంగులు వేయుట మరియు పైయింటింగువేయుటకై వంటి స్పీరియాడికల్ సర్వీసులకు టెండర్లు జారీ చేయుటకై తగిన తదుగతిని ఎం.ఇ.ఎస్, సి.పి.డబ్ల్యు.డి పి.డబ్ల్యుడి, రైల్వే జాబితాలోగల కాంట్రాక్టర్ల నుండి దరఖాస్తులు 21-12-1988 నాటికి గారిసన్ ఇంజనీర్ (సౌత్) మడ్‌ఫోర్ట్, సికిందరాబాద్-3 వారిచేకోరబడుచున్నవి. అందనా సరిదు రూ. 4.74 లక్షలు (సం.ఇ.ఎస్ నందు సమోదుకానదని కాంట్రాక్టర్లు తమ దరఖాస్తులతోపాటు ఇంకర డిపాస్టుమెంబులలో సమోదైనట్లు ఉత్తరాల నకళ్లు, క్రొత్త ప్రొఫైల్‌లో ఇటీవలి ఇన్ కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్, తాము ఏ అధికారి క్రింద పనిచేసినారో సదరు అధికారి హోదా, పి జ రాలు తెలుపవలెను. ఇం.ఇ.ఎస్.వద్ద భద్రత దరావత్తు సొమ్ము చేసి కాంట్రాక్టర్లు చెల్లింపజేసిన దరావత్తు సొమ్ము రు. 7150

సినిమా రంజని చదవండి

పయనీర్ వినైల్ టైల్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు
8-2-310-/A/31/A రోడ్ నెం 14
. బంజారా హిల్స్
హైదరాబాద్-500034

నోటీసు

1988 నవంబర్ 12 నాడు జరిగిన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో తీర్మానించిన విధంగా డి. 12-11-1988 నుండి 3 ఏండ్ల పాటు ఏవిధమైన జీతంగాని లేదా పారితోషికంగాని లేకుండా శ్రీ పి.ఎ. సింగారవేలును కంపెనీకు హోల్‌టైం డైరెక్టర్‌గా నియమించుటకు గాను 1956 కంపెనీల చట్టంలోని సెక్షన్ 269 మరియు ఇతర అనుమతించు విబంధనలక్రింద కేంద్రప్రభుత్వమునకు దరఖాస్తు చేయబడుచున్నదని 1956 కంపెనీల చట్టంలోని సెక్షన్ 640ది. ప్రకారం ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడినది.

బోర్డు ఉత్తర్వుతో
పయనీర్ వినైల్ టైల్స్ లిమిటెడ్,
[సం] కె. సుబ్రహ్మణ్యం
డైరెక్టర్

స్థలం: హైదరాబాద్
తేదీ: 13-12-1988

వ్యవసాయ మార్కెట్ కమిటీ, కర్నూలు.

ఆర్.సి.నెం. 1133/C/88
తేది : 8.12.88

టెండరు ప్రకటన

వ్యవసాయ మార్కెట్ కమిటి కర్నూలు యార్డు నందు గల రైతు విశ్రాంతి భవనము కార్యాలయ భవనము నందు మరియు పిచి దీపములు M. V. లాంపులను రిపేరు చేయుటకు, పెడిపోయినవాటిస్థానే క్రొత్తవి అమర్చుటకు మరియు అవసరమైన విద్యుత్ పరికరములు సప్లయి చేయుటకు విద్యుత్ వ్యాపారస్తుల నుండి సీల్డు టెండర్లు తా. 20-12.88న సాయంత్రం 4 గంటల వరకు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రము 4.30 గం.లకు తెరవబడును. వివరముల కొరకు కార్యాలయపు పని వేళల యందు తెలుసుకొనవచ్చును. షెడ్యూల్ లను తే. 16-12.88 నుండి రు. 2/- కార్యాలయము నందు చెల్లించి పొందవచ్చును, టెండరు నందు పాల్గొనువారు రు. 400/-లు బిడ్డర్-ఇన్-దార్టి, వ్యవసాయ మార్కెట్ కమిటి కర్నూలు వారి పేర్న డ్రాఫ్టునుపొంది షెడ్యూల్‌లో పాటు జతపరచి పంపవలసియుండును.

[సం] ఎ. వెంకన్‌గౌడ్
సెక్షన్ గ్రేడ్ కార్యదర్శి
[సం] వి. పుల్లారెడ్డి
చైర్మన్-ఇన్-చార్జి

చక్కెరఫ్యాక్టరీలకుభూములిచ్చినరైతులకుపరిహారం

మెదక్, డిశంబర్ 15 :

నిరుపేద రైతుల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని చక్కెర కర్మాగారం యేర్పాటునిమిత్తం తమభూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి రు 4 వేలు ఇస్తున్నామని పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీకరణం రామచంద్రరావు అన్నాడు. ఇక్కడికి మూడు కిలోమీటర్ల దూరంలో వున్న నిజాంచక్కెర కర్మాగారం (ఎన్.ఎస్.ఎఫ్) క్రషింగ్ యూనిట్‌కు ప్రారంభోత్సవం కార్యక్రమంలో ప్రసంగిస్తూ మంత్రి పైవిధంగా అన్నాడు.

భూములు కోల్పోయిన రైతులకు ప్రయోజనం చేర్చించాలన్న ఉద్దేశ్యంతో 29 రుణఖాతాల వారికి, కొంతమందికి ఉద్యోగాలిచ్చామని, మిగిలిన వారికి వారివారి అర్హతలను బట్టి ఉద్యోగాలిస్తామని అయన హామీ ఇచ్చాడు. మెదక్‌లో నెలకొల్పిన ఈ యూనిట్ 8వది అని, రెండు యూనిట్లు నష్టాలలో నడుస్తున్న కారణంగా వాటిని మూసివేశామని, మెదక్ యూనిట్‌లో ప్రతిరోజు 1.50 టన్నుల క్రషింగ్ కొరకు కాంట్రాక్టు కుదిరిందని అయన తెలిపాడు.

రాష్ట్రంలో 5 సహకార చక్కెర కర్మాగారాలు నెలకొల్పనున్నట్లు చక్కెర శాఖ మంత్రి క్రమహ్మద్ పరూక్ తెలిపాడు. శ్రీకాకుళం జిల్లా పాలకొండ, ఎంగారెడ్డి జిల్లా విశాఖాదాదు, కరీంనగర్ జిల్లా హుజూరాబాదు, ఆదిలాబాద్ జిల్లా కుతుల్‌పేట విశాఖజిల్లా కడియంలోసహకార కర్మాగారాలను నెలకొల్పుతున్నట్లు అయన చెప్పాడు. మెదక్‌లో నెలకొల్పిన ఈకర్మాగారానికి 1250 టన్నుల చెరకును క్రషింగ్ చేసే సామర్థ్యం వుందని అయన తెలిపాడు.

రామాయంపేట కాననసభ్యునిచేత ఆహ్వాన పత్రికలో లేకపోవడంపట్ల మంత్రులు, జి.ఎం. సభాముఖంగా క్షమాపణ చెప్పాడు. ఎన్.ఎస్.ఎఫ్. డైరెక్టరుగా దా. ప్రసాద్‌ను తొలగించినా అడిక్ పేరును ఆహ్వానపత్రికలో వేయడం పట్ల దిజెవి ఎమ్మెల్యే శ్రీవాసుదేవరెడ్డి తదితరులు ధర్నాచేశారు.(కరం)

ఏనుగు బీభత్సకాండ

తిరుపతి, డిశంబర్ 15 : తిరుచానూరులోని పద్మావతీదేవి బ్రహ్మోత్సవాల ముగింపు ఉత్సవాలకు దేవస్థానం ఏనుగు పిచ్చెక్కిన విధంగా పడగెత్తి నలుగురిని గాయపరచటంతో విఘ్నం ఏర్పడింది. ఈ సంఘటన మంగళవారం జరిగింది.

బ్రహ్మోత్సవాల ముగింపును సూచించే "చక్రస్నానం"కు పాత సాంప్రదాయాల ప్రకారం ఆ ఏనుగు తొండం పూదండలను, ప్రసాదాన్ని శ్రీవెంకటేశ్వరస్వామి కానుకలుగా పద్మావతి దేవికి సమర్పించేందుకు తీసుకొనివచ్చింది. దేవస్థానము ద్వారం వద్ద అలయ పూజారులు ప్రసాదానికి హారతులివ్వటంతో విరిగిన ఆ ఏనుగు మీంకారం చేసి పడగెత్తడం ప్రారంభించింది. కడలూరుకు చెందిన ఒక యాత్రికుడ్డి, మరొక యాత్రికుడ్డి ఆ ఏనుగు గాయపరచింది. ఈ సంఘటనతో ఈ ఉత్సవాలకు హాజరైన భక్తులలో భయాందోళనలు చోటు చేసుకున్నాయి. ఈ సంఘటనలో మొత్తం నలుగురు గాయపడ్డారు.

గాయపడినవారిని ఆసుపత్రిలో చేర్చారు. 15 నిమిషాల అనంతరం ఆ ఏనుగును అదుపులోకి తెచ్చారు. అనంతరం "చక్రస్నానం" ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలు సందర్భంగా వేలాంది భక్తులు పుణ్యస్నానాలు చేసి దేవిని అర్చించారు.

సారా కాంట్రాక్టర్‌ల ఐబ్బందులు

హుస్నాబాద్, డిశంబర్ 15 :

ప్రివిలేజ్ ఫీజు పేరుతో ఎక్సయిజ్ అధికారులు తమను వేధిస్తున్నారని, ఫీజు కడతారో, లైసెన్సు రద్దు చేయమంటారో అంటూ తరచూ వెధిరిస్తుంటారని. ఇటీవల హుజూరాబాద్‌లో సమావేశమైన సారాకాంట్రాక్టర్‌లు తెలిపారు.

సారాపై విధించే ప్రివిలేజ్ ఫీజును తగ్గించాలని వందలాది సారా కాంట్రాక్టర్‌లు ఇచ్చట సమావేశంలో ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.

హుజూరాబాద్, భీమ దేవరపల్లి, సైదాపూర్, ఎలుకతుర్తి, కేశవపట్నం, వీణవంక, జమ్మికుంట, కమలాపూర్ మండలాలకు చెందిన కాంట్రాక్టర్‌లు గతనెల 21వ తేదీన సమావేశమయ్యారు.

సారాధర గ్రామాల్లో ఒక రేటు పట్టణాలలో ఒక రేటు యుండటంవల్ల పట్టణాలలోని సారా దుకాణములకు రాబడి తగ్గుతుందన్నట్లుగా పలువురు అభిప్రాయపడ్డారు.

విశాఖ రిఫైనరీ అభివృద్ధి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, డిశంబర్ 15 హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్‌వారు తమ "విశాఖ రిఫైనరీ"ని రు. 170 కోట్ల వ్యయంకాగల పథకాలలో అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం చేపట్టిన పథకాలలో రు. 90 కోట్లు వ్యయంతో అదనపు పేంటేక్ సల్ఫుపాయాలు రు 43 కోట్లు వ్యయంతో "కెటలిక్ పవర్ ప్లాంట్" రు 19 కోట్లు వ్యయంతో "ప్రొపిలీన్ రికవరీ యూనిట్" రు 15 కోట్లు వ్యయంతో "మినాస్ సల్ఫుపాయాం పథకం వున్నాయి.

ఈ పథకాల అమలు కార్యక్రమాన్ని కేంద్ర పెట్రోలియం శాఖ కార్యదర్శి శ్రీ హెచ్ కె ఖాన్ ఇటీవల ఇక్కడికి విచ్చేసిన సందర్భంగా సందర్శించారు. "విశాఖ రిఫైనరీ" ఉత్పత్తిని ఇటీవల 45 లక్షల టన్నులకి పెంచారు. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎమ్. కె. విగాయ్ "విశాఖ రిఫైనరీ జనరల్ మేనేజర్ శ్రీ సి ఓ శేష్వాన్‌తో శ్రీ ఖాన్ సంప్రదింపులు చేశారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు

ఇల్లు ఇల్లాలు పిల్లలు	సుప్రజ, మేనక, మీరా, సత్యం, సురేష్, రాఘవేంద్ర, కోణార్క్
కొంగ కోళ్ళు	శ్రీనివాస, కోడల, మీరాడీలక్స్, సవరంగ్, వెంకటాద్రి, శ్రీనివాస (రామచంద్రాపురం)
మొదటి అనుభవం	సంధ్య 35, రాజధాని, గోకుల్, గీత (రామచంద్రాపురం)
కిరాయి రౌడీలు	సప్తగిరి, అమరావతి, అంజలి
భర్తలిచ్చిన శాపం	దేవి 70, మనోహర్,
ప్రజాప్రతినిధి	సంధ్య 70, ప్రశాంత్
యుద్ధభూమి	సుందరమ్ 35
పండంటి కాపురం	తారకరామ
త్రినేత్రుడు	ఓడియన్
దేవదాసు	శాంతి
ముగ్గురు కొడుకులు	దీపక్ సంపూర్ణ
ఆదర్శ అదారం	వెంకటేశ్వర (పటాన్ చెరు)
నానబిడి	సాధియేటర్
న్యాయం కోసం	సుందరమ్ 70
భక్త కన్నప్ప	వెంకటేశ్
ధైర్యవంతుడు	సప్తగిరి
శ్రీకృష్ణతులాభారం	రామచంద్ర
మంచు పల్లకి	రాజేశ్వర్
ధర్మతేజ	రాధిక

హిందీ

న్యూఢిల్లీ	రామకృష్ణ 35, అజంతా పరమేశ్వరి, సదా, కామ్, విపుల్, మింట్, కమల్, రాడాడీలక్స్
రామాచారియా	రాయల్, మంజు
కయామత్	పరమేశ్వరి
దాగ్	దిల్‌షాద్
అగ్ ఔర్ అగ్	జమ్మూ
పరోసన్	అంత
చేతన్	వెంకటరమణ, నటరాజ్
కయామత్‌కా కయామత్	సప్న
ఘర్ ఘర్ కి కహానీ	అరాధన
సత్య దాస్తాన్	పాలెస్
ఇంతకామ్	సుధాడీలక్స్
రామ్ తేరీ గంగా మైలీ	యాదగిరి
యుద్ధ	పద్మావతి
మేలా	సూరజ్
దేశాబ్	లిడుమల
రామ్ అవతార్	శ్రీదేవి
సమక్‌హాలాల్	రామా
అఖరీరాస్తా	ప్రసాద్

ఇంగ్లీషు

రూల్ నెం పిపుల్	సూర్య 70
సంగీత్	70, (రా. 9-30)
ది కెన్ కమాండ్ మెంట్స్	షాలిమార్, సంగీత్ 70
ది కన్‌ట్రంపెటర్	సంతోష్, అనంత్
ఏస్ ఐకర్ ఏస్ ఐ	కుమార్ 70
బట్ బ్లడ్	రామకృష్ణ 70,
ఉర్జాగరి పీడపేట్	సూర్య 35
ఈ పీటీ సెన్సెస్	సైరైన్, లాండా
వైర్ ఆఫ్ ఫ్రాజన్	స్టెర్లింగ్

ఉదయం ఆటలు

తెలుగు

ఇల్లు ఇల్లాలు పిల్లలు	మహేశ్వరి, మంజు, కుమార్ 70 (1.00)
బొంగోళ్లు	దేవి 70, అంజలి
మొదటి అనుభవం	షాలిమార్
యుద్ధభూమి	తారకరామ
ముగ్గురు కొడుకులు	సుందరమ్ 70
అర్ధరాత్రిహత్యలు	సుందరమ్ 35
ఎస్పీ భయంకర్	ఓడియన్
వారసురాలొచ్చాడు	శాంతి, రాజేశ్వర్
మాంగల్యబలం	వెంకటేశ్

హిందీ

దర్శనుడ్	రాయల్
జనమ్ జనమ్	రామకృష్ణ 70
రోటీ	వెంకటరమణ
మాన్‌ఘటిమాంగ్	సప్న

ఇంగ్లీషు

లార్డ్స్ ది ఎవ్ ఫేమ్	సంగీత్ 70

ఆర్మేనియాభూకంపబాధితులకు ప్రపంచదేశాల చేయూత

న్యూయార్క్, డిశంబర్ 15 : రష్యాలోని ఆర్మేనియాలో సంభవించిన భూకంపంలో నిరాశ్రయులైన వారికి దోహద పడేందుకు ప్రపంచ దేశాలనుండి సహాయ రక్షణ బృందాలు అక్కడికి చేరాయి.

శిథిలాలమధ్య చిక్కుకుపోయినవారి జాడ కనుగొనేందుకు అలాస్కా కొన్ని కుక్కలను పంపింది. తేయాకు తోటలు అధికంగా వున్న కెన్యా కొన్ని లక్షల టన్నుల తేయాకు పంపింది. అమెరికాకు చెందిన ఓ కోటీశ్వరుడు 10 లక్షల డాలర్లు చెక్కురూపంలో ఆర్మేనియా ప్రభుత్వానికి అంద జేశాడు. యుగోస్లేవియా పంపిన వైద్య సహాయ బృందంతో వున్న విమాన మొకటి కూలిపోవడంతో మరోవిమానాన్ని పంపే ఏర్పాటు చేస్తోంది.

దాదాపు 40 దేశాలనుండి మందులు ఆహారం, దుస్తులు, టెంట్లు, శిథిలాలను తొలగించే భారీ వాహనాలు ఆర్మేనియాకు చేరుతున్నాయి.

ప్రపంచంలోని పలుదేశాల నుండి 38 సహాయక విమానాలు ఆర్మేనియాకు చేరాయని రష్యా మంత్రివర్గ ప్రతినిధి శ్రీ లెవ్ ఒడ్‌నాస్కీ చెప్పాడు. భూకంపం సంభవించిన ప్రాంతంలో 923 మంది నిపుణులు, 216 వేట కుక్కలు పని చేస్తున్నాయని అయన తెలియజేశాడు.

అమెరికా ఇప్పటివరకు 2.3 మిలియన్ డాలర్ల సహాయం అందించింది. అమెరికా అధ్యక్షుడు శ్రీ రోనాల్డ్‌రీగన్ అయన సతీమణి శ్రీమతి నాన్సీరీగన్‌లు వ్యక్తిగతంగా కొంతమొత్తాన్ని ఆర్మేనియా భూకంప బాధితులకు ఇవ్వాలని నిశ్చయించుకున్నారని వాషింగ్టన్ ప్రతినిధి ఒకడు చెప్పాడు.

సైప్రస్‌నుండి కొన్ని ఆహారపదార్థాలు, దుస్తులు, 50వేల డాలర్ల సహాయంగా పంపామని అధికారవర్గాలు పేర్కొన్నాయి. ఒక స్కూలు విద్యార్థి తాను దాచుకున్న పిగ్గీబాంకు భాకా నుండి 20డాలర్లను ఒక లేఖ అధికి పంపాడు.

టైనా రెడ్‌క్రాస్‌సంస్థ, నికరాగువా క్యూబావంటి పరికొన్ని కమ్యూనిస్టు దేశాలు తమ సహాయాన్ని అందించాయని టైనా వార్తాసంస్థ 'క్విన్‌హువా' తెలిసింది టర్కీ 20హెలికాప్టర్లను పంపింది.

కలర్ కరక్షన్ ఆర్టిస్టులు కావలెను

ఆంధ్రపత్రిక విజయవాడ కార్యాలయంలో ఆఫ్‌సెట్ విభాగంలో పనిచేయుటకు కలర్ కరక్షన్, పేస్టింగ్ తెలిసిన ఆర్టిస్టులు కావలెను. ఆసక్తిగలవారు తాము కోరుతున్న వేతనము మరియు పూర్తి బయోడేటాతో దరఖాస్తులను 17-12-1988లోపు పంపవచ్చును.

మేనేజర్ - ఆంధ్రపత్రిక,
గాంధినగరం, విజయవాడ-520003.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటిపారుదల శాఖచే ఆమోదింపబడిన భూసంపాదన ఎఱుసాయిదా మరియు ప్రకటన

ప్రభుత్వ ఉత్తర్వు
ఆర్.టి. నంబరు: 659
తేది: 25-11-88

ప్రభుత్వ మెమో నెంబరు :
1388-TGP-II (1)/88.1
తేది : 25-11-88

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన మహబూబ్‌నగర్ జిల్లా అత్మకూరు మండలం మూంమల్ల గ్రామములో వున్నభూమి ప్రజాహిత కార్యాలకు అంటే జూరాలప్రాజెక్టు ఎడమ ప్రధాన కాల్వకి.మీ.9-180వద్దఅండటన్నెలు నిర్మాణము నిమిత్తం అవసరమైనట్లు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923, భూసేకరణ (సవరణచట్టం) 1923లో 38వ చట్టం ద్వారాను సవరించిన విధంగా ఉండే 1894 భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు(1)వ ఉప విభాగంలోని నిబంధనల మేరకు అవసరం గురించి అందుకు సంబంధించిన వారందరికి ఎడక నిమిత్తం ఇందు మూలముగా నోటీసు ఇవ్వడమయ్యింది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, చట్టంలోని 4వ విభాగపు (2వ) ఉప విభాగంద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు, భూసంపాదన శాఖ, ప్రియదర్శిని, జూరాల ప్రాజెక్టు, గద్వాలకు ఆయన నిర్బంధికి పనివారికిఇందు మూలముగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 17వ విభాగపు(4)వ ఉప విభాగం క్రింద ఈ విషయంలో సత్వరమే చర్య తీసుకోవలసిన అవసరం వున్న దృష్ట్యా, ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 5-ఎ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలంగా ఆదేశిస్తున్నారు.

నెం. డి/403/89

షెడ్యూలు

జిల్లా : మహబూబ్‌నగర్ మండలం : అత్మకూరు గ్రామం : మూలమల్ల

సర్వే నెం.	భూమి విస్తీర్ణము	పట్టాదారు, స్వంతదారు లేదా అక్రమణదారుపేరు	భూసేకరణ విస్తీర్ణము	విశేషాంశములు
1	2	3	4	5
249/1/2	ఖుష్కి-పట్టా	కుర్వ కుర్మన్న s/o. రాయన్న	ఎ. గుంటలు 0-18	-
249/3/2	,,	కుర్వ కుర్మన్న s/o. రాయన్న	0-22	-
		మొత్తం	1-00	

స్పెషల్ డిప్యూటీకలెక్టర్ భూసేకరణ, పి.జె.పి. గద్వాల్ — స్పెషల్‌కలెక్టర్ శ్రీశైలం మరియు నాగార్జునసాగర్ ప్రాజెక్టు, కర్నూలు — ప్రభుత్వకార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

తెలుగు నమూనాలో: Ro.No. 17-149/MNR/Adv-I/C1/87

Printed and Published for Nageswara Rao, Estates Private Ltd, by S. Nageswara Rao, at the Andhra Patrika Press, 1-2-365/5, Gaganmahal, Domalguda, Hyderabad-29, Editor: C.V. Rajagopal Rao, [Hyderabad], Chief Editor: S. Radhakrishna, Phones: Business: 68092, Editorial: 68037

సినిమా ముచ్చట్లు

రక్తాభిషేకం

రాజీవ ప్రొడక్షన్స్ నిర్మించిన 'రక్తాభిషేకం' ఒక దేశద్రోహ ముఠా కార్యకలాపాలను సారథి అనే హీరో ఎలా గట్టిగా ఎదుర్కొన్నదీ విజయం సాధించినదీ చూపిస్తున్నది. భార్గవ నిజాయితీ గల పోలీసు అధికారి. అతని తండ్రి శ్రీ భానుసరసింహం మామూలు కానిస్టేబుల్. ఒక ఉన్నత పోలీసు అధికారి అతనికి ఉత్తమ పోలీసు అవార్డు సాధించినందుకు సన్మానం జరిపిస్తాడు. ఆ సభలో ఆ ఉన్నతాధికారిని హీరో సారథి కాల్చి చంపుతాడు. నిజానికి అదో కుట్ర. విలన్ ముఠా పన్నాగం తెలుసుకోలేక నిజమయిన గుండ్లు కావని అనుకుని రివాల్వరుతో కాలుస్తాడు. కాని అవి నిజమయిన గుండ్లు. అలా తానెందుకు చేయవలసి వచ్చిందీ వివరిస్తాడు. ఫ్లాష్ 'బైగర్స్' అనే విలన్ ముఠాను సారథి ఎలా దీల్చి చెండాడినదీ చివరకు చూస్తే తెలుస్తుంది.

చిత్రంలో కాల్పులు పోరాటాలు ఎక్కువ. చివరలో సుమారు 20 నిమిషాల అతిభీకర పోరాటం సాగుతుంది. ఇది ప్రపంచ యుద్ధమా అనిపిస్తుంది. రాధ శృంగారం, ప్రకృతి సౌందర్యం యీ చిత్రానికి ఆకర్షణలు.

కేవలం చిత్రోహ, విధ్వంసక కార్యకలాపాలు లక్ష్యంగా పెట్టుకున్న ముఠా నాయకుడు వయసుగా రైలు స్టేషను పంతెనలు పవర్‌హౌస్ కనుయాలాపేల్చి వేతకు శరవేగంతో మెయిన్‌రోడ్డుపైన కొండలపైనకాదునడపడంచివరకు అసెంబ్లీహాలు కూడా పేల్చివేతకు—ఎందుకో మనకు తెలియదు—రావడం, విరైన బోటల్లా యీ ప్రయత్నాలను హీరో వమ్ము చేయడం మనం చూస్తాం. మోటారు సైకిల్‌తోసహా హీరో హీరోయిన్లు ఆకాశమంత ఎత్తున ఎగిరి ప్రక్కనే నదిలోనో చెరువులోనో నెల యేరులోనో పడిపోవడం అయినా ఏ మాత్రం చెచ్చరగలుపుండా యిద్దరూ లేచి పారిపోవడం-ఎక్కడికో తెలియదు టార్జాన్‌లాగా యీమూలనుంచిఅమూలకు వెట్టు పూడలుపట్టుపరిపున్నపోవడం యీ అట్టహాసం అచుగడుగునా చెవుల తుప్పు వదలించే సంగీతం యివన్నీ చూడండి వినండి మరి.

బాలకృష్ణ సారథిగా, రాధ అతని ప్రియురాలుగా, రంగనాథ్ సహాయ విలన్‌గా, సత్యనారాయణ ముఖ్య విలన్‌గా, జగ్గయ్య ఉన్నత పోలీసు అధికారిగా, జె.వి. సోమయాజులు కానిస్టేబుల్‌గా, నారాయణ సారథిగా, యింకా పేలు, చిట్టిబాబు, శ్రీలక్ష్మి, సంగీత మున్నగువారు. నటించారు. విశేష వ్యయంతో అట్టహాసంగా నిర్మించిన యీ చిత్రానికి దర్శకుడు కోదండ రామిరెడ్డి, నిర్మాత జె.వి. రెడ్డి, సమర్పణ బి. సుబ్బారెడ్డి. విడుదల శ్రీ వెంకటపద్మావతి పిలింస్.

ఈ చిత్రం రాజధానిలో దేవి, మనోహర్, రామకృష్ణ, మీరాడిల్స్, సురేష్, సత్యం, మేనక, శ్రీరమణ, పరమేశ్వరి థియేటర్లలో విడుదలయినది

(సి.కె.ఎం)

"ఈవిల్ సెన్సెస్"

ప్రముఖ ఇటాలియన్ నటుడు "గేబ్రియల్ లేవియా" తన స్వంత కథ ఆధారంగా, స్వీయ దర్శకత్వంలో నిర్మించిన ఆంగ్ల చిత్రం "ఈవిల్ సెన్సెస్" సస్పెన్స్ థ్రిల్లర్‌లో చిత్రం వివరిదాకా చక్కనిసస్పెన్సుతో స్క్రీన్ ప్లే రూపొందించాడు.

నకిలీ పాసిపోర్టుల సహాయంతో వివిధ దేశాలు తిరుగుతూ, ఆయాదేశాలలో రహస్యాలు సేకరించి ఇతర దేశస్థులకు అమ్ముతూ క్షణక్షణం ప్రమాదకరితడేవితంగుపుడున్న "ఇమ్మానుయేల్‌మైకోల్" తననుబంధపడానికి ఎవరో ప్రయత్నిస్తున్నారని తెలిసి స్వదేశం చేరుకొంటాడు.

వ్యభిచార గృహం నిర్వహిస్తున్న తన ఒకప్పటి స్నేహితురాలి ఇంటిలో ఆశ్రయం దాచుకొంటాడు. అక్కడ అతనికి తారసపడ్డ విక్టోరియా అమాయకురాలని నమ్మి ఆమె ప్రేమలో పడతాడు. కాని విక్టోరియా ఆమె భర్త ప్రోద్బలంతో తన వద్ద దాచిన రహస్య పత్రాల కోసం అతనితో స్నేహం చేసిందని తెలుసుకొంటాడు. తనను విక్టర్‌తో కాల్చడానికి నిర్ణయపడిన విక్టోరియా భవనను మార్చి ఆమె చేతనే ఆమె భర్తను చంపిస్తాడు. కాని చంపిన మనుష్యురాలైన విక్టోరియా ఎప్పటికైనా తన ప్రాణాలకు ముప్పు తెస్తుందని ఆమెను హతం చేసి ఒంటరిగా నుండుకు సాగిపోతాడు.

చక్కని సస్పెన్సుతో, శృంగార భరిత సన్నివేశాలతో నిండిన యాక్షన్ థ్రిల్లర్ ఇంగ్లీషు చిత్రం "ఈవిల్ సెన్సెస్" జంటనగరాలలో మైత్రి, లాండా థియేటర్లలో విడుదలయ్యింది.

(ఎస్. వి. ఆర్.)

విజయకృష్ణా మూవీస్ చిత్రం

విజయనిర్మల దర్శకత్వంలో విజయకృష్ణామూవీస్ తాజాచిత్రం డిసెంబర్ 12న పద్మాలయా స్టూడియోస్‌లో ప్రారంభమయింది. బడ్జెట్ యివ్వగానే. సుబ్బరామిరెడ్డి కెమెరా స్విచాన్ చేశాడు. తొలి సన్నివేశం కృష్ణ, నరేష్‌లలో చిత్రీకరించారు.

జనవరి 1నుంచి ఒకే షెడ్యూలులో యీ చిత్రం పూర్తవుతుంది. చిత్రంలో ఐదుపాటలున్నాయి

కృష్ణ, విజయనిర్మల, నరేష్, సత్యనారాయణ, కోటశ్రీనివాసరావు, రంగనాథ్, గిరిబాబు, సుధాకర్ నటిస్తున్నారు.

మాటలు-మహారథి, సంగీతం-రాజ్ కోటి, కెమెరా-లక్ష్మణగోరె, కళా-భాస్కరరాజు, నృత్యం-జీను, నిర్మాతలు-రవికుమార్, ఆనంద్, నిర్వహణ-రమణ, దర్శకురాలు-విజయనిర్మల.

తెలుగులో 'తేజాబ్'

విజయవంతంగా ప్రదర్శింపబడిన హిందీచిత్రం 'తేజాబ్'ను తెలుగులో సురేష్‌ప్రొడక్షన్స్ బ్యానరుపై రీయనరి చామని సురేష్‌బాబు తెలిపాడు. జనవరిలో ముహూర్తం, వెంకటేష్ హీరో. ఈ చిత్రానికికూడా హిందీచిత్రం డెస్కీ రీయక్లు చాలామంది పనిచేస్తారని అయన చెప్పాడు.

భార్యను కువార్తెను — చంపిన వ్యసనపరుడు

మెదక్, డిశంబర్ 15

మెదక్ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని అప్పుంపల్లి గ్రామానికి చెందిన గుర్నె సత్తమ్మ (24)ను, ఆమె 2 సంవత్సరాల కూతురును ఆమె భర్త అతిదారుణంగా హత్య చేసి బావిలో పడవేసినదాని, దానిని ఆత్మహత్యగా చిత్రీకరించ చూస్తున్నదని సత్తమ్మ సోదరుడు దిక్షపతి తెలిపాడు.

తన సహోదర్ని రాహాయంపేట వాస్తవ్యుడైన బైరయ్య, సిద్దయ్యలే 5 సంవత్సరాల పూర్వం వివాహం చేసినాడని, తమ దావ దురలవాట్లకు లోబై మోజాదుకు మించి త్రాగి వచ్చి తన సోదరిని కొట్టే వాడని అయన తెలిపాడు. అదే మెదక్‌లో ఉన్నప్పుడు తమ్ముడమ్మి దానిలో వచ్చిన డబ్బును తన వ్యసనాలకు వాడుకున్నాడని ఈక్షపతి చెప్పాడు.

సత్తమ్మ, ఆమె కూతురు మరణించి 4 రోజులైనా తమకు కబురు చేయలేదని, ఈ హత్యకు బాధ్యులైన వారిని శిక్షించ చూస్తున్నారని తెలిసి స్వదేశం చేరుకొంటాడు. అక్కడ అతనికి ఆంధ్రపత్రిక విలేకరి తెలిపాడు.

(న. వా.)

కరీంనగర్ జిల్లాకు 40 కొత్తబస్సులు

మెదక్, డిశంబర్ 15 : :

కరీంనగర్ జిల్లాకు జనవరిలోగా 40 కొత్త బస్సులను ఇవ్వడానికి నిర్ణయించినట్లు ఆర్. టి. సి. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ విజయరామారావు మెదక్‌పల్లి బస్టాండ్ ప్రారంభోత్సవ సభలో ప్రకటించాడు. జిల్లాలో ఇప్పటికి 415 బస్సులు నడుస్తున్నాయనిజిల్లాలో ఇప్పటి వరకు రు.3కోట్ల 30 లక్షలపని ఆర్. టి. సి. సంస్థ పూర్తిచేసిందని అయన తెలిపాడు.

కరీంనగర్‌నుండి 2డీలక్సు బస్సులు మొదలయికి, మెదక్‌పల్లి నుండి హైదరాబాద్‌కు ఒక డీలక్సు బస్సును త్వరలో ప్రవేశపెడుతున్నట్లు కూడా అయన చెప్పాడు. ఈ నెల 4వ తేదీన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ రాజేశంగౌడ్ మెదక్‌పల్లి బస్టాండ్‌ను ప్రారంభించగా కాకతీయ రీజనల్ సలహా సంఘం అధ్యక్షులు శ్రీ బి. జనార్దన్ సభకు అధ్యక్షత వహించగా జిల్లా పజాపరిషత్ అధ్యక్షులు శ్రీ సుద్దల దేవయ్య, జిల్లా కలెక్టరు శ్రీ టి. యస్. అప్పారావు, మెదక్‌పల్లి శాసన సభ్యులు శ్రీ విద్యాసాగర్‌రావు, డి. ఐ. జి. శ్రీ పి. వి. నాయుడు. యస్. పి. రమణమూర్తి, మెదక్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ బి.ఇంద్రశేఖర్‌రావు, మెదక్‌పల్లి సర్పంచ్ శ్రీ హన్మాండ్లు,ఇబ్రహింపట్నం మం. ప్రప. అధ్యక్షురాలు శ్రీమతి పుష్పలతాదేవి డి. వి. యం. శ్రీ పాండురంగమూర్తి కోడుట్ల డిపో మేనేజర్ శ్రీ సుబ్రమణ్యం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇదేరోజున మెదక్‌పల్లినియోజకవర్గంలోనిఇబ్రహీంపట్నంమెదక్‌పల్లిమేడిపల్లి. బస్టాండుల ప్రారంభోత్సవాలుజరిగాయి. జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ సుద్దాల దేవయ్య ప్రారంభించారు. మేడిపల్లి బస్టాండ్ ప్రారంభోత్సవాన్ని మంత్రి శ్రీ యం. దామోదర్‌రెడ్డి ప్రారంభించారు. మూడుబస్టాండుప్రారంభోత్సవ సభలలో కాకతీయ రీజనల్ సలహా సంఘ అధ్యక్షులు శ్రీ బి. జనార్దన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఆర్.టి.సి. యం. డి. శ్రీ విజయరామారావు పాల్గొన్నారు.

రోడ్లుచెడిపోయినా ఆర్.టి.సి.వారు మారుమూలల్లోగూడా బస్సులు నడిపిస్తున్నారు. వారిని అభినందించాలి అని జిల్లా కలెక్టరు శ్రీ అప్పారావు అన్నారు.

మెదక్‌పల్లి యోజక వర్గం శాసన సభ్యులు వి.జె.పి. ప్రతిపక్ష నాయకుడు శ్రీ విద్యాసాగర్‌రావుమాట్లాడుతూ అన్ని పార్టీల సహకారంతో ఈమూడుబస్టాండులకు త్వరలో నిర్మాణం జరిగిందని. ప్రయాణీకుల సర్వీసులను అదుపుచేయాలని అన్నాడు.

శ్రీ బి. చంద్రశేఖరరావు సర్పంచ్ శ్రీ హనుమండ్లు, ఇబ్రహింపట్నం యం.పి.పి. అధ్యక్షురాలు శ్రీమతి వి. పుష్పలతాదేవి,సర్పంచ్ శ్రీ లక్ష్మణ్ రావు మేడిపల్లిలో యం.పి.పి. అధ్యక్షురాలు శ్రీమతి సుశీలాదేవి సర్పంచ్ శ్రీ దళపతిరెడ్డి ప్రసంగించారు.

మెదక్‌పల్లి బస్టాండ్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాటర్ కూలర్‌కు శ్రీ నిజయరామారావు ప్రారంభోత్సవం జరిపాడు. స్వాగతోపన్యాసాన్ని రీజినల్ మేనేజర్ శ్రీ రాఘవ చేశాడు. 3బస్టాండ్‌లప్రారంభోత్సవ సభల పర్యవేక్షణ, ఏర్పాట్లను కోడుట డిపో మేనేజరు శ్రీ సుబ్రమణ్యం చేశారు.

మహబూబ్‌నగర్ జిల్లా — రైతులకు పందుల బెడద

మహబూబ్‌నగర్ డిశంబర్ 15 :

గత అయిదు సంవత్సరాలుగా మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట,మక్తల్ మండలాల్లోని కొల్లంపల్లి,అయ్యవారిపల్లి అంతారం, నారాయణపేట, అవసనోన్ పల్లి గ్రామాలలో అడవి పందుల బెడద నివారణయ్యింది.

1985 నుండి అడవి పందుల బెడదలో అయా గ్రామాల ప్రజలు అక్కట్లు ప్రారంభమయ్యాయి. తాము రెక్కలు ముక్కలు చేసుకొని పండించిన పంటను ఒక్క రాత్రిలో పొలాలపై మందలు, మందలుగా వచ్చి ఇంటికి వచ్చే పంటను, ధ్వంసంచేసి,పుట్టిపాలు చేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు.

అడవి పందుల బెడద నివారణకై తమఅయిదు గ్రామాల ప్రజలు 1985 లో మొదటిసారిగా ఇంటింటికి అయిదు రూపాయలు చొప్పున చందాలు వ్రోగు చేసుకొని కాగడాలు, దప్పుళ్ళు దప్పళ్ళు చేసుకుంటూ,పంటపొలాలు పైకివస్తున్న పందులను తరమడం జరిగింది. ఇలా తరిమిన ఎనిమిది రోజుల వరకు వాటి బెడదను నివారించగలిగినారే తప్ప, పూర్తిగా పరిష్కరించకోలేక పోయాడు.

అతర్వాత తరిగి వాటికార్యక్రమాన్ని అవి కొనసాగిస్తూనే ఉన్నాయి. వర్షాలు లేక కొందరు రైతులు పంటలు వేయక పోతే, అడవి పందుల బెడదవల్ల మరి కొందరు పండుపొలాలను సాగుచేయడం లేదు. 1985 నుండి ఈ విధంగా సుమారు వంద ఎకరాల భూమిని వీడుగానే వదిలివేయడం జరిగింది.

రైతులు అందోళన చేయగా, 1986లో అప్పటి నారాయణపేట ఆర్డీఓ శ్రీ జనార్దన్‌రెడ్డి ఈసమస్యను పరిష్కరిస్తానని హామీఇచ్చాడు. అహామీ అతను అమలు పరచకుండానే బదిలీ ఉత్తర్వులు అందుకొని వెళ్ళిపోయాడు.

ఈ అడవి పందులు గ్రామాలకు రాకుండా సుమారు 20 కిలోమీటర్లు పొడవున కందకం తవ్వాల్సింది గా. లేదా ఆరుఫీట్ల గోడలు తవ్వవలసింగా ఈ అందుకన చేస్తున్న ప్రజలు పరిష్కార మార్గం చూపినప్పటికి, అధికారులు పట్టించుకోక పోవడం విస్మయంగా ఉంది.

1988లో అడవి పందుల బెడద వల్లసుమారు ఒక లక్షరూపాయల పంట నష్టమయ్యింది.

గత అక్టోబర్‌లో అటవీశాఖ మంత్రి శ్రీ ముద్దు కృష్ణమనాయుడు మహబూబ్ నగర్ వచ్చినప్పుడు, బిజెపి వారు ఈ అడవి పందుల సమస్యను అయన దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా అయన అధికారులను ఆదేశించినప్పటికి. చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని ప్రజలు వాపోతున్నారు.

మిడ్తూరు మండలానికి సాగునీరు

నందికొట్కూరు, డిశంబర్ 15 :

అనావృష్టి పీడిత మిడ్తూరు మండలానికి సాగునీటి సౌకర్యం కల్పించేందుకు అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయరును, ఎత్తిపోతల పథకాన్ని చేపట్టేందుకు కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే శ్రీ తిమ్మా రెడ్డి హామీ ఇచ్చాడు. గత గురువారం జరిగిన మిడ్తూరు మండల సహకారసంఘ అధ్యక్షుడు శ్రీ వి. దివాకర్ అధ్యక్షత వహించాడు.

అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు తరిగొప్పులవద్దనున్న కె. సి. కాలువ నుంచి తూడిచెర్ల మీదుగా నీరు సరఫరా కావడంవలన 5 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని ఎమ్మెల్యే తెలిపాడు.

మిడ్తూరులో జూనియర్ కళాశాల, రాజీపేట చింతవల్లి గ్రామాలలో మరుగు దొడ్లు ఏర్పాటుకు, చింతవల్లికి రహదారి సౌకర్యంకోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీ తిమ్మా రెడ్డి హామీ ఇచ్చారు. బన్నూరు హరిజనులకు నివేశన స్థలాలు, రెడుకుచెర్ల, నీలవగండ్ల, పైపాలెం, మూసపేట గ్రామవాసులకు పక్కా ఇళ్ల నిర్మాణం మంజూరుకు కృషి చేస్తానని అన్నాడు.

కడపు ప్రాంతమైన మిడ్తూరుమండల రైతులపై సానుభూతి చూపి వ్యవసాయదుణాలు మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ మండల ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. వెంకటరమణ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

1987-88,88-89 సంవత్సరాల బడ్జెట్ అంచనాలు సరిగాలేవన్న పై పాలెం సర్పంచి శ్రీ వై. జయరాం రెడ్డి ఆరోపణను తలుపడినె సర్పంచ్ శ్రీ లింగారెడ్డి, చింతలపల్లి సర్పంచి శ్రీ వెంకట్రామరెడ్డి బలపరిచారు.

ఈనెల 29న బడ్జెట్ అంచనాలపై సర్వసత్య సమావేశం జరుగుతుందని సంబంధిత అధికారులు ప్రకటించారు. సమావేశానికిమిడ్తూరు సర్పంచ్, బన్నూరు సర్పంచ్ శ్రీ తిరుపతిరెడ్డి, వేద సాముపేట సింగిల్ విండోచైర్మన్ శ్రీ అంకిరెడ్డి హాజరయ్యారు. (కం)

కోడూరుకు కోర్టు కావాలి

వైర్లేకోడూరు, డిశంబర్ 15 :

వైర్లేకోడూరు, చుట్టు పక్కల గ్రామాలలో రోజురోజుకు పెరుగుతున్న నేరాలు, కేసులను దృష్టిలో వుంచుకొని కోర్టును ఏర్పాటు చేయాలని ప్రజలు అనేకసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయింది.

ప్రస్తుతం కోడూరులో కోర్టు లేనందున ప్రజలు సుమారు 50కి.మీ దూరంలో వున్న రాజంపేటకు వెళ్ళాల్సి వస్తోంది. రాజంపేట మున్సిఫ్ కోర్టులో దావాపు సగం కేసులు కోడూరు ప్రాంతానికి చెందిన కేసులే రిజిస్టరు అయినట్లు సంబంధిత అధికారి ఒకరు తెలియ చేశారు.

గడచిన కొద్ది సంవత్సరాల క్రితం కోడూరును రాజంపేట నుండి వేరు చేసి ప్రత్యేక తాలూకాగా ఏర్పాటు చేశారు. అయితే ఇటీవల మండలాలు ఏర్పాటు లో ఈ ప్రాంతాన్ని నాలుగు మండలాలుగా చేశారు. నీటి అభివృద్ధికి కోడూరు ప్రధాన కేంద్రంగా ఉన్నందున ఇక్కడ కోర్టు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. అంతే కాక ప్రతి కేసుకు సంబంధించి ఇక్కడి నుండి రాజంపేటకు వెళ్ళాలంటే ఖర్చు గూడా ఎక్కువ అవుతుందని వారు వాపోతున్నారు. కావున ప్రజల సౌకర్యాల దృష్ట్యా కోడూరు నందు కోర్టు తప్పనిసరి.

హిందూపురం ఆర్టీవో కార్యాలయం ప్రారంభం

హిందూపురం, డిశంబర్ 15 :

హిందూపురం పట్టణంలో సూత నంగా ఏర్పాటుచేసిన ప్రాంతీయరవాణా కార్యాలయాన్ని (ఆర్.టి.ఓ.యూనిట్) రాష్ట్ర గనులు, న్యాయశాఖ మంత్రి, శ్రీహెచ్.వి. నర్సేగౌడ్ గత శనివారం రాత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటైన సభలో మంత్రి ప్రసంగిస్తూ పాలనా యంత్రాంగాన్ని ప్రజలకు సరింత చేరువచేయాలన్న లక్ష్యంతోనే ఈ కార్యాలయాన్ని ఏర్పాటుచేసామని జిల్లాలోని 29 మండలాలు హిందూపురం యూనిట్ పరిధిలోకి వస్తాయని చెప్పాడు. ఈ మండలాలకు చెందిన మోటారువాహనాల రిజిస్ట్రేషన్లు, టాక్సు వసూళ్లు తదితర విషయాలన్నీ ఈ యూనిట్ పరిధిలోకే వస్తాయని, అయితే పర్మిట్లు ఇచ్చే అధికారం మాత్రం ఈ యూనిట్‌కు ఉండదని వివరించాడు. వాహనాలకు పర్మిట్లు ఇచ్చే అధికారం కూడా ఈ కార్యాలయానికి కట్టబెట్టడం సబబుగా ఉంటుందని తాను భావిస్తున్నానని, ఈ విషయమై గట్టిగా కృషి చేయగలనని హామీఇచ్చాడు.

జిల్లాలోని మోటారు వాహనాలపై టాక్సు రూపేణా వచ్చే ఆదాయాన్ని ఆ జిల్లాలోని రహదారుల మరమ్మత్తులకే ఖర్చు చేయాలని సూచిస్తూ కొందరు వాహనాల యజమానులు తమకు వినతి పత్రం సమర్పించారని అయితే ఏ జిల్లా ఆ దాయాన్ని ఆజిల్లాలోనే ఖర్చు చేయడం సరదరని అన్నాడు. అనేక సభకాల క్రింద వివిధ రకాల గ్రాంట్లు మంజూరు చేయడం ద్వారా రోడ్లను బాగు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

ఈ సభకు రాష్ట్ర సహకార గ్రామీణ పీటిపాడుదల సంస్థ చైర్మన్ శ్రీ సి. పి. వెంకటరాముడు అధ్యక్షత వహించాడు. అనంతపురంజిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ అధికారి మాట్లాడుతూ హిందూపురం కార్యాలయ పరిధిలోకి 29 మండలాలలోని ఏడు వేలమోటారు వాహనాలను చేర్చినట్లు వివరించాడు. సమావేశంలో వాహన తనిఖీ అధికారి శ్రీనారాయణరెడ్డిహిందూపురంపురపాలక సంఘంఅధ్యక్షుడుశ్రీబి.ఏస్.విద్యాసాగర్ జిల్లా ఎస్.... శ్రీ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మూడుగంటలుఆలస్యంగా వచ్చిన మంత్రి

హిందూపురం పట్టణంలో ఆర్టీవో కార్యాలయాన్ని సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభించవల్సి ఉండగా గనులు, న్యాయశాఖమంత్రి శ్రీ నర్సేగౌడు మూడుగంటలు ఆలస్యంగా రాత్రి 7గంటలకు వచ్చాడు. కార్యాలయం పట్టణానికి కొద్దిదూరంలో ఉండడం తో ప్రొద్దుపోయేవరకు మంత్రి రాకకోసం ఎదురుచూసిన ప్రజలు ఇంటిముఖం పట్టారు. బస్సులు, లారీల యజమానులు వాటి పిబ్బంది మరికొద్దిమంది ప్రజలు మాత్రం విపరీతమైన చలి ఉన్నప్పటికీ లెక్కచేయక కార్యక్రమంలో పాల్గొన్నారు.

హరిజనులపై పోలీసుల దౌర్జన్యం

జడ్చర్ల, డిశంబర్ 15 :

తిమ్మాజిపేట మండలము బాజిపూర్ గ్రామంలో ఈ నెల 1న తిమ్మాజిపేటలో సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ షబ్బీర్ ఖాన్ పదిమంది కానిస్టేబుళ్ళతో హరిజనులపై దాడిచేసిన సంఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది.

ఈ నెల 2న ఈ విషయం తెలుసుకున్న విలేకరులు బాజిపూర్ గ్రామాన్ని సందర్శించగా కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. గత నెల 30న జరిగిన ఒక దొంగతనం కేసుగురించి ఈ నెల 1న అర్ధరాత్రి తిమ్మాజిపేట ఎస్.ఐ. శ్రీ షబ్బీర్‌ఖాన్ 10మంది కానిస్టేబుళ్ళు గ్రామానికివచ్చి హరిజనుల ఇళ్ళపై దాడిచేసినట్లు తెలిసింది. స్త్రీ,పురుషులు అనే భేదంలేకుండా చితకబాదినట్లు హరిజనులు ఆరోపించారు. ఆ రాత్రికి రాత్రే హరిజన వీరయ్య, చాకలి హన్మంతు, హరిజన రాములు, హరిజన రామచంద్రయ్యలను తిమ్మాజిపేట పోలీస్‌స్టేషన్‌కు తీసుకుని వెళ్ళినట్లు వారు విలేకరులతో తెలిపారు. అ నలుగురిని పోలీసులు చితకబాదినట్లు హరిజనులు ఆరోపించారు. నాలుగు రోజులు పోలీసులు లాకప్‌లో ఉంచి దొంగతనం మీద చేయనప్పైతే అదే గ్రామానికిచెందిన శివారెడ్డి, బాల్ రెడ్డి, కోటిశ్వర్, నర్సింహ్మారెడ్డి ఈ నలుగురు దొంగతనంచేసినట్లు చెప్పారని చితకబాదినట్లు వారు తెలిపారు. ఒక్కొక్కరినుండి 200రూ॥ చొప్పున లంచం తీసుకుని మమ్ములను పోలీస్ లాకప్‌నుంచి విడుదలచేశారని ఈ నల్గురు తెలిపారు.

పోలీసులు ఈ సంఘటన జరిగిన రాత్రిహరిజన రాములను తీసుకెళ్ళే సమయంలో రాములు తల్లి కర్రెమ్మ (80)ను పోలీసులు బూటుకాళ్ళతో వీపుపైన తొక్కినట్లు హరిజనులు తెలిపారు. నా కుమారుడ్ని తీసుకెళ్ళకండని ఆమె ఎస్.ఐ.,షబ్బీర్‌ఖాన్ కాళ్ళు పట్టుకొని వేడుకోగా ఆమె ముఖంపై కొట్టినట్లు వారు చెప్పారు. తన భర్తను వదిలిపెట్టండని కోరగా తన స్తనాలపైన బూటుకాళ్ళతో తన్నినట్లు రాములు భార్య శ్రీమతి మంగమ్మ(20)లోదిస్తూ విన్నవించింది. గ్రామ సేవకుడు శ్రీ మార్కయ్య(70)ను సీవు గ్రామంలో ఏ సమాచారం తెలపడంలేదని ఎస్.ఐ. తమనుకూడా గాయపరిచాడు. తన భర్తను ఎస్.ఐ బూతు మాటలు తిట్టాడని గ్రామ సేవకుడి భార్య తెలిపింది. తన రెండు చేతులను బూటు కాలు క్రింద నలిపారని హరిజన వీరయ్య విలేఖరులకు చేతులు చూపిస్తూచెప్పాడు. దాదాపుగ్రామంలో 15మందిహరిజనులు బలమైన గాయాలతో కనిపించారు. గ్రామంలో కొద్ది మందిప్రజలు కక్షరోసే తిమ్మాజిపేట ఎస్.ఐ శ్రీ షబ్బీర్‌ఖాన్ ఈ దౌర్జన్యానికి పాల్పడ్డారని వారు ఆరోపించారు. కాగా గత గురువారం తిమ్మాజిపేట మండల బిజెపి ఆధ్వర్యంలో దాదాపు 70 మంది స్త్రీలు,పురుషులు యువకులు, వృద్ధులు కలిసి ఒక లారీ నిండా కలెక్టర్ కార్యాలయానికివెళ్ళారు. తిమ్మాజిపేట పోలీసులు మమ్ములను వైళ్ళ పాలు చేయాలని చూస్తున్నారని హరిజనులు కలెక్టర్‌కి తెలిపారు. వెంటనే ఆ గ్రామాన్ని సందర్శించాలని కాలెక్టర్‌ను కోరినట్లు తెలిసింది.

గత అదు మాసాల నుండి గ్రామంలోని హరిజనులను పోలీసులు పీడిస్తున్నారని మండల బి.జే.పి.యం అధ్యక్షుడు ఆరోపించారు. ఇదిలా ఉండగా గతంలో ఇప్పలపల్లి లంబాడీల పై జరిగిన కాల్పులలో ఒకరు మరణించారని ఆ తాండాలో కాల్పులు జరగడానికి కారణం శ్రీ షబ్బీర్‌ఖానే. లంబాడీలపై జరిగిన కాల్పులకు గాను మళ్ళీ ఈ నెల 17న నాగర్ కర్నూల్‌లో విచారణ ఉంది. గ్రామ సర్పంచ్, ప్రజాపరిషత్ అధ్యక్షుడు, మండల రెవెన్యూ కార్యాలయ అధికారి హరిజనులై ఉండి కూడా ఆ గ్రామంలో హరిజనులపై 'కాకి'లు చేసిన దౌర్జన్యాన్ని పట్టించుకోలేదని గ్రామస్తులు తెలిపారు. తిమ్మాజిపేట పోలీసులు ఇటీవల లంబాడీలపై దాడి చేసి వెంటనే హరిజనులపై చేయడం శోచనీయమని వెంటనే తిమ్మాజిపేట ఎస్.ఐను బదిలీ చేయించి విచారణ జరపాలని బి.జె.పి.యం జిల్లా కార్యదర్శి శ్రీ బదాల శ్రీనివాసులు తెలిపారు. కాగా ఈ విషయాలను నిర్ధారణ చేసుకోవడానికి విలేఖరులు తిమ్మాజిపేట్ల పోలీస్ స్టేషన్‌కు వెళ్ళగా అధికారులు ఎవ్వరూ లేనట్లు అక్కడ కానిస్టేబుల్ ఆవాదిచ్చాడు.

పసికందు అపహరణ

మైసూరు, డిశంబర్ 15 :

స్థానిక మిషన్ ఆసుపత్రి నుండి 8రోజుల వయసుకల మగపిల్లవాడిని ఒక స్త్రీ శోమవారం ఎత్తుకుపోయింది. అపిల్లవాని తల్లి టాయిలెట్‌కు వెళ్ళగా చూసి సుమారు 30 సంవత్సరాల స్త్రీ అపసికందును ఎత్తుకొని ఒక ఆటోలో వెళ్ళిపోయిందని పోలీసులు తెలిపారు.

అంతకుముందు తనను ఒక రోగిని బలదుపుగా అత్తి బిడ్డతల్లికి పరిచయం చేసి సుకుంది. ఆ తల్లికి మరోమగబిడ్డ ఉన్నాడని, పాపం అతను అవిటివాడని తెలుస్తోంది.



ఆంధ్రపత్రిక

1989 కొత్త సంవత్సరం

పంచాంగం క్యాలెండర్ తిథి, వార నక్షత్రాలు, పండుగలుమొదలైన వివరాలతోపంచవర్ణ చిత్రాలతో అందంగా, ఆకర్షణీయంగా వెలువడింది.

వెల : 4 రూపాయలు

రిజిస్టర్డు పోస్టు ద్వారా : రు.10.00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్ర పత్రిక
గాంధినగరం, విజయవాడ-520003

ఏజెంట్లు తమకు ఎన్ని కాపీలు కావలయునో తెలియపరుస్తూ ముందుగా ఫైకం పంపవలసిందిగా కోరుతున్నాము.

నేడే బ్రహ్మాండమైన విడుదల

ఒకేసారి
సంతోష్ మరియు
ఆనంద్ 70 ఎంఎంలో
రోజూ 4 ఆటలు
12.30 4.00 7.00 10.00
ఈ శతాబ్దంలో వచ్చిన అన్నింటి కంటె గొప్ప యాక్షన్ చిత్రం.
సంచి, చెరువుమధ్య భీకర యుద్ధం.

ది కాన్‌ఫ్రాంటేషన్

నటవర్గం: మికాయిల్, స్టీవ్‌జేమ్స్
అడ్వాన్స్ బుకింగ్:
ఉ. 11గం. నుండి మ. 1గం. వరకు
— శివశక్తి రిలీజ్

2వ శృంగారమయ వారం

అన్ని ఆటలు హౌస్‌ఫుల్ కలెక్షన్లతో ప్రదర్శింపబడుతున్నాయి. వళ్ళు గగుర్పొడిచే సన్నివేశాలు, కనువిందుచేసే శృంగార సన్నివేశాలు ధైర్యంగా చిత్రీకరింపబడిన చిత్రం.

స్కైలైన్ 70mm — 4 ఆటలు 1_45 4_00 7_00 10_00
లాంబా 70mm



"ఈవిల్ సెన్సెస్"

శృంగారాత్మకమయ చిత్రానికి జనం జాడలుతిని 'Q'లోవున్నారు. నిరాశచెంద కుండుటకై ముందుగా ఉ. 11 నుండి సా. 6 గం. వరకు నిర్విరామంగా బుక్ చేసుకోవచ్చు.

డి.ఎం.కె. గట్టెక్కేనా?

(2వ పేజీ తరువాయి)

ఒక వర్గమంటూ లేకపోయినా రాదావు రాష్ట్రం మొత్తంపైనెయ్యికి పైగా అభిమాన సంఘాలు ఉన్నాయి. వారి సహాయంతో కొంత వరకు బిట్లను అక్షించ గలరని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

స్వతహాగా శ్రీ శివాజీ గణేశన్ ప్రస్తుత రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ అనుయాయుడు. అయన ప్రోద్బలంవల్లే గతంలో కాంగ్రెస్(ఐ) శ్రీగణేశన్‌కు రాజ్యసభ సభ్యత్వం ఇవ్వడం జరిగింది.

శుక్రవారం
16-12-88

ఉ. 7.00 ఉదయం ప్రసారాలు
9.00 పెలిస్కూల్ — శ్రమ జీవులు, బెల్ట్ తయారీ, పాడుకుందాం.
మ. 12.45, 4.00 ఉన్నతవిద్యా కార్యక్రమాలు
సా. 6.00 ఉర్దూ కార్యక్రమాలు
6.30 సుమాంజలి
6.45 వ్యవసాయదారుల కార్యక్రమం
7.00 కోడలకోడలా కొడుకు పెళ్ళామా — సీరియల్
7.30 వార్తలు
7.45 సాహిత్య కార్యక్రమం చిలకమర్తి సాహిత్య సృష్టి
8.10 చిత్రహార్

జాతీయ కార్యక్రమాలు

రా. 8.40 సమాచార్
9.00 రామాయణ్ — సీరియల్
9.30 ఆంగ్లంలో వార్తలు
9.50 సంజీవ్ సమాచార్
10.00 ఇంటర్వల్ డిస్‌కస్
10.30 పార్లమెంట్ న్యూస్
10.40 కరెంట్ ఎఫైర్స్
11.10 చలనచిత్రం

అయితే మొట్టమొదటి నుండి శ్రీ వెంకట్రామన్‌కు ప్రస్తుత తమిళనాడు పి.సి.సి అధ్యక్షుడు శ్రీ జి.కె.మూపనార్‌కు ఎడముఖం పెడముఖంగానే ఉంటోంది. అయితే ప్రస్తుతం శ్రీ వెంకట్రామన్ రాష్ట్ర రాజకీయాల్లో పట్టీపట్టనట్లు ఉంటున్నారని వారి అనుయాయులంటున్నారు. అందువల్ల రాష్ట్ర కాంగ్రెస్‌లో పెత్తనమంతా శ్రీ మూపనారేదేనని కాంగ్రెస్ వాళ్ళు తెలియజేస్తున్నారు.

రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాల్లో స్వర్గీయ శ్రీ కామరాజ్ తర్వాత శ్రీ మూపనార్ సమర్థత గల నాయకుడని, గ్రామస్థాయి నుండి గత అడుగు మూసాలలో పార్టీ స్థాయిని పెంచారని, చివరకు బూత్‌లలో వీటర్లను రప్పించడానికి కమిటీలను కూడా తయారు చేశారని అందువల్ల తమిళనాడులో కాంగ్రెస్(ఐ) పాలన తథ్యమని ఆ పార్టీ నాయకుల ఉవాచ.

పట్టణ ప్రాంతాలలో పలుకుబడి కలిగిన డి.ఎం.కె. పార్టీ గ్రామీణ స్థాయిలో ఎంతవరకు ఓట్లను చీల్చగలదో వేచిచూడాలి.

రాజీవ్‌గాంధీ సమానంగా సభలకు జనులను రాబట్టుకొంటున్న జయలలిత ఎంతవరకు సీట్లు సంపాదించగలదో వేచిచూడాలి.

ప్రస్తుతం ఉద్యమిస్తున్నవన్నియార్లు ఎన్నికల్లో ఏపార్టీకి ఓట్లు వేస్తారు లేక ఎన్నికలను బహిష్కరిస్తారా! వీరి ఆందోళనను ప్రభుత్వం పరిష్కరిస్తుందా! అనేదే ప్రస్తుతం రాజకీయ నాయకులను పట్టి పీడిస్తున్న సమస్య.

స్వతహాగా 'వన్నియార్లు' డి.యం.కె పార్టీకి బద్ధ శత్రువులు. ప్రస్తుతం వీరు ఏపార్టీకి ఓట్లు వేస్తారో వేచిచూడాల్సిందే. రాష్ట్ర జనాభాలో వీరు పది శాతం దాకా ఉంటారని అంచనా. ఏది ఏమైనా తమిళనాడు ఎన్నికల తీర్పును బట్టి పార్లమెంటు ఎన్నికల తేదీ ప్రకటించవచ్చు.

దక్షిణ భారత దేశంలో ప్రస్తుతం కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు కాంగ్రెసేతరరాష్ట్రాలు తమిళనాడులో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు అన్ని విధాల కృషి చేస్తున్నది. మరి ఓటర్ల తీర్పు ఏవిధంగా ఉంటుందో చూడాలి.

దక్షిణ భారతదేశమంతటా నేడే విడుదల

RUTHLESS PEOPLE

సూర్య 70ఎంఎంఅవిడ్స్,
రోజూ 4ఆటలు
1.45 4.00 6.45 9.45
సంగీత్ 70ఎంఎం సికింద్రాబాద్
రోజూరాత్రి 9.30గంటలకు ఒకేఆట
డబ్బున్న భార్యను హత్యచేయాలను కొన్నాడు స్యామ్ స్టోన్!
అప్పుడే ఒక విచిత్రసంఘటన జరిగింది
అతని భార్య ఒక యువకుడిచే కిడ్నాప్ చేయబడింది!! ఎవరికీ లాభం? ఎవరికి నష్టం? చూడండి.

"రూత్‌లెస్ పీపుల్"
(పెద్దలకు మాత్రమే)

అడ్వాన్స్ బుకింగ్: ఉ. 11 గం. నుండి మ. 1. గం. సా. 4.30 గం. నుండి 5.30 గం. వరకు. నిరాశ చెందకుండుటకై ముందుగా వచ్చి బుక్ చేసుకోండి.

నేడే దేశమంతటా విడుదల

ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఓ మహత్తర చిత్రం. ప్రస్తుతపు కుటిల రాజకీయాలను తెరకెక్కించబడిన చిత్రం. మీ అభిమాన నటుడు జితేంద్రను ఓ కొత్త తరహా పాత్రలో చూసి ఆనందించండి.

పెండితెరపై సరిక్రొత్త వినోద భరిత చిత్రం. ప్రతి సన్నివేశం మిమ్మల్ని ఆశ్చర్యచకితుల్ని చేస్తుంది.

"న్యూఢిల్లీ"

నా॥ జితేంద్ర, సుమలత, పూర్వకి. విజయరామన్, నిర్ధికి, రజామురాద్, మరియు త్యాగిరాజన్.

రామకృష్ణ 35mm 11.00 2.30 5.45 & 8.45
పరమేశ్వరి 35mm 11.30 3.00 6.15 & 9_15
అజంతా 70mm 11.30 2.45 5.45 & 8.45
రాజాడీలక్స్ 12.15 3.30 6.45 & 9.45
షామ్ ఎ/సి 12.15 3.30 6.30 & 9.30
మిలన్ 70mm 11.30 2.45 6.00 & 9.00
షమా జహనుమా 11.30 2.30 6.00 & 9.00
విమల్ 70mm 12.15 3.30 6.30 & 9.30
కమల్ 12.15 3.15 6.30 & 9.30

అడ్వాన్సు బుకింగ్‌కై రద్దీ విపరీతంగా వుంది. నిరాశ చెందకుండుటకై ఉ. 11 గం. నుండి మ. 1 గం. & సా. 4గం. నుండి 6 గంటల వరకు బుక్ చేసుకోగలరు.

-విద్యానంద్ ఫిలింస్‌రిలీజ్

మీరు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఈవత్సరపు తొలితెలుగు సంచలనచిత్రం.

నేడే బ్రహ్మాండమైన విడుదల!

ఇది అద్భుతంగా పెద్దలకు మాత్రమే
నేటి నుండి ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

సంధ్య 35mm ఏ/సి హైదరాబాద్ 11_15 2_00 6_00 9_00
గోకుల్ 70mm ఏ/సి ఎర్రగడ్డ 9_00
రాజధాని 70mm ఏ/సి దిల్‌సుఖ్‌నగర్ 12_30 2_45 6_45 9_45
గీతా ఏ/సి రామచంద్రాపురం
షాలిమార్ 70mm ఏ/సి (రాంకోటి, హైదరాబాద్) రోజూ ఉదయం 11_00 గంటలకు
సోమవారం 19_12_1988 నుండి
రాఘవేంద్ర 70mm ఏ/సి మల్కాజిగిరి రోజూ ఉ. 11.30గంటలకు

అడ్వాన్స్ బుకింగ్: ఉ. 11 గం. నుండి మ. 1 గం. & సా. 4 గం. నుండి 5 గంటల వరకు.

కాపిటోల్ 70mm ఏ/సి వరంగల్
అలంకార్ ఏ/సి హన్మకొండ
పవన్ ఏ/సి నిజామాబాద్

మహిళాలోకానికి శుభవార్త!

- ఆదిపరాశక్తి అంశతో కామాక్షీదేవి ఎలాపెరిగింది?
- ఆపదలో వున్న భక్తులను కాపాడటానికి... కామాక్షీదేవి స్వయంగా ఎలా కదివివస్తుంది?
- గాలి-ఆత్మలు సోకినవారు 'జున్నవాడయక్షిణి' కొలనులో స్నానమాడితే నివారణ కలుగుతుంది... ఎలా? ఆ కొలను ఎలా ఏర్పడింది?
- అమాయకులు... అంగవికలురు అయిన భక్తురాళ్లను కామాక్షీదేవి ఎలా కరుణిస్తుంది?

మీకు తెలియని ఎన్నో మహిమలను అభినవలాచార్య సృష్టి...

శ్రీదేవి కామాక్షి కటాక్షము

మంగళకరమైన కామాక్షీదేవి కుంకుమను స్వీకరించండి!

విజయాపిక్చర్స్

చిత్రంలో చూసి తరించండి!

నేడే చూడండి! నేడే చూడండి!

నేడు, రేపు ఆదివారం రోజూ 4 ఆటలు

సుభాష్ ఏ/సి ముషీరాబాద్ 11.00 2.15 6.15 9.00
మేనకథియేటర్ ఏ/సి లాలీదర్వాజ 11_00 2_00 6_00 9_00
మీరాథియేటర్ ఏ/సి హైదరాబాద్
సత్య 70ఎంఎం ఏ/సి అమీర్‌పేట్ 11.45 2.45 6.45 9.45
సురేష్ 70ఎంఎం ఏ/సి సీతాఫల్‌మండి 12.15 3.00 6.45 9.45
రాఘవేంద్ర 70ఎంఎం ఏ/సి మల్కాజిగిరి 11.30 2.15 6.00 9.00
కోణార్క్ 70ఎంఎం ఏ/సి దిల్‌సుఖ్‌నగర్ 12.00 3.00 7.00 10.00
మహేశ్వరి 70ఎంఎం ఏ/సి హైదరాబాద్ ఉ. 11.45 గం.కు
మరిజు ఏ/సి సికింద్రాబాద్ ఉ. 11 గం.కు
కుమార్ 70ఎంఎం ఏ/సి కాచిగూడా మ. 1 గం.కు

19వ తేదీ సోమవారం నుండి
విమల్ 70ఎంఎం (దిలాసనగర్) ఉ. 11_30 గం.కు
రామయ్యచిత్రకళామందిర్ ఏ/సి వరంగల్ (ఉదయం ఆటలు)
సునీల్ ఏ/సి వరంగల్
శ్రీదేవి ఏ/సి హనుమకొండ
శ్రీనివాస సుమ్మం
— వెంకటరామా ఫిలింస్ త్రూ లక్ష్మీనరసింహా ఫిలింస్ (ప్రై) లిమిటెడ్

నేడే ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విడుదల

నేటి నుండి 18వ తేది ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

గమనిక: ఈ చిత్రముపై ప్రత్యేక రేడియో కార్యక్రమము నేటి రాత్రి 9-10 నిముషాలకు హైదరాబాద్ నివిధభారతి నుండి వినిఆనందించండి.

శ్రీనివాస 35ఎంఎం నారాయణగూడ 11_00 2_00
మీరాడీలక్స్ లక్డికాపూల్ 6_00 9_00
దేవి 70ఎంఎం హైదరాబాద్ ఉ. 11.30 నిముషాలు
అంజలి థియేటర్ సికింద్రాబాద్ ప్రతి రోజు ఉదయం 10.30గం.కు
శోభన థియేటర్ దిలాసనగర్ 11.00 2.00 6.00 9.00
నవరంగ్ కాంచిగూడ 12.00 3.00 7.00 10.00
వెంకటాద్రి దిల్‌సుఖ్‌నగర్ 12.00 3.00 6.45 9.45
శ్రీనివాస రామచంద్రాపురం
19_12_88వ తేది సోమవారం నుండి ఉదయం ఆటలు
శీష్‌మహల్ లక్డికాపూల్ 11.45 నిముషాలు
సురేష్ థియేటర్ సీతాఫల్‌మండి 11.45 నిముషాలు
కాకతీయ 35ఎంఎం వరంగల్
విజయ టాకీస్ జనగాం
సుందర్ ఖమ్మం

-శ్రీనివాస ఫిలింస్

ఆంధ్రసచిత్రవారపత్రిక

తెలుగువారి నిరంతర సేవలో మాకిది 81వ సంవత్సరం

9-12-1988 సంచిక

ప్రత్యేక వ్యాసాలు:
తాజాకాలమ్- మహాభారతం మీద యుద్ధం-
టిట్ ఫర్ టాట్-, మగవాళ్ళ మీద తారలు-,
రాష్ట్ర ముఖ్య విశేషాలు-, క్రిడారంగం క్విజ్

సీరియల్స్:
పవిత్రపాపి ..., హౌస్ వైఫ్..., తమస్, ఆడపిల్లలు-అనుభవాలు

కథలు:
బాధ్యత ...., చావుకి వయసేమిటి? ....
, జీవన న్యాయం ...., లక్ష్మీఫేలో (పెద్ద కథ)

శీర్షికలు:
మనలో మాట-, నాకు తెలిసిన నేరం-, న్యాయపీఠం-, ప్రశ్నావళి-, షేర్ మార్కెట్లో పెట్టుబడులు-, సినిమా-సినిమా-, కాలు జారిన శ్రీదేవి-, మన శాస్త్రవేత్తలు-, సౌందర్యదీపం-, ఫాలాక్షుని తైరీ, 'జ'వేమన' పద్యాలు-, రచయిత జవాబులు-, దూరపు కొండలు (బాక్స్ కథ)- దూరదర్శనం- గుంతె జబ్బులు- జాగ్రత్తలు-, ఎన్.టి.ఆర్., మేనకా, ధర్మపథం-

ముఖచిత్రం: నటి శ్రీదేవి

వెంటనే పంపండి

స్వామియే శరణమయ్యప్పా! అయ్యప్ప మహిమలు!

★ ఆరేళ్ళ బాలుడు అరవై సంవత్సరాల వృద్ధుడూ- అత్యధిక విద్యావంతుడు- నిరక్షరకుక్షీ అన్న తేడా లేదు- దీక్ష తీసుకుంటున్నారు! "అయ్యప్పా" అంటే "స్వామియే" అన్న మాటలు ఎముకలు కొరికే చలిని పరిచేస్తు వినిపిస్తున్నాయి!
★ "స్వామి"వారి దీక్ష బహు కష్టం! మనస్సుకీ, శరీరానికి పట్టిన చీడలన్నీ పరిహరించేది అన్నది శబరిమల్లి స్వామి భక్తుల నమ్మకం!
★ అక్కడ కోటీశ్వరులు, కోటయ్యలు సమానం—
— మీకు అయ్యప్ప మహిమలు స్వానుభవాలై వుండాయి! మీలేం చూశారు? మీకు కనవర్త నిదర్శనం ఏమిటి! 'స్వామి' మహిమ, మీ సొంత అనుభవం నుంచిగాని, మీ మిత్రుల అనుభవం నుంచిగాని క్షుణ్ణంగా అర అంగుళం మించ కుండా రాసి మీ ప్యాస్‌పోర్టు సైజు ఫొటో తో జత చేసి పంపండి!
— ఆంధ్ర సచిత్ర వారపత్రికలో వేస్తాం!

ఆంధ్రసచిత్రవారపత్రిక

హ హ్హ హ్హ!! హ హ్హ హ్హ!!

గెలవండి రు. 3200 లు!

హాస్య నవలికల పోటీ!

- పర్యవసాన సంబంధం మీద కథలు మాన వ్యంగ్య రచనలు చేసే వారికి, రాజకీయ అవినీతి పై రాజకీయ వ్యంగ్య చతుర కథలు వీరులకి యిదే సవాల్!
- 40, 45 పేజీలూ- పేజీకి 20 నుండి 25 మంచి అక్షరాలు మించకుండా ఒక హాస్య చతుర రాజకీయ నవలిక, రాసి పంపండి! (పెద్ద రచనలు చదవ గలమా!) మంచి యిచ్చత్తం అవుతుంది!

మొదటి బహుమతి	రు. 1500.00
రెండో బహుమతి	రు. 1000.00
మూడో బహుమతి	రు. 700.00

మరిన్ని వివరాలు:
- [illegible]
- [illegible]
- [illegible]
- [illegible]

[illegible] తేదీ: జనవరి 31, 1989 దాకా!

ఆంధ్ర సచిత్ర వార పత్రిక ఆంధ్రుల అభిమాన పత్రిక